
భగవద్గీత

స్వస్వరూప సంధానము



సదాశివ సమారంభాం


గురు దక్షిణామూర్తి


గురు వేదవ్యాస మహర్షి


గురు శుక మహర్షి


గురు నారద మహర్షి


గురు వాల్మీకి మహర్షి


గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ


గురు బాబాజి


గురు గౌతమ బుద్ధ


గురు ఆదిశంకరాచార్య


గురు రామానుజాచార్యులు


గురు జ్ఞానేశ్వర్


గురు రవిదాస్


గురు కబీర్ దాస్


గురు చైతన్య మహా ప్రభువు


గురు నానక్


గురు రాఘవేంద్ర స్వామి


గురు వీరబ్రహ్మేంద్ర స్వామి


యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి


గురు లాహిరి మహాశయ


గురు రామకృష్ణ పరమహంస


అమ్మ శారదా దేవి


గురు వివేకానంద


గురు సాయిబాబా


గురు అరబిందో


గురు రమణ మహర్షి


గురు యోగానంద


గురు భక్తివేదాంత ప్రభుపాద


గురు మళయాళ స్వామి


గురు విద్యాప్రకాశానందగిరి


గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..






"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in

Digital Library of India: Inc

www.new.dli.ernet.in

Digital Library of India

Hosted by: Indian Institute of Science, Bangalore in co-operation with
CMU, IIIT-H, NSF, ERNET and MCIT for the Govt. of India and 21 major participating centres.

Home | Vision | Mission | Goals | Benefits | Content Selection | Current Status | People | Funding | Copyright Policy | FAQ | RFP

Books Journals Newspapers Palm-Leaves (Manuscripts)

Title: Ramayanam
Author:
Year: to
Subject: Any Subject
Language: Telugu
Scanning Centre: Any Centre

Clear | Search

Presentations and Report
Statistics Report
Status Report
Feedback | Suggestions | Problems | Missing links or Books

Click here for PDF collection
DLI MIRROR at IUCAA Data Center PUNE

DLI

For the first time in history, the Digital Library of India is digitizing all the significant works of Mankind.

Click Here to know More about DLI New!

Books	Journals	Newspapers	Manuscripts
Rashtrapati Bhavan CMU-Books Sanskrit TTD,Tirupathi Kerala Sahitya Akademi	INSA	Times of India Indian Express The Hindu Deccan Herald Eenadu Vaartha	Tamil Heritage Foundation AnnaUniversity NEW!

Title Beginning with.

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

Author's Last Name

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

Year

1850-1900	1901-1910	1911-1920	1921-1930	1931-1940	1941-1950	1951-

Subject

Astrophysics	Biology	Chemistry	Education	Law	Mathematics	Mythology	Religion	For more subjects...

Language

Sanskrit	English	Bengali	Hindi	Kannada	Marathi	Tamil	Telugu	Urdu

అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ సద్గురు పరమాత్మనే నమః

స్వస్వరూపసంధానము

శ్రీ గీతా నిష్కామ యోగము

(ప్రార్థన గ్రంథము)

శ్రీయుత మాకం తిమ్మయ్య శ్రేష్ఠి గారిచే

ర చి యిం ప (బ డి,

శ్రీ బూరెల సత్యనారాయణమూర్తిగారిచే

పరిష్కరింపఁబడినది.



1958

వెల రు.

3-0-0

మూడు రత్నములు

(1) నిన్ను నీవు తెలిసికొనినప్పుడు, భగవంతుని తెలిసికొనగలవు. "నేను" అనునదిఏది: చేయియా, కాలా, మాంసమా, రక్తమా లేక శరీరములోని మరేదైన భాగమా ? బాగుగా యోచింపుము. "నేను" అనున దేదియు లేదని, నీకే తెలియగలదు. నీరుల్లిపాయపొరలను వలచినకొలది పొరలు వచ్చుచునేయుండును కాని, పలుకదగిన దేదియును కనబడదు. అట్లే అహంకారముయొక్క స్వరూపమేమి ? అని పరిశోధించిన అది తానుగా అదృశ్యమై పోవును. మిగులునది "ఆత్మయే" (చిత్స్వరూపమే) అహంకారము. అది నశించినప్పుడే, భగవంతుడు ప్రత్యక్షమగును.

(2) మరియును అపక్వాహంకారము (అశుద్ధము) పక్వాహంకారము (శుద్ధము) అని రెండు విధములు. ఇది నా యిల్లు, నాభార్య, నాపుత్రుడు, నాధనము, నేను, నాది, అను భావము గలది అశుద్ధము; అపక్వాహంకారము. నేను భగవంతుని సేవకుడను, నేను వాని పుత్రుడను, నేను నిత్యముక్తుడను, నేను జ్ఞాన స్వరూపుడను, అనునట్టిభావముగలది శుద్ధము; పక్వాహంకారము.

(3) పురుషుడు శరీరమునందున్నంత కాలము వాని అహంకారము వానిని పూర్తిగా విడువజాలదు. ఏమాత్రమో కొంత సదా శేషించియే యుండును. ఎట్లనగా? కొబ్బరిచెట్టు మట్టలు పడిపోయినను, అస్థలమున వానిగుర్తులు మిగులును. అహంకారముకూడ ఇట్టిదే, అయినను స్వల్పమైన యీ అహంకారము ఆత్మజ్ఞానియై యున్నవానిని బాధింపదు.

ఓమ్

శ్రీ కృష్ణపరమాత్మనే నమః.

శరీరతత్త్వము

:0:

దైవాత్మస్వరూపులారా !

తొమ్మిది బెజ్జాలతోగూడిన యీ శరీరతత్త్వమెట్టిదో బాగుగా గమనించుడు.

సీ॥ తొమ్మిది బెజ్జాలతోలుతిత్తేగాని
కాంతి గుల్కోటి వజ్రఘటముగాదు;
కడుపులోపలను దుర్గంధతిత్తులె కాని
చందనాగరు సువాసనలు లేవు;
నిత్యనిత్యము చాల నీచులూరునుగాని
పునుగు కస్తూరీలు పుట్టబోవు;
యిట్టి నీచపుదేహ మెల్లకాలంబును
దాచుకోలే డెంత ధన్యుడైన;
యింతమాత్రినకే మూర్ఖు లంతపొడవు
నిక్కెదరు; నీల్గెదరు; మేమె యెక్కువనుచు;
చక్రధర! ధర్మపురిధామ! సార్వభౌమ!
నరహరీ! భక్తజనకల్ప! నాగతల్ప!

సీ॥ పురుషర క్తము ఘటంబులమీద శుభ్రమై
రతివేళ మూత్రరంధ్రములు దాటి;
అంగన గర్భంబునందు దేహము గూడి
మల మూత్ర దుర్గంధ మలములోన,
మెదలుచు శ్రమను తొమ్మిదినెలల్ వేగించి
బలుదుఃఖమున మూత్రబిలము నుండి,
వెళ్ళి వచ్చిననాడు నీ వెంత గర్వించె
నీచ జన్మంబె త్తి నిక్కు టేమి?
నాదు జనన మెక్కు వనుచు వదరువాని
చూడ నవ్వును గలుగు యశోవిహార!
చక్రధర ధర్మపురిధామ! సార్వభౌమ!
నరహరీ! భ క్తజనకల్ప! నాగతల్ప!

సీ॥ భవిష్యత్ కడు హీన బహుళ మాకారంబు,
ఎంగిలిమంగలం బంగభూమి;
తేర నువ్వులపోతు దేహస్వరూపంబు,
రోగాలపుట్ట యీ రోతకొంప;
భయముకు పుట్టిల్లు, పాతకంబులు పొంది,
యమబారి గొట్టె యీ యలతియొడలు;
మల మూత్ర ర క్త దుర్మాంస మీచెదు కుసు
మాలిన బాముణీ మలిన తనువు;

తోక పురుగులగుంట యీ తోలుతిత్తి;
అరయ ఆకాంక్షసౌఖ్యంబు లందగోరి
కోరి శుద్ధ పశుప్రాయులైరి జనులు;
నరహరీ! భక్తజనకల్ప! నాగతల్ప!

ఇట్టి నీచపుదేహమును మహాశ్రేష్ఠమైన జన్మమని మహానీయులు, మహాత్ములచే కొనియాడబడుటకు కారణము యేమనగా ?

ఈ నీచపు శరీరమునందు నివసించియుండు ఏ సచ్చిదానంద పరబ్రహ్మ స్వరూపమును మహాఋషులు, మహానీయులచే కొనియాడబడుచున్నదో, అట్టి పరబ్రహ్మమే నిత్యమై, శుద్ధమై, బుద్ధమై, ముక్తమై, సత్యమై, శాంత స్వరూపమై, ఆత్మస్వరూపమై వెలుగుచున్నది. అట్టి ఆత్మ స్వరూపతత్వ మిట్టిదని తెలిసికొని ప్రతినిత్యమును భక్తి శ్రద్ధలతో ప్రార్థించుచు పవిత్రము జేసికొన్నయెడల యీ శరీరమే మహాశ్రేష్ఠమైన మానవజన్మమని కొనియాడ బడుటకు కారణమని గ్రహింపవలెను.



శ్రీ స్వస్వరూప సంధానము

సంఖ్య.	విషయసూచిక		పుట.

సంఖ్య.	విషయసూచిక		పుట.
55.	ప్రభుని మరటితివేతే	...	142
56.	నిఖిలజగములేలునీశు నిన్నునేలకుండునా		142
57.	మరిరాదురా యీ మానుషజన్మము		143
58.	వదలకు మార్గము	...	143
59.	పూరణప్రేమలగాదిలమే	...	145
60.	జయగురుదేవదయానిధే	...	146
61.	హరినారాయణ గోవిందా యను	...	146
62.	ఘడి ఘడి ఘడి చరణతుజే	...	148
63.	అర్జునకేరణ భూమివిషేహరి	...	148
64.	ప్రభు తేరీమహిమా కిసవిద గావుం	...	149
65.	సునో ఆజ జగదీశ వినతి హమారీ		149
66.	ప్రభుతేరీ మహిమా కౌన బతావే	...	150
67.	మనవాకేం జగమేలి పటాయో	...	150
68.	జోజన ధ్యానధరే నిర్గుణకో	...	151
69.	ప్రభుఇక నామతేరీ సుఖకారీ	...	152
60.	జయ శివ శివ శివ శంకర	...	153
71.	సాధుసభా సద్గురుస్వామి సభా	...	154
72.	తాడేవిట పరని నికటకట పరకర	...	155
73.	అడుది మళయాళది	...	156

శ్రీ గీతా నిష్కామయోగము

1.	విన్నపము	...	...	1
2.	శ్రీగీతాఆరతి	...	...	6
3.	శ్రీ గీతామాహాత్మ్యము		...	8
4.	అథఅంగన్యాస కరన్యాసః		...	11
5.	అథహృదయాదిన్యాసః		...	11

18 అధ్యాయములు 701 శ్లోకములుగల
పారాయణ గ్రంథము సంపూర్ణము.
ఓం తత్ సత్.

ఓమ్.

శ్రీకృష్ణ పరమాత్మనే నమః

స్వస్వరూపసంధానము

పీఠిక.

మహాశయులారా!

స్వస్వరూపసంధానము, ఇత్యాది మహావాక్యములు వేదాంతసారభూతముగా ఉపనిషత్తులలోనుండి యెల్లరును పఠింప యోగ్యముగా నుండునట్లు కేవల అద్వైతానంద పరిపూర్ణ సచ్చిదానంద పరబ్రహ్మమే నేనని స్వస్వరూప జ్ఞానము గలుగుటకై అనేక మహాత్ములచే విదితంబుగా రచింపగలిగిన శ్లోకములను, సకల ముముక్షుజనపారాయణోపయుక్తముగా అజ్ఞాన మను అంధకారమును నివర్తింపజేసి, జ్ఞానమును, ప్రకాశముకలుగజేసి పరబ్రహ్మస్వరూప సంధానము సిద్ధింపజేయునట్టిదియును, సకలపురుషార్థ సాధకముగను, శ్రవణ మనన నిధి ధ్యాసాత్మికమును నైన యీ స్వస్వరూప సంధాన మను చిన్నగ్రంథమును సంపూర్ణజ్ఞాన సిద్ధికొఱకై రచియింపగలిగితిని.

సైవాస్త్ర స్వరూపులారా !

ప్రియత్న పూర్వకముగా ప్రతినిత్యమును స్తోత్రపారాయణచేయగా, ప్రతివారి హృదయమునందును భక్తిని బలపఱచి చిత్తచాంచల్యమును నశింపజేసి, అహంకార మమకారముల కెడమివ్వక, వైరాగ్యమును నుదయింపజేసి బుద్ధీంద్రియ సర్వస్వమును కేంద్రీకృతముగ జేసి స్వాత్మజ్ఞానానందమును గలుగజేయును.

ఐహిక సామ్రాజ్యము వేరు, మోక్షసామ్రాజ్యము వేరు. ఈ రెండిటికిని స్థితిగతులయం దెంతో భేద మున్నది. ఎట్లనగా ఐహికసామ్రాజ్యము ననుభవించు సుఖముగాని, నేత్రములకు కనుపించు వస్తువైభవముగాని, అమిత సంతోషకరమగు విషయములుగాని, నిలకడలేనివి; మెఱపువలె మెఱసి అంతలో నదృశ్యమగుచున్నవి (నశించుచున్నవి) మోక్షసామ్రాజ్యమునం దట్టి చంచలత్వములేదు. అందు సమస్తము శాశ్వతముగా నుండునది. ఇట్టి మోక్ష సామ్రాజ్యములో ఎంత కష్టపడినను దుఃఖమెంతమాత్రము గన్పడదు. శరీరము కృశింపజేయదు. మనస్సున కెంతో నుల్లాసమును సంతోషమును గలిగించునట్టి చల్లని వాయువులు మెల్లమెల్లగావీచుచుండును పుష్పములు వికసించి కమ్మని సువాసన గలిగించునట్లు మనస్సు వికసించును. ఎచ్చట చూచినను సంతోషము గలిగించును. ఆనందము నిచ్చును.

ఇట్టి సంతోషానందము క్షణమాత్రముగాక సూర్య చంద్రు లుండునంతవరకును స్థిరముగా నుండునది.

ఇట్టి శాశ్వతానంద మోక్ష సామ్రాజ్యములో నివ సించువా రెవ్వరు? ఐహిక విషయవాసనలతో వృథాగా కాలము గడుపువారు కారు, నేనును కాదు. మరెవ్వరు? ప్రతినిత్యమును స్వస్వరూప సంధానమును పానముజేయుచు భక్తియను నావతో భవసాగరమును తరించిన మహాను భావులు – వీరే మానవశ్రేష్ఠులు. ఇట్టివారే భక్తశిఖామణులు. వీరే లోకోపకారులు. ఈ మోక్షసామ్రాజ్యము వీరిది. అట్టి మహనీయులు ఐహికసుఖ విషయాదులతో నధోముఖులై చెడిపోవుచున్న సంసారదుఃఖము ననుభవించుచున్న మాన వులకు సరియైన బాట యిది యని త్రోవచూపుచుందురు. అట్టి చిత్తశుద్ధిగల మహనీయులు, భక్తశిఖామణులు రచి యించిన ధ్యానశ్లోకములు యిదివరకెందరో చదివియున్నారు. ఎందరో చదువుచున్నారు. ఎందరో వినుచున్నారు. కదా? వినిపించినదానినే వినిపించుట యేల? అందరికి తెలిసిన దానినే తెలిపించుట ఏల? అనగా ఈ ధ్యానశ్లోకములు నూతనములు గాకున్నను వినుపించుమార్గము మాత్రము కేవలము నూతనమార్గమే. ఎచ్చట హెచ్చరించవలెనో, ఎచ్చట పోషింపవలెనో; ఎచ్చట నొక్కి పలుకవలెనో మొదలగు విషయములను వినినదానినే మరలమరల వినుపించక, చెప్పినదానినే మరల మరల బోధించక యుండుటచేత

సత్యమయిన సంగతులను గుర్తిక్కదిర్పుకుండ వినిపించ కపోయిన విన్నవారికి చక్కగా రుచింపదు. రుచింపక పోవుటచేత మనస్సుకెక్కదు. మనస్సు కెక్కకుండిన విన్నందువలన నేమియు ప్రయోజనము లేదు. కనుక ఇవ న్నియు మరలమరల చక్కగా బోధించినట్లైన బోధపడును. బోధ పడినమీద రుచించును. రుచించిన మనస్సుకెక్కును. మనస్సు కెక్కినపిమ్మట నందున్న మహత్వ మిట్టిదని తెలిసి మరి మరి చింతించునట్లు అధ్యాత్మ నిరతిశయులు, లోకోప కారులు, కరుణామయులు అవతార మూర్తులగు శ్రీ శంకర రామానుజాచార్యులు మొదలగు మహానుభావుల వాక్కుల నుండి బయలువెడలిన అమృత ధారలు కొన్నిటిని వరు సగా ఈ చిన్నగ్రంథముగా వ్రాసియున్నాడను.

సోదర సోదరీమణులారా !

ఇది విన్నవారు మరియొకసారి వినగోరెదరు. చది వినవారు మరియొక్కసారి చదువగోరెదరు. సులభశైలి, భావము మధురము. లక్ష్యమా ముక్తి. ఆచరణమా పవి త్రము కావున మహనీయులారా! జన్మములలో మానవ జన్మము చాలా ఉత్తమమైనది. పవిత్రమైనది. ఇట్టిఉత్కృ ష్టమైన జన్మము వచ్చినందులకు ప్రతి మానవుడును తన

విత్ర రహస్యములను తెలిసికొని ప్రతినిత్యమును బ్రాహ్మ
ముహూర్తమున లే, ఘంటలకు మేల్కాంచి నిత్యకృత్యము
ను దీర్చుకొని స్తోత్రధ్యానములనుఅనుష్ఠించుచు రాగా రాగా,
ర్మలమైన జ్ఞానము ఆనందముగలుగును. అప్పుడు ధన్యుల
మగుదుము. లోకమునకు ఉపకారముజేసినవారమగుదుము.
గవదనుగ్రహమునకు పాత్రులగుదుము. ఇహమునం
దును, పరమునందును నిత్యసుఖము ననుభవింతుము.

ఇట్లు
సర్వజన శుభాభిలాషి,
పండిత, మాకం తిమ్మయ్య శాస్త్రి.



ఓమ్

శ్రీ కృష్ణ పరమాత్మనే నమః

శ్రీ ప్రేమ గీతా సంఘము.

ప్రార్థనా మాహాత్మ్యము

———:o:———

అస్మత్స్వామిపుత్రులైన సంఘోద్ధారకులారా!

దోష భూయిష్ఠమగు, సంసారమున సంతోష మున కవకాశ మెక్కడిది? గమనించితిరా! మనస్సు నిర్మల మగుటకు జ్ఞానోదయము గలుగుటకు ప్రయత్నింప నక్కరలేదా! జాగ్రత్త పడుడు. మనము పరిపూర్ణులమై ఇతర సోదర సోదరీమణులను పరిపూర్ణులను జేయుటకై. మన సంఘ మభివృద్ధిజేయుటకై శ్రద్ధతో ప్రయత్నింప వలదా? మనము నేర్చుకొను విషయములు అనేకములు కలవు ఆమరణ పర్యంతము స్తోత్ర ధ్యానములు శ్రద్ధతో సలుపుచుండవలయును.

మనస్సుయొక్క బహిఃప్రవృత్తి అరికట్టి ప్రజ్ఞాన ఘనమగు ఆత్మశక్తిని పొందుటకై మనస్సు నంతర్ముఖము జేయుటయే జ్ఞానము పొందుటకు ప్రథమ సోపానము. మనస్సు నిర్మలమగుటకు, నిదియే సులభమైన మార్గము.

ఎంతటి దుర్జనుడైనను, ఇక నతడు యోగ్యుడు కానేరడని చెప్పవలదు. ఎందుకనగా, అతని ప్రస్తుతప్రవర్త

నలు, ఆతని అభ్యాసఫలితమేకదా ? నూతనమైన అభ్యాసములచేత తన పూర్వాభ్యాసములను నాతడు నిగ్రహించుకొనవచ్చును అట్టి అభ్యాసఫలితముచే మనోనిశ్చల మేర్పడును. కావున ప్రతివారును మంచి అభ్యాసము అలవాటు చేసికొనుటయే, మనోనిర్మలమునకు చక్కనిమార్గము.

గమనించుడు, మహాప్రమాదములైన దుఃఖములను దాటుటకు ప్రయత్నించుడు ప్రయత్నించుటే పురుషార్థము. ఈ ప్రమాదకరమైన మోహము మనల నావరించియున్నది. కీడేదియో, మేలేదియో, వివేకముచే, శాస్త్రప్రమాణముచే నిర్ణయించుకొనుడు. ఇక నెంతమాత్రము తామసించుట తగదు. మన దుఃఖముల నశింపజేసుకొనుటకు ఇదియే సులభమార్గము.

ఇప్పుడు కాలమాహాత్మ్యము ఎట్లున్నదో గమనించితిరా ! మనము పూజించు దేవతావిగ్రహములు మూటగట్టి, గంగలో పడవేసియున్నాము. వేదశాస్త్రములన్నియు మూటగట్టి మూలయింట పడవేసియున్నాము సనాతనధర్మముల నుద్ధరించు సంఘములన్నియు, మాయబడియుండుటయేనా మనధర్మము? సోదరబృందములారా! ఇప్పుడైనను జాగ్రత పడుడు. శాంతముచేతను, నిర్మలప్రేమచేతను, సర్వదుఃఖములు తప్పక నశించును.

వ్యర్థమైన కుతర్కవాదముల నిమిత్తమై ఎవరైనను మీదగ్గరకువచ్చినచో, మర్యాదగాను, మృదువచనములతోను, శాస్త్ర సంప్రదాయములైన, మీ సానుభూతిని ప్రకటించుడు. మీయందు ఇట్టి ప్రధాన గుణములు ప్రకటితమైనప్పుడే, మహాశక్తి సామర్థ్యములతో, మీరు ఘనకార్యములుకూడ సాధించగలరు. నీతి ప్రవర్తనలతో, ధీరులైయుండగలరు. కావున మనము ఎల్లప్పుడు ప్రేమపూర్వకముగా ప్రవర్తించవలయును, మతవాద ప్రతివాదములతో మనకు నిమిత్తము లేదు

వంచనచేగాని, మోసముచేగాని, ఎట్టి కార్యములు సాధింపజాలము. నిర్మలప్రేమతోను, స్తోత్రధ్యానాభ్యాసములతోను, అఖండమైన సత్వశక్తి సామర్థ్యములచే సమస్తకార్యములు సాధించగలము. కావున శ్రద్ధతోను, దృఢబుద్ధితోను, నిష్కపటముతోను అహంభావన లేనివారై ఎల్లరితోను స్నేహభావనగలిగి శ్రద్ధతో ప్రతినిత్యము ఉదయము ౧ గంటలకు స్తోత్రధ్యానములచే సదా ఆనందముగా నుండుటకు ప్రయత్నింపవలెను. ఇదియేపవిత్రమైనమార్గము.

ప్రేమస్వరూపులారా ! జీవాత్మ నివాసమగు, మహాశ్రేష్ఠమైన నీ దేహమందిరము కర్మసాధనముకదా ? ఇట్టి శ్రేష్ఠమైన దేహమందిరమును నరకకూపముగా మార్చుకొనువాడును, అలక్ష్యముగా జూచువాడును, నిందకుపాత్రులగుదురు: దుఃఖము ననుభవించగలరు

ఆత్మసంయమము శ్రద్ధతో సాధించినవారికి, బాహ్య విషయములగు దుఃఖములు ఎట్టివైనను బాధింపజాలవు. అతడు దేనికిని దాసుడు కాజాలడు. అతనిమనస్సు స్వతంత్రమైయుండును. అట్టి మహనీయుడు లోకమునందు కీర్తి గాంచును.

మనమెంత శాంతచిత్తులమైయుందుమో అంత విశేషముగా, లోకులచే ప్రేమింపబడుదుము. అప్పుడు ఎట్టి ఘనకార్యములైనను, సాధించగలము. జాగ్రత్తపడుడు. "మనస్సు" మనలను దిగలాగును, అధోగతి పొందించి, దుఃఖముల పాల్జేయును. ఇట్టి మనస్సు విషయ విరక్తి పొందినచో, మనోశీల మేర్పడును. ఇట్టి మనస్సే మనలను రక్షించును; విముక్తులను జేయును. మనస్సు నిర్మలములేని కారణమే, దుఃఖము అనుభవించుటకు కారణము.

సోదరబృందములారా! శ్రద్ధతో గమనించుడు. ప్రతిదినము శ్రద్ధతో, ప్రార్థనాభ్యాసములు సలుపుచు, మనస్సును యథేచ్ఛగా పోనివ్వక, దృష్టిని అంతర్ముఖముజేసి, ప్రార్థనలు సలుపుటవలన కొంతకాలమునకు, క్రమముగా, ఆ మనస్సుయొక్క చపలత్వముమాని, శాంతి నొందును. ఇట్టి రజోగుణమునకు సంబంధించినమనస్సును, శాంతింపజేసికొని శ్రద్ధతోను, దృఢబుద్ధితోను, అభ్యసించినచో తప్పక జ్ఞానోదయము గలుగును.

అట్లు ప్రతినిత్యము విడువక అభ్యసించినవారికి, నానాటికి క్రమక్రమముగా, మనోచాంచల్యము క్షీణించి మనస్సు ప్రసన్నత గలుగును. కొంతకాలము, అభ్యాసకు లకు మనోవృత్తులచే దుఃఖములు అపరిమితముగా నున్నట్లు తెలియుచుండును. కాని అనంతరము క్రమముగా క్షీణించి పోవుచుండును. తుదకు మనస్సు సంపూర్ణముగా వశమ గును. కావున ప్రతిదినమును శ్రద్ధతో సోమరితనములేక స్తోత్రధ్యానములు సలుపుచుండవలయును.

పరులకు జ్ఞానోదయము గలిగించుటకై, ప్రయ త్నము చేయుటలో ఎన్నికష్టములు సంభవించినను, ఎంతటి మానావమానములు గలిగినను, కొంచమైనను గమనించక ధైర్యసాహసములతో, తీవ్రప్రయత్నములతో సాధనాభ్యాస ములు సలుపుచుండుటయే మన కర్తవ్యమని భావించుచు సర్వదా ఆనందముగా నుండవలయును.

సమస్తమానవులను సోదరభావముతోను అత్యంత ప్రేమతోను, ఈ ప్రపంచమునందు అధ్యాత్మికా దావాగ్నిని ప్రజ్వలింపజేయవలయును అప్పుడు మనము సచ్చిదానంద సామ్రాజ్యమున, సుప్రతిష్ఠులమై, వెలయగలము. శ్రీభావా ర్థగీతామృతము 6 వ అధ్యాయము 29,30 శ్లో॥ నందు చెప్పబడినప్రకారము, పిపీలికాదిబ్రహ్మపర్యంతము సమస్త భూతములయందును, అంతర్యామియై ఆత్మస్వరూపుడై

ప్రకాశించుచున్నాడని తెలిసికొని. భేదవర్జితుడై సమభావనతో జూచుచు (భావించుచు) అనగా సకలభూతములయందున్న ఆత్మకును నాకును ఇంచుకైనను భేదములేదని నిశ్చయజ్ఞానములో భావించుచు, సమస్తజీవులయందును అత్యంత ప్రేమానురాగము జూపుటయే మానవునిధర్మము.

ప్రేమస్వరూపులారా ! మనసంఘోద్ధరణకై ఉజ్వల దీక్షాపరులుకండు ! ధైర్యముతో ముందంజ వేయుడు ! కార్యసాఫల్యమునకు కృషిచేయుడు ! కార్యక్రమములను శ్రద్ధతో సాగింపుడు కీర్తి గౌరవాదులకుగాని, పేరుప్రతిష్ఠలకుగాని, ఆశింపకుడు నూయిపోగులను పేని, వెంటిగా జేసినచో, దానితో మదించిన ఏనుగునుకూడ బంధింపవచ్చునని జ్ఞాపక ముంచుకొనుడు

సర్వేశ్వరుడు అందరిని అనుగ్రహించుగాక ! పరమాత్మశక్తి అందరియందును ప్రకాశించుగాక ! తప్పక ప్రకాశించుచున్నదనియే నా నమ్మకము. ఉత్సాహ తరంగములు బహిర్గతము లైనవి. ఇక తత్ప్రభావమును, నెవ్వరును నరికట్టజాలరు.

సోదర సోదరీమణులారా !

ధైర్యసాహసములు, దయ, విశ్వమానవప్రేమ, ఆత్మవిశ్వాసము, ఇవియే ముఖ్యముగా మనకు కావలసినవి. తప్పక వాటిని మనకు పరమేశ్వరు డనుగ్రహించుగాక.

పత్రిక్క పేజీలోగల ఆహార నియమములు గమనింపుడు.

సాత్త్వికఆహారము

సంఘోద్ధారకులారా ! ఆహార విషయమునుకూడ గమనించుడు. మనము భుజించెడు ఆహారమువలన రజ స్తమోగుణములు, యింద్రియములు బలిష్టము లగుటయే గాక, శరీరముకూడ బలిష్టమగును. కాని స్థూల శరీరము మాత్రము వృద్ధిజేసుకొనిన, సూక్ష్మశరీరముకూడా వృద్ధి యగునుగదా ? కాన మనమెట్టి ఆహారమును భుజించెదమో అట్టి గుణముగల మనస్సు ఏర్పడును. ఆహారమువలననే గదా ! వ్యాఘ్రమునకు గజమునకు గుణమునందు భేదము గలిగినది. శుద్ధమైన నూనెయుండినయెడల దీపము స్వచ్ఛ మైన ప్రకాశము గలిగియుండును. ఆలాగుననే మనము భుజించు భోజనవస్తువులు, (అనగా సాత్త్వికపదార్థములను) కొంతకాలము భుజించుటవలన రాజస తామస గుణములకు సంబంధించిన విషయాదులు నశించిపోవును. ఇట్లు సాత్త్వి కాహారము వలననే శుద్ధమైన భక్తియు, శుద్ధభక్తివలన శరీరతత్త్వమును మనసును మార్చుటకు వీలగునని ప్రతి వారును గమనించవలయును భగవంతునియందు నిర్మల భక్తి గలుగుటకును, మనస్సు నిర్మలమగుటకును, సాత్త్వి కాహారమే శ్రేష్ఠము. ఎవరు సాత్త్వికాహారమునే సేవించు చున్నారో, అట్టివారికి మనస్సు దేహము శుద్ధమగును. సర్వ సందేహములు తొలగి భగవత్సాక్షాత్కారము లభిం చును. రాజస తామసాహారములు భుజించనేరాదు. సాత్త్వి

కాహారముకూడ దేహధారణమున కెంతవలయునో అంతనే భుజించవలయును. అధికముగా భుజించుటవలన ఆయువు క్షీణించును. రోగమధికమౌను, యోగములభించదు. నిదుర, మఱపు, కామము హెచ్చును. దోషాదులు వృద్ధిజెందును. మలమూత్రములచే బాధ గలుగును.

సాత్త్వికాహారమువలన ఇంద్రియములను జయింప వచ్చును. యోగాభ్యాసముచే శ్వాసము గెలువ వచ్చును. బలము ఆయువు వృద్ధిజెందును. తేజశ్శక్తి జ్ఞానము గలుగును. ఎప్పుడును భగవత్కైంకర్యములే చేయుచుండవచ్చును మరియును, అప్పుడప్పుడు ఉపవసించుట చాలా శ్రేష్ఠకరము. ఉపవశించుటవలన దేహమునకును, ఆత్మకును అత్యంత లాభము గలదు. అందువలననే మహనీయులు ఏకాదశి, శివరాత్రి రామజయంతి, కృష్ణజయంతి, సంక్రాంతి మొదలుగాగల వ్రతదినములయందు ఉపవశించుట శ్రేష్ఠమని చెప్పియున్నారు రాజసతామసాహారములు తటాలున మార్చిన రోగములు గలుగుటకు అవకాశము గలుగును కాన క్రమక్రమముగా రాజసతామసాహారములు తగ్గించుచు సాత్త్వికాహారమునే 5,6 నెలలు సేవించినట్లైన సాధించవచ్చును

ఇట్లు కొంతకాలము సాధన జేయుటవలనను, ప్రతి దినము సోదరులతోగూడి కొంతకాలము స్తోత్రధ్యానములు సలుపుటచేతను భగవంతుడు మనయందు ప్రేమగలవాడై

శాశ్వతానందమును, ఉత్సాహమును, భోగభాగ్యములనొసగి నిత్యసుఖముల గలుగజేయుట కెంతమాత్రము సంశయము లేదు. ఇది సత్యము.

సోదరులారా ! ఈ విధముగా ప్రతినగరమునందును ప్రతి గ్రామమునందును సంఘములు స్థాపించి ప్రతినిత్యమును ఉదయము, సాయంకాలము స్తోత్రధ్యానములను జరిపించిన మనము ధన్యుల మగుదుము. లోకమునకు ఉపకారము చేయువారమగుదుము. (లోకమున ఎల్లరిని భగవంతుని కృపకు పాత్రులగునట్లు జేసినవార మగుదుము) ఈ కార్యము అసాధ్యమనిశంకింపపనిలేదు. సర్వభారములు భగవంతునిపైవేసి నలుగురైదుగురుమాత్రము శ్రద్ధతో ఒక స్థలము నిర్మించుకొని, ప్రేమసంఘము స్థాపించి సర్వులకు తెలియజేయుచు, ప్రతినిత్యము వేకువజామున స్తోత్రధ్యానములకు ఆరంభముచేసిన నిర్విఘ్నముగా కొనసాగగలదు. వేకువజామున స్తోత్ర ధ్యానములకు మహాశ్రేష్ఠము ఆ సమయమున మలయమారుతము భగవంతునివద్దనుండి, భక్తునివద్దకు, భక్తునివద్దనుండి భగవంతునివద్దకు మనోభావములను ఆనందమును గలుగజేయుచుండును. ఈమలయమారుతము మనస్సును లయముచేయుటకు చాలా సహాయముగ నుండును. దేహమునకు చాలా ఆరోగ్యము నిచ్చునది. రాత్రిఅంతయు మనస్సు విశ్రాంతి జెందియుండుటచేత మహాశక్తితో కూడుకొని యుండును ఈ కారణముచేతనే

నిద్రలేవగానే వేకువజామున భగవధ్యానమునకు చాలాశ్రేష్ఠ మని మహాత్ములు చెప్పుచున్నారు.

ఈ మనస్సు పగటివేళంతయు వ్యవహారములలో చిక్కియుండును. గనుక భగవధ్యానముచేయు ఇచ్ఛగల వారు దృఢ నిశ్చయముతోను పరిపూర్ణ విశ్వాసముతోను, నలుగురైదుగురు చాలును. క్రమేణ అనేకులు ఒకరొకరుగా వచ్చి చేరుదురు. అప్పుడు ఆనందమును. ఉత్సాహమును అధికమగును. ఈ సంఘమునకు చేరినవారేగాక ఇతర సోదరులనుకూడ మర్యాదగా పిలిచి కలుసుకొని ధ్యానించ వలయును. ఈ ధ్యానము పురుషులేగాక, స్త్రీలుకూడా ఈ సంఘమునందు ప్రతిరోజువచ్చి ధ్యానింపవచ్చును. సర్వదా జాగరూకులై అచ్చటకు వచ్చునట్టి తల్లులకు, పిల్లలకు ప్రేమతోను, మృదువచనములతోను, స్వామిని ప్రేమించు విషయములను బోధించవలయును. ఇట్లు చేసి చూపించు టయే శ్రేష్ఠమైనమార్గము. స్వామి ప్రీతికొరకనియే చేయ వలయును. ఇంతకంటే సులభమైన మార్గమింకొకటిలేదు. ముమ్మాటికి సత్యమని నమ్ముడు. మహనీయులారా! ఈ జన్మము వచ్చినందులకు ప్రేమసంఘమొకటి ఏర్పాటుజేసి సర్వజనులు సోదరభావముతో కలసి ప్రతినిత్యము భగవ ధ్యానము చేయుచు, భగవదనుగ్రహమునకు పాత్రులగుదు రని సాష్టాంగపూర్వకముగా ప్రార్థన. ఇందులకు వలయు శ్రద్ధ, భక్తి, జ్ఞానము, విశ్వాసము, దయ, మనకు జగ దీశ్వరు డిచ్చుగాత.

ఓం తత్ సత్.

ఓంకార ధ్యానమహిమ.

—:o:—

మం॥ సకృదుచ్చరితమాత్ర ఊర్ధ్వ ।
మున్నామయతీ త్యోంకారః॥

అనగా, "ఆత్మను" మోక్షస్థానము, లేక సుషుమ్నా గ్రమును, లేక, సాక్షిత్వమును గలుగజేయునది కావున, ఓంకారశబ్ద మేర్పడినది. దీనికి ప్రణవశబ్ద మెట్లు వచ్చిన దనగా, ప్రకృతిలో చిక్కుకొనియుండు జీవులను నివృత్తి జేసి, ప్రకృతిరహితుని అనగా పరమపురుషుని పరమాత్మతో చేర్చుకారణముచే, ప్రణవమను శబ్దము వచ్చినది.

మహానీయులారా! "ఓంకారమే" సర్వవేదసారము. ఇట్టి ఓంకారముయొక్క పరమరహస్యమును, మహిమయు, మాధుర్యమును, ధ్యానించువారు పొందెడు శాశ్వతముక్తియును, ధ్యానముచేయు పద్ధతియు, ధ్యానించువారి అధికారమును, ముముక్షువులు గ్రహించవలసిన ముఖ్యవిషయముగా నున్నది కావుననే, బాలురకు మొట్టమొదట అక్షరాభ్యాసకాలములో, "ఓ-న-మా-లు" నేర్పించుట ముఖ్యరహస్యమై యున్నది

మహానుభావులు కరుణామూర్తులగు మహర్షులు ఇట్టి ఓంకారరహస్యమును, సమస్తమానవులు ఉద్ధరించు

కొరకై, వేదములకు మూలమైన మహామంత్రమును, మొట్టమొదట తమశిష్యులకు ఉపదేశించిరి. వారిద్వారా సర్వ జనులకు ఉపదేశింపబూనిరి. దీనికి అక్షరాభ్యాసమనియు, విద్యాభ్యాసమనియు, దివ్యనామములుగా ఏర్పాటు జేసిరి. కావున మనము, అక్షరవిద్యయొక్క రహస్యమును గ్రహింపదగినది. ఎందుకనగా, ఈ రెండు పదములు వేరువేరుగా విభజించి చెప్పినపుడు, అక్షరాభ్యాసమనియు, విద్యాభ్యాస మనియు చెప్పవచ్చును. ఈ రెండు ఒకటిగా కలిపి చెప్పిన అక్షరవిద్యాభ్యాసమని చెప్పవచ్చును.

అక్షర విద్యాభ్యాస మనగా, అక్షరమైన విద్య (ప్రకృతి) అని చెప్పబడును. అక్షరమనగా, క్షరముకానిది. (క్షరఃసర్వాణి భూతాని కూటస్థో క్షర ఉచ్యతే) అని గీత యందు చెప్పబడినది. అనగా, చరాచర జగత్తంతయు, క్షరమనియు, కూటస్థు డొక్కడే ఆత్మయనియు, అక్షరు డనియు తెలియజేయుచున్నది. భూర్భువాది సత్యలోకము వరకున్ను, అతలవితలములుగా గల పాతాళలోకమున్ను, వానితోగల శరీరోపాధులున్ను క్షరములే. అనగా, నశ్వర ములేగదా! మరియును, త్రిమూర్తులు, వారియొక్క లోక ములుఅనగా, బ్రహ్మలోకము, వైకుంఠము, కైలాసాదులు కూడ క్షరములయందు చేరినవి అని గ్రహించవలయును.

మహాశయులారా !

ఇప్పుడు మనము అభ్యసించునది, "క్ష ర ము" అనగా, అవిద్య; నశించునది. అక్షరమనగా, నాశరహిత మైనది. బ్రహ్మవిద్య ? అని ఒక్కొక్కరున్ను దీర్ఘ ముగ మనస్సునందు చింతనజేయుడు మనకు ఉపాధ్యా యులు ప్రథమమున అక్షరవిద్యాభ్యాసమనిచెప్పి క్షరాభ్యా సము చేయవచ్చునా ? రెండవది విద్యాభ్యాసమనగా, బ్రహ్మ విద్య యని చెప్పబడును. కావుననే గీతయందు "అధ్యాత్మ విద్యా విద్యానాం" అని శ్రీకృష్ణమూర్తి బోధించియున్నారు. అట్టి ఆత్మవిద్యమాత్రము విద్యయనిచెప్పబడును. తక్కిన వన్నియు అవిద్యయే యగును. దీనికి అవిద్య, మాయ, అజ్ఞానము, ప్రకృతి అని పర్యాయపదములు గలవు.

ఇట్టి పరమపవిత్రమైన అక్షరాభ్యాసము తెలియక అనేక శాస్త్రములు చదివినవారును, అనేకపండితులుకూడ, అవిద్యయను, మహాసముద్రమునందు మునిగి దిక్కు తెలి యక, తాపత్రయాగ్నిచే తపించుచు దుఃఖములననుభవించు చున్నారు. మరల మరల కర్మము లను కాననమధ్యలో చిక్కుకొని ఘోరసంకటము లనుభవించుచున్నారు. కావున అక్షరాభ్యాసమని బోధించి క్షరమను అవిద్యనేర్పించు గురు వుల చెంతచేరక, . యదార్థమైన అక్షర విద్యాభ్యాసమును, అనగా, బ్రహ్మవిద్యను నేర్పగల గురువులచెంతకు పోయి, వృద్ధులైనను, లేక వేదవేదాంగములను సాంగము చదివిన

వారైనను లేక స్త్రీలైనను, ఎవరైననుసరియే; అట్టివారివద్ద అభిమానము గర్వము విడిచిపెట్టి వినయ విధేయ నిర్మల గుణము గలవారై, అక్షరాభ్యాసమును నేర్చుకొని ఆత్మ నిష్ఠాపరులై తరించవలయునని, అనేక మహాత్ములు, అనేక శాస్త్రములయందు బోధించియున్నారు గమనించుడు

ఒక్కమారు ఓంకారమును ఉచ్చరించిన మాత్రముచే ఊర్ధ్వగతిని అనగా, ప్రకృతికిఅతీతమైన పరమపదమును, లేక ప్రపంచాతీతస్థితి గలుగజేయునట్టిది. కావున ఇట్టి స్థితిని పొందుగోరువారు, సద్గురువుల అనుసరించి దీనిభావమును బాగుగా గ్రహించి అనుష్ఠించవలయును. ఈ ఓంకారము నుచ్చరించునప్పుడు ప్రాణము ఊర్ధ్వముగా పోవునుగాని, అధోముఖముగా తిరుగదు. కావుననే గీత, 8 వ అధ్యాయ మునందు ఓంకారమును స్మరించుచు దేహమును విడుచు వారు బ్రహ్మము నొందగలరని శ్రీకృష్ణ పరమాత్మ ఉపదే శించియున్నారు. ఆత్మను పరమాత్మయందు చేర్చునట్టిది గాన ప్రణవమనబడును. ఇట్టి ప్రణవధ్యానమునందుమాత్రమే ప్రాణలయము (జీవబ్రహ్మైక్యము) గలుగును.

"ఓంకారము" పరబ్రహ్మ స్వరూపము. జననమరణ దుఃఖములకు కారణమగు సంసారసాగరమును దాటుటకు పడవవలె ఈ ఓంకారము, మాయామోహమను సంసార మునుండి తరింపజేయును. కావున ముముక్షువులకు ఉపాసనా యోగ్యమైనదని తారసారోపనిషత్తునందు చెప్పబడినది.

ధ్యానము

ఇట్టి బ్రహ్మవిద్యాభ్యాసమువలన (విద్యాస్వరూపమైన బ్రహ్మమును) నెరిగి దృఢముగ అభ్యసించి అనేక మహాత్ములు తరించియున్నారని మనము శాస్త్రములలో చదువుచున్నాము వినుచున్నాము. ఇట్టి ఆత్మవిద్యను అభ్యసించినవారు అవిద్యను దాటినవారైరి. కావున ఇది సామాన్య జనులకు సిద్ధించుట అసాధ్యము. ఎందుకనగా, అనేక జన్మసంస్కారముగలవారికిమాత్రమే సిద్ధించును తక్కినవారు గురుకులవాసముజేరుకొని పూర్వము ఋషులయొక్క సాంప్రదాయకము ననుసరించి సాధన చతుష్టయములతో కూడి బ్రహ్మవిద్యను అవశ్యముగా అభ్యసించవలయును. అట్లు అభ్యసించువారికి చిత్తైకాగ్రత నొందును. అట్లు చిత్తము నిరోధము గలుగనివారికి పైచెప్పిన బ్రహ్మవిద్య అనగా ఓంకారాభ్యాసము అలవడుట మహాకష్టము.

మనస్సులో వృత్తులుండువరకు హృదయము బహిర్ముఖముగా తిరిగియుండును. అట్టివారికి ధారణ ధ్యానాభ్యాసములు లేక మనస్సు బ్రహ్మనిష్ఠలో ప్రవేశము గలుగదు. వృత్తులు నశించినప్పుడు మనస్సు అంతర్ముఖముగా మరలుచుండును. అప్పుడు మాత్రమే స్వరూపాను సంధానము సిద్ధించును. అద్దమును ప్రపంచమువైపున త్రిప్పిన దానియందు ప్రపంచము ప్రతిబింబము కనబడును. కాని,

వాని శరీరము కనబడదుకదా? తన ముఖము ప్రక్కకు అద్దము త్రిప్పిన లోకము కనబడదు. తన శరీరముమాత్ర మే కనబడును. అలాగుననే, మనస్సు ఊర్ధ్వగామిగా నుండు నప్పుడు ఆత్మదర్శనము, అనగా సాక్షాత్కారము గలు గును. మనస్సు అధోముఖముగా యుండునప్పుడు ప్రపంచ విషయాదులమీద నుండునుగాని, ఆత్మ సాక్షాత్కారము పొందజాలరు.

కావున మహనీయులారా!

మానవజన్మము చాలా ఉత్తమమయినది, పవిత్ర వంతమైనది. ఇట్టి ఉత్తమమైన జన్మము వచ్చినందులకు ప్రతివారును తమజీవిత రహస్యమును తెలుసుకొని ప్రతి నిత్యమును బ్రహ్మముహూర్తమున 5 గంటలకు మేల్కాంచి నిత్యకృత్యములను దీర్చుకొని, నిశ్చల మనస్సుతో స్తోత్ర ధ్యానములను సలిపి 25 లేక 30 పైన చెప్పిన ప్రకారము శ్రద్ధతో ఉదయము, సాయంకాలము 2 వేళలలో ఓంకార ధ్యానము సలుపుచు రాగారాగా కొలదిదినములకు చిత్తశుద్ధి గలుగును. నిర్మలమైన జ్ఞానము గలుగును. మనస్సున కానందము గలుగును. అప్పుడు ధన్యుల మగుదుము. భగవదనుగ్రహమునకుపాత్రులమగుదుము లోకమున కుప కారము జేసినవారమగుదుము. ఇదిసత్యమని నమ్ముడు. ఇందుకు వలయు శ్రద్ధ, భక్తి, జ్ఞానము, భూతదయ మనకు పరమేశ్వరు డనుగ్రహించుగాక.

ఓమ్

శ్రీకృష పరమాత్మనే నమః

శ్రీ గీతోపదేశము-నిశ్చయ భావము.

దయానిధి శ్రీకృష్ణ భగవానుడు తన యంశస్వరూపు లగు సర్వమానవ శ్రేయస్సుకొరకై, అర్జునుని ప్రతినిధిగా జేసికొని శ్రీ భగవద్గీతా సందేశమును బాహ్యమునందు శరీర సుఖ మనుభవించుటకును, అంతరమందు ఆత్మసుఖ మనుభవించుటకును, రెండుభావములతో నుపదేశించియున్నాడు. మరియును లోకమునందుగల సమస్త మానవులకు అనగా సమస్త మతస్థులకు అన్ని పరిస్థితులలోను కర్తవ్యములు, వివేకముతో జీవించే పద్ధతులతో బాహ్యమునందు చెడుగుణములు, అంతరమునందు దుర్గుణములనుజయించి సుఖముగ జీవించుటకే గీతోపదేశముయొక్క నిశ్చయమైన భావము.

శ్రీ భగవద్గీత, హిందూ మతమునకే గాక, లోకము నందుగల సమస్త మతస్థులకు నిర్దేశింపబడిన మహా పవిత్రమైన ఉత్తమ గ్రంథము అని తెలియవలయును.

దైవాత్మ స్వరూపులారా ! గీతా నిశ్చయభావము గమనింపుడు.

ఈ శరీర మను రాజ్యమే హస్తినాపురము. ఇది హస్తులతో నిర్మింపబడినది. కావున హస్తినా పురమని చెప్ప

బడును. ధృతరాష్ట్రి మహారాజనగా, గుడ్డివాడు. (అజ్ఞానము) పాండు మహారాజనగా, శుద్ధ సాత్వీక గుణమునకు సంబంధమైన, జ్ఞానము. వీరిద్దరు పరబ్రహ్మమను తండ్రి కుమారులు. సంజయుడనగా, సర్వేంద్రియములను జయించిన నిశ్చలబుద్ధి. అర్జును డనగా, వివేకముతో గూడిన జీవుడు. శ్రీకృష్ణుడనగా నిశ్చలమైన జ్ఞాన స్వరూపుడు. లేక పరబ్రహ్మ స్వరూపుడు.

ఈ నవద్వారములతో గూడిన దేహమను హస్తినాపురమందు ఒక ప్రక్కన ధర్మక్షేత్రము, ఒక ప్రక్కన కురుక్షేత్రమును, గలవు. ధర్మక్షేత్రమున కధికారి పాండు మహారాజు అనగా శుద్ధ సాత్వీక గుణము; జ్ఞానము. వీరికి పుత్రులు (మమః ప్రాణాహి పంచపాండవః) అనునట్లు పంచప్రాణములే, ధర్మ భీమార్జున నకుల సహదేవులు. వీరివలన, శాంతము, దయ, కరుణ, ప్రేమ మొదలగు సద్గుణములచే, యజ్ఞములు, యాగములు, దానములు, ధర్మములు, పరోపకారములు, ఈశ్వర భక్తి, మొదలగు సత్కర్మములు నిష్కామబుద్ధితో జరుగుచుండుటవలన అట్టి హృదయ భూమియే ధర్మక్షేత్రము. ఇట్లు ఎవరు సద్గుణములతో, సత్కార్యములు జేయుచున్నారో, అట్టివారు పవిత్ర హృదయముగలవారు ఇహమందు. శరీర సుఖము, పరమందు ఆత్మ సుఖము, ననుభవింతురు.

ఈ దేహమే పాపకర్మములు జేయుటకు పుట్టినిల్లుగ నున్నది. ఎట్లనగా:— ఈ దేహమందొక ప్రక్కన కురుక్షేత్రమున్నది. ఈ కురుక్షేత్రమున కధికారి ధృతరాష్ట్ర మహారాజు, గ్రుడ్డివాడు; అజ్ఞాని. వీరికి ప్రకృతిజన్యములైన రజస్తమో గుణములకు సంబంధించిన అహంకార మమకారాదులు సమస్త విషయేంద్రియములు (101) పుత్రులు గలరు. వీరివలన మోక్షమునకు విరోధమైన చెడు కార్యములు అనగా కొట్టుట, తిట్టుట, ఒకరిని హింసించుట, జీవహింస జేయుట, పరులను దూషించుట, హింసపెట్టుట, పర ద్రవ్యమును అపహరించుట, స్త్రీలను భంగపరచుట, దొంగిలించుట, త్రాగుట, తినుట, 'నేను' అని అహంకరించుట మొదలగు చెడుకార్యములే నడుచుచుండును. కావున దుఃఖముల పాల్సేయు కురుక్షేత్రమని చెప్పబడును. కావుననే లోకమునందుగల మానవులకు చెడు గుణములవలన దుఃఖములు, మంచి గుణములవలన సుఖములు గలుగునని తెలియుటకై ఉపదేశించిన శ్రీ భగవద్గీత ఉత్తమ గ్రంథమని సర్వులు ప్రేమించుచున్నారు.

మరియును జీవుడనెడు అర్జునుడు సూక్ష్మ శరీరమనెడి రథమునం దారోహించి యున్నాడు. ఈ రథమునకు కట్టబడిన ఇంద్రియములే గుఱ్ఱములు, మనస్సే కళ్ళెము, అనగా లగాము. నిశ్చలబుద్ధి యనెడు జ్ఞాన స్వరూపుడు శ్రీకృష్ణభగవానుడు సారథిగా నున్నాడు. జ్ఞానస్వరూపుడైన

బుద్ధి, యింద్రియములనెడు గుఱ్ఱములను జాగ్రతతో శాస్త్రో క్తమార్గముగా ననుసరించి నడిపినయెడల జీవుడనెడు అర్జునుడు నిశ్చయముగా ఇహమందు సుఖము, పరమందు మోక్షము జెందవచ్చును.

అట్లు లేక నిశ్చల బుద్ధియను సారథి రజస్తమో గుణములు గలవాడై అజాగ్రత గలవాడై మనస్సు అను కళ్ళెమును వదలినచో, యింద్రియము లనెడు అశ్వములు, శరీర మను రథమును, రాజమార్గమైన వేదాంతమార్గమును వదలి అహంకార మమకారములకు సంబంధమైన విషయ వీధికి నీడ్చుకొనిపోవును. అప్పుడు రథికుడగు (జీవుడు) అర్జునుడు ఇంద్రియ విషయాదులకు సంబంధించిన అహంకార మమకారములకు లోబడినవాడై చెడు సంకల్పముల చేత, చెడుకార్యములు జేయును. అప్పుడు జీవుడు దుఃఖముల ననుభవించును.

కావుననే ఇంద్రియ నియామకుడైన పరమదయానిధి శ్రీకృష్ణ బగవానుడు సారథియై, తన అంశ స్వరూపుడగు జీవుడను అర్జునుని క్షేమము కొరకై, దుష్టబుద్ధిగల దుర్యోధనాదులను, నీయొక్క స్వధర్మమైన యుద్ధముతో జయించుము. అనగా అహంకారమునకు సంబంధించిన సమస్త విషయేంద్రియములను జయించుము. ఇహమందు

శరీర సుఖము, పరమందు మోక్ష మనుభవించుము. అని ఉపదేశించెను.

స్వధర్మ మనగా, యమనియమాది అష్టాంగయోగములచే, నిష్కామభావనతో చేయబడు ధ్యానమే సత్కర్మములు.

పరధర్మమనగా కీర్తి ప్రఖ్యాతులకై అహంకార మమకారాదులచే చేయబడు దుష్కర్మములు (కార్యకర్మములు)

ఇట్టి పాపకార్యములు చేయించునట్టి అహంకార మమకారాదులైన, దుర్యోధనాధులను, నీ స్వధర్మమైన సద్గుణములచే యుద్ధముజేసి దుర్గుణములను జయించుము. ఓంకార మను ధనుస్సు చేబట్టి, మనోశక్తి అను బాణము సంధించి, లక్ష్యార్థ మను త్రికూటస్థానమందు అంతరదృష్టి, గురిపెట్టి, ధ్యానమనెడు దెబ్బ కొట్టినట్లైన మనస్సు అను బాణము, లక్ష్యార్థమను జ్ఞాన స్వరూపుడు శ్రీకృష్ణ పరమాత్మయందు ఐక్యమగును.

అప్పుడు అహంకార మమకారాదులు యింద్రియ వర్గము లనెడు దుర్యోధనాదులు నిర్మూలమై, జీవుడను అర్జునుడు మోక్షసామ్రాజ్య మనుభవించును.

ఆత్మస్వరూపులారా !

సర్వ మానవ క్షేమముకొరకై శ్రీకృష్ణభగవానుడు ఇట్టి రహస్యములే, అర్జునునకు జేసిన గీతోపదేశము.

కావున మనమందరమును ఇట్టి రహస్యములను తెలిసికొని, ప్రతినిత్యమును శ్రద్ధతో ఆచరించుచు రాగారాగా, జ్ఞానోదయ మగును. అహంకార మమకారములు నశించును. పరమేశ్వరానుగ్రహమునకు పాత్రుల మగుదుము. లోకము సత్యయుగముగా మారును. అప్పుడు లోకసేవ జేయువార మగుదుము; ఇది సత్యం.

ఎవరు పరమ పావనమైన శ్రీ భావార్థ గీతామృతమును ప్రతినిత్యమును శ్రద్ధతో పారాయణ జేయుచున్నారో గీతారహస్యమును తెలిసికొని ఎవరు సత్కర్మములను అనుష్ఠించుచున్నారో అట్టివారు సమస్త పాపములనుండి విడబడిన వారై ఉత్తమగతి (మోక్షము) నొందుదురని 18. అ. 71-72 శ్లోకములయందు శ్రీకృష్ణ భగవాను డుపదేశించియున్నాడు.



ఓమ్

శ్రీకృష్ణ పరమాత్మనే నమః

శ్రీ గీతానుష్ఠానము

---:o:---

ఆత్మ స్వరూపులారా !

గీతానుష్ఠాన మనగా నేమి ? ఎట్లు ఆచరించవలయును అను విషయమును శ్రద్ధతో తెలిసికొన వలయును. శ్రీ భగవద్గీతయందు గల ముఖ్యాభిప్రాయములను సత్యముగా ఉన్నది ఉన్నట్లుగా తెలిసికొని అర్జునునివలె, మనమందరమును కృతార్థులము కావలయును. వాస్తవముగా శ్రీ భగవద్గీతయొక్క మాహాత్మ్యమును వాక్కుద్వారా వర్ణించుట కెంతమాత్రము సాధ్యపడదు. ఎందువల్ల ననగా, ఇది పరమ రహస్యమైన గ్రంథము. నాలుగు వేదములు, నూటపనిమిది ఉపనిషత్తులు, అనేక శాస్త్రములయందు విస్తారముగా చెప్పబడియుండు సమస్తసారమును సంగ్రహముగా చెప్పబడియున్నది. అజ్ఞానులగు మానవులకు సులభముగా తెలియుటకై అత్యంత సుందరమైన సరళముగా నున్నది.

ఇట్టి పరమ పవిత్రమైన శ్రీ భగవద్గీత యందుగల తత్వరహస్యములను తెలిసికొని, శ్రద్ధా భక్తులతో ప్రతి నిత్యమును పారాయణ చేయుచు, (అనుష్ఠించుచు) వారికి,

ప్రతి పదమునందును క్రొత్త క్రొత్త భావము లేర్పడు చుండును. ఇది వాక్కునుండి వర్ణించుటకు సాధ్యపడదు. గీత 9 వ అధ్యాయమునందు చెప్పబడిన ప్రకారము బుద్ధికి అతీతమైనది. మనస్సు కతీతమైనది. కేవలము విద్యలలో రాజవిద్య హృదయగమ్యము. ప్రతి శబ్దమునందును సం పూర్ణ రహస్యము నిండియున్నదని స్పష్టముగా తెలియు చున్నది. కావున వాక్కునం దెట్లు వర్ణించగలము ?

ఇట్టి పావనమైన గీతను, వ్యాఖ్యాన టీకలతో దెలిసి కొనుట చేతగాని, ఒక శబ్దమునకు నూరర్థములు నూట యాభై తాత్పర్యములను విశేషార్థములను తెలిసికొనుటచేత గాని నేమి ప్రయోజనము ? నిజముగా, నిశ్చయభావమును దెలిసికొని అర్జునుడు ఆచరించిన విధముగా, శ్రద్ధయును. భక్తియును, తీవ్ర వైరాగ్యమును గలిగి యుండవలయును అట్లు లేక వ్యాఖ్యాన ప్రసంగములను ప్రబలము చేయుట వలన మనము గీతయందేది తెలిసికొని నిత్యసుఖము నను భవించవలయునో దానిని ధారబోసికొని, నుభయభ్రష్ఠులము కావలసి వచ్చును. కావున భగవాను డుపదేశించిన గీతా రహస్యమును శ్రద్ధతో వినుడు.

గీతా రహస్యము

ఓ భారతీయా ! ఓ జీవా !

మహా పవిత్రమైన గీతయందు చెప్పబడిన రహస్యముల దెలిసికొని నుద్ధరించిన మహాత్ముల దివ్య జీవితములను నీవు స్మరింపుము. "ఉత్తిష్ఠత" లెమ్ము "జాగ్రత" అజ్ఞాన నిద్రనుండి మేల్కొనుము. "ప్రాప్య వరాన్ నిబోధత" అనగా జాగ్రతనొంది, ఆత్మశక్తిని వికసింపజేసికొనుటకు ప్రయత్నింపుము. నిన్ను మోహబద్ధునిగ జేసి అజ్ఞానాంధకారమున పడద్రోయుచున్న అహంకార మమకారముల నన్నిటిని ప్రతిఘటించుము. ఇతర భావములన్నియు నిందులో కేంద్రీకరించుము. సంసారమున మెలంగినను, సంసారాతీతుడవై, (అసంగుడవై) సకల ధర్మములు నాచరింపుము. సదా నిష్కాముడవై, స్వార్థరహితుడవై వర్తింపుము.

జీవా ! నీవే ఈ గీతా స్వరూపుడవు. ఈగీత నీహృదయముననే యున్నది. మూఢుడవైతివా ! నీకు వినవచ్చుటలేదా ? "ఓమ్ యనెడు" శబ్ద స్వరూపుడగు సచ్చిదానంద పరబ్రహ్మమే, "సోహం, హం సోహం" నేనే బ్రహ్మం, బ్రహ్మం నేనే, అని శాశ్వత గానము జేయుచున్నాడు. అహోరాత్రులు నీ హృదయముననే జ్ఞానఝురి నెలకొని యున్నది. సదా కీర్తింపబడు చున్నది. ఇదియే గీతయందు

చెప్పబడిన సర్వశక్తి, ఆత్మతేజస్సు. ఇట్టి ఆత్మశక్తిచేతనే అనేకమంది మహనీయులు ఉద్ధరించి యున్నారు. దీనినే, ఆత్మ శక్తి యనియు, మనోశక్తి యనియు జీవశక్తి యనియు చెప్పబడును.

అట్టి ఆత్మశక్తి ప్రభావము తెలిసికొనజాలక, రాగ ద్వేషములకు లోబడినవారై, సమస్త విషయ వాసనలను ననుభవించుచు, భేదభావన గలవారై, సాంప్రదాయము లను, మతాచారములను బెట్టుకొని వానినిగూర్చి వాదులాడు కొనుచు ప్రాకులాడుచున్నారు. అట్లు లేక ప్రతివారును. ఆత్మ తేజశక్తిని వృద్ధిజేసికొని, సంసిద్ధులరై యున్నచో, ఈ గీతయందు చెప్పబడిన సమస్త సద్భావములను, ఆత్మ స్వరూపుడైన శ్రీకృష్ణ భగవానుడే బుద్ధిద్వారా తెలియజేయ గలడు. అప్పుడు మనము ఈ గీతకు వారసులమని నిస్సం దేహముగ తెలియగలదు.

ఓ జీవా ! నీవు ఎంతకాలము అజ్ఞాన మను నిద్రా ముద్రితుడవై యుందువు ? ఆహా ! నీకు ఎల్లప్పుడును అజ్ఞానమను నిద్రయేనా ! అయ్యో ! అజ్ఞానాంధకారమగు జీవితమే నీకు నిత్యానందకరముగనున్నదా ! లెమ్ము అజ్ఞా నాంధకారమగు నిద్రనుండి మేలుకొనుము. జ్ఞానచక్షు వను కన్ను దెరచి, నానాభావ సమన్వితమైన ఈ త్రికాల ప్రపంచ మును జూడుము. ఎల్లకాలము శాశ్వతముగా ప్రకాశించు చున్న మహా పదార్థమును గుర్తించుము. ఓ పిచ్చివాడా !

నీ అమాయకత్వమునకు దుఃఖింపవలయునో, లేక సంతోష పడ వలయునో తెలియకున్నది.

జీవా ! నీ శరీరమును యింటనున్న అమృత భాండ మును దెరచి, నీకు విరోధులగు దుష్టులు కామక్రోధ లోభ మోహాము లనెడు దుర్యోధనాదులు ఘడియ ఘడియకు పరుగు పరుగున వచ్చి దోసిళ్ళతో కంఠమువరకు త్రాగి ఆనందించుచుండగా నీవు జూచుచు నూరకుందువేల ? ఈ అమృతమును త్రాగుటకు నీవు హక్కుదారుడవు కావ నియా ? నీవు యజమానుడవు. జన్మాధికారివి కాదనియా ? లేక పరోపకారమనియా? లేక అనిష్ట మనియా ? లేక అనుభవించుటకు యోగ్యత లేదనియా చెప్పుము.

అదిగో, ఇంకను అజ్ఞానమను పాడు నిద్రలోనే యున్నావా? లెమ్ము, జాగ్రతపడుము. జీవా! బుద్ధిని స్థిరము జేయుము. నీ శరీరమును, ఇంటిలోని మహాధనమును(మహా పదార్థమును) నీకు విరోధిగానుండు దుష్టులు అపహరిం తురు. కావున నీవు జాగ్రితపడి ఆ పదార్థమును నీవనుభ వించుము. నీయింట దొడ్డియందుండుఫలము, మధురమైనది కాదని, సారములేని పొరుగింటి వస్తువగు పండున కాశ పడకుము. ఆశపడితివా, నుభయ భ్రిష్టుడ వగుదువు. ఎను బదినాలుగు లక్షల జీవులలో మహోత్కృష్టమైనది నీ మానవ జన్మము. ఈ మాటను మరువక నీ జన్మమును, సార్థక

మును జేసికొనుము. ఇదియే ఏధ్యుక్త ధర్మమని గ్రహిం చుము.

ఇట్టి ధర్మాచరణమునకు నీవెంత తొందరగా ప్రయ త్నించిన నంత మంచిది. అట్లు లేక ఆలస్యము జేయుటకు నీవు చిరంజీవిగా నుండువాడవా ? స్వల్పకాలము. కావున, ఆలస్యముజేయకుము. ఈ జీవితము ఎప్పుడో, ఏవేళనో, ఏచెట్టునో, ఏగుట్టనో, ఉదకమునో, ఊరనో, ఏ అడవిలోనో తెలియదు. "ఆలస్య మమృతం విషమ్"అనునట్లు గమనిం పుము. నీ సంపూర్ణజీవితకాలము నూరేండ్లుగదా ? గుర్తిం చుము.

అందులో నిద్రావస్థలో కొంతకాలము, బాల్యావ స్థలో కొంతకాలము, యౌవనావస్థలో కొంతకాలము వృద్ధావస్థలో కొంతకాలము గడచుచున్నది. ఇట్లు వృథాగా కాలము గడచుచుండగా నీజన్మ సుకృత ఫలమును గూర్చి విచారింపక, ప్రయత్నింపక, అజ్ఞానమను నిద్రావస్థయందే మునిగి యుంటివేని, నీవెందుకును పనికిరానివాడ వగుదువు. వెఱ్ఱివాడా ! శ్రేష్ఠమైన మానవుడని కీర్తి గాంచుట మహా దుర్లభము. దీపమున్నప్పుడే, యిల్లు చక్కబెట్టుకొన వల యును గాని, దీపమారిన యెడల అంతటను అంధకారమే యగును. అప్పుడు నీవెంత కష్టపడినను, కార్యసాఫల్యము జెందజాలవు. కావున ఈ స్వల్పకాలము వృథాజెయ్యక నీ జన్మ సాఫల్యమునకు ప్రయత్నింపుము.

గురువర్యా! తాము చెప్పినదంతయు, వాస్తవమే. జన్మ సాఫల్యమునకై ప్రయత్నించుట, నాకు ముఖ్యధర్మమే. కాని ఈ స్వల్పకాలములో, ఇట్టి మహాకార్యమును నేనెట్లు సాధింపగలను? స్వామీ! నాకు సులభమార్గ మెద్దియులేదా?

ఓ జీవా! నీకేల ఈ యధైర్యము. నీ శక్తికి మించిన కార్యమును జేయుమందునా! అట్లు నీవు జేయగలవా? నా మాట వినుము. నీజన్మము తరించుటకై నీవు భార్యాపుత్రాదులను విడిచి, సన్యాసిగా పోవలదు. నీ వనుభవించుచున్న భోగభాగ్య సుఖానుభవములను మానవలదు. అడవులకు బోయి కందమూల ఫలాదులను భక్షించి కాలము గడపవలదు. నిరశన వ్రతాదీక్షాపరుండవు కావలదు. గొప్ప గొప్ప యజ్ఞములు యాగములు సలుపమని చెప్పుటలేదు. ఉగ్రతపము లొనరించమని బోధించలేదు. నీవు సంసారపరుండవు. నీవు సంసారమునం దుండియే తరించుటకు సులభమైన మార్గ మొకటి గలదు. చెప్పుచున్నాను వినుము.

సంసార దుఃఖములు సమూలముగా నశించి శాశ్వత సుఖ మనుభవించుటకై ఆనాడు కురుక్షేత్ర మహా భారత సంగ్రామ రంగమున దయానిధి శ్రీకృష్ణ భగవానుడు జీవస్వరూపుడైన అర్జునునకు బోధించిన మహోత్కృష్టమైన గీతా శాస్త్రమును, అధిక శ్రద్ధాభక్తితోను శాంత మనస్సుతోను, సద్గురు విశ్వాసముతోను పఠింపుము. భవమునందు ప్రతివారును తరించుటకు శ్రీ భగవద్గీతయే శ్రేష్ఠమైనది.

ఎట్లనగా, వేదములు, ఉపనిషత్తులు, పురాణములు ఇంకను అనేక శాస్త్రములయందు గల, ముఖ్యమైన సారామృత మును గ్రహించి, శ్రీకృష్ణ భగవానుడే స్వయముగా నుపదే శించుటవలన శ్రీ భావార్థగీతామృతమని పేరొందినది.

కావున శ్రీ భగవద్గీత అన్ని శాస్త్రములకంటెను, మహోత్కృష్టమైన గీతాశాస్త్రమందు చెప్పబడిన విషయ భావములను (నిశ్చయ భావమును) గ్రహించి శ్రద్ధతో అనుష్ఠించుచు అనేక మహాత్ములు తరించియున్నారు. కావున నీవు ఈ మహాసంసార సముద్రమునం దుండినను పరమ పావనమైన శ్రీ గీతాశాస్త్రము యొక్క నిశ్చయభావమును గ్రహించి ప్రతినిత్యమును అనుష్ఠింపుము. శ్రద్ధతో గీతా పారాయణ చేయుము. అనగా,

గీతయందు చెప్పబడిన పదునెనిమిది అధ్యాయముల యొక్క సారమును గ్రహించి (సమస్త గుణములను) జయించుటకు శక్తిలేకున్నను, తుదకు అర్థశ్లోక మనగా, ఒకపాదము. అనగా ఒక గుణమునైనను గ్రహించి శ్రద్ధతో ప్రతిదినము ఆచరించినచో జీవుడు పావనుడగును. శుద్ధ సాత్త్వీక గుణముతో దైవత్వము పొందును అని భావము గాని శ్లోకములను మాత్రము పఠించి ఎత్తిపెట్టుట గాదు.

చదువురాదను కొందువేమో, ఇతరులు చదువుచున్న ప్పుడు శ్రద్ధతో వినుము. గీతాశాస్త్ర ప్రభావము విచారణ చేసికొని తెలిసికొమ్ము. అట్లు తెలిసికొందువేని, తప్పక నీ సంశయము లన్నియు నశించును. మరల ప్రపశ్నిం

జాలవు. భగవంతుడు జ్ఞాన స్వరూపుడై ఎల్లప్పుడును ఈ శరీరమను గీతను నాశ్రయించి యుండును. ఈ గీతయను గృహమే యా మహానుభావునికి శ్రేష్ఠమైన గృహము. గీతలో చెప్పియుండు ఉత్కృష్టమైన జ్ఞానమును అవలంబించియే మూడు లోకములను పాలించుచున్నాడు.

ఈ గీతా శాస్త్రము వేదత్రియము. పరమానందము నిచ్చునట్టి ఉత్తమమైన బ్రహ్మవిద్య. ఇట్టి పరమపావనమైన గీతయున్నచోట సనకాదియోగులు, నారదాది మహర్షులు, ఇంద్రాది దేవతలు, కాశి ప్రయాగాది పుణ్యక్షేత్రములు, గంగాయమునా గౌతమీ మొదలగు పుణ్య తీర్థములు యింతయేల సకల చరాచర బ్రహ్మాండ మంతయును, ఈ శరీరమను గీతయందు అణగి యున్నది.

ఓ జీవా ! ఇట్టి మహోత్కృష్టమైన గ్రంథమును పఠించుటకు తీరికలేదని, శక్తి లేదని, చదువురాదని పనికిమాలిన మాటలు చెప్పకుము. అయ్యో ! నీ జీవితమంతయు జానెడు పొట్టకొరకు, మూరెడు గుడ్డకొరకు, క్షణకాల భోగములకొరకై, ఉపయోగించుటయా ! నీ యుద్యోగము? ఆహా ! ఇది కదా స్వాభిలాష ? స్వార్థము. ఇట్టి అల్పసుఖ సంపాదన కొరకై ఎన్ని అసత్యము లాచజేయవలయును ! ఎందరి హృదయములు నొప్పించవలయును ! ఎన్ని పాప కార్యములు చేయవలయును! ఇట్టి తుచ్ఛ విషయముల కాశపడి నీజీవితమంతయు వృథాగా గడుపుచు దుఃఖములు జెందుట కొరకా నీ జన్మము వచ్చినది ?

జీవా! నీజీవితము. నదీదరగత జలబిందువు సమానము. నీకు తెలియకుండగనే రాలిపోవును. నీ జీవయాత్రా పరిధానమును బాగుగా గ్రహించితివా? క్షణకాలము బాలుడవు. క్షణకాలము యువకుడవు. క్షణకాలము రసికుడవు. క్షణకాలము అధిక వైభవోపేతుడవు. క్షణకాలము కూడు గుడ్డలకు లేక పరమ దరిద్రుడవు. ఇట్టి మార్పులకు లోబడిన వాడే మనకు జనన మరణంబులు వాటుపడక అనేక శరీరములు ధరించి అనేక ఆట పాటలతో, అభినయించి వేసట గలిగి తెర మరుగునకు పోవు వేషగానివలె, నీవును యమపురి యనెడు తెర మరుగునకు పోవలసిన వాడవే. తెర వ్రాలినదా? నాటకము ముగిసినదే!

జీవా! కడచిన కాలము మరల దొరకుట దుర్లభము. కానరాబోవు కాలమును వృథా చేయకుము. ఈలోపలనే పారమార్థిక జ్ఞానమును సంపాదించుకొని అనాయాసముగా నీ జన్మస్థానమునకు జేరుటకు ప్రయత్న పడుము. జాగ్రతపడుము. అలస్యము జేయకుము, నీకు శుభము గలుగుగాక. ఇదియే దయానిధి శ్రీకృష్ణభగవానుడు అజ్ఞానంధకారమున మునిగి దుఃఖముల ననుభవించుచున్న మానవకోటి కిచ్చిన గీతామృతము, ఇదియే గీతయొక్క నిశ్చయభావము. ఇందుకు వలయు, శ్రద్ధ, భక్తి, భూతదయ, వైరాగ్యము, పెద్దలయందు విశ్వాసము మనకు దయానిధి పరమాత్మ యొసంగుగాక.

ఓమ్

శ్రీ సద్గురు పరమాత్మనే నమః.

దినచర్య

ఆత్మశక్తిని వికసింప జేసికొనుట.

ప్రతిమానవుడు నిత్యసుఖముల ననుభవించు మార్గము.

దైవాత్మ స్వరూపులారా !

ఘోరమైన సంసార తాపత్రయములచే దుఃఖముల ననుభవించుచున్న జీవులను శాంతింపజేసి నిత్యసుఖముల ననుభవింపజేయుటకు మహాత్ములు కారణపురుషులై యున్నారు. అనాది కాలమునుండి ఇంతవరకు నెందరో మహనీయులు సంసారమునం దుండియే భగవధ్యానముచే నిత్యసుఖ మను మోక్షము ననుభవించినట్లు వారియొక్క సచ్చరిత్రములను చదువుచునే యున్నాము; వినుచునే యున్నాము.

అట్టి మహాత్ములగు సత్పురుషులను స్మరించుచు, వారి గుణములను వర్ణించుచు, అట్టివారు లోక హితార్థము కొరకై నిర్మల హృదయముతో వర్ణించిన స్తోత్ర పఠనములను ప్రతినిత్యమును ధ్యానించుచు రాగా రాగా అంతఃకరణమునందు గల మాలిన్యము తొలగి మనోనిర్మల మగును.

అప్పుడు తప్పక ఆత్మశక్తి వికసించును. భగవదనుగ్రహమునకు పాత్రు లగుదుము. నిత్య సుఖముల ననుభవించ గలము.

సాధారణముగా ఎప్పటినైనా పదిమందికూడి స్తోత్ర ధ్యానములను చేయునప్పుడు భగవత్స్వరూపముల నెదుట నుంచుకొని స్తోత్రధ్యానములను చేయుట వాడుక కలదు. అట్టి రూపములు, ప్రకృతిపదార్థములతో తయారుచేయబడినవి. కాని భగవంతుడు కాడు. వాస్తవమే. కాని నిరాకార నిర్గుణ పరబ్రహ్మ స్వరూపుడైన భగవంతుడు అట్టి సగుణ రూపములతో, తన్ను నమ్మిన భక్తులను రక్షించుటకై ఈ రూపములను ధరించినాడని దృఢమైన విశ్వాసముతో స్తోత్రధ్యానములను సలుపవలయును. ఏకలవ్యునికి విద్య నొసగునది మట్టిబొమ్మగాదు. మార్కండేయుని రక్షించినది రాతిలింగము కాదు. సర్వత్రా వ్యాపించియుండు ప్రేమ స్వరూపుడు, పరబ్రహ్మ స్వరూపుడైన భగవంతుడు రక్షించినాడు కదా ? భగవంతుడు భావనారూపుడు, ప్రేమస్వరూపుడు. (యద్భావం, తత్ భవతి) అన్నట్లు అట్టి దృఢ భావనయే భక్తిని గలుగజేయును.

శాంత స్వభావులారా !

మన దృఢమైన భావమును బట్టియు, పరిపూర్ణమైన ప్రేమను బట్టియు భగవంతుడు భక్తునికోర్కెలను నెరవే

ర్చును. ఇట్లు భగవదనుగ్రహము గలుగుటకు మార్గము శ్రీ రామకృష్ణాద్యవతారరూపములనుగాని, శ్రీ శంకరమహా విష్ణు రూపములను గాని, మనోరంజకముగా చిత్రింపబడి యుండు రూపముల నుంచుకొని, ఆ స్వరూపములను దర్శించుచు, సమస్త కల్యాణ గుణములను జింతించుచు కనులుమూసి అంతర దృష్టితో ఆ రూపములను తన హృదయ కమలమునందు దర్శించుచు దృఢమైన ప్రేమ విశ్వాసములతో స్తోత్రధ్యానముల జేసిన ఆ రూపములు మనకు చాలా సహాయకర మగును.

ధ్యానముచేయు కాలములో మాట్లాడరాదు. ఇటు అటు దిక్కులు చూడరాదు. ఒకరితో నొకరు జూచుటయు నవ్వుటయు కూడదు. అట్లు చేయుటవలన మనస్సు విషయాదుల యందు ప్రవేశించి భక్తి విశ్వాసములను చలింపజేయును. ఎట్లనగా,

ధ్యానించు సమయమున కండ్లు తెరచి యుండినచో ప్రకృతి సంబంధములైన వస్తువులపై దృష్టిపోవును. ఎచ్చటకు దృష్టి పోవునో అచ్చటకు మనస్సును పరుగిడును. అప్పుడు మనస్సుయొక్క ఏకాగ్రతకు ఆటంకము కలుగును. కావున మొదట అత్యంత ప్రేమతో భగవంతుని స్వరూపమును తన హృదయ కమలమునందు ప్రతిష్ఠింపజేసికొని స్తోత్ర పఠనములచే ధ్యానించవలయును. అట్లు ధ్యానించుటవలన మనస్సు నిర్మలమగును. హృదయము

కోమలమై కరిగి ఆనందము గలుగును. ప్రేమ జనించును. ఆనందబాష్పములు పొర్లి వచ్చుచుండును. గద్గదస్వరము గలుగును. దేహమున పులకాంకురము మొదలయిన చిహ్నములు గలుగును. ఇట్లు గలుగుటయే నిజమైనభక్తి.

ఇట్లు నిర్మలమనస్సుతోను, అత్యంత ప్రేమతోను, ప్రతినిత్యమును ప్రాతఃకాలము 5 గంటలకును, సాయంకాలము 6 గంటలకును రెండువేళలయందును భగవంతుని ధ్యానము చేయుటవలన మనకు ప్రేమ హెచ్చును. భగవంతునికి మనకు ప్రేమసంబంధ మేర్పడును. తప్పక దుఃఖములు నశించును. భయము తొలగిపోవును. ఇట్లు ప్రేమతో పరితపించెడు ఏ భక్తుని భగవంతు డుపేక్షించి యున్నాడు? భక్తునియొక్క ఆనంద బాష్పములు అమూల్యములయినవి. అట్టి ఆనంద బాష్పములు హృదయమునందలి విషయమాలిన్యము నంతయును కడిగివైచి పవిత్రవంతముగ జేయును. ముఖమునకు దివ్యతేజస్సు నిచ్చును. హృదయమును భగవంతునికి వాసయోగ్యముగా జేయును. ఆనందముచేగాని, పరితాపముచేగాని ఒక మారు కన్నీరు కార్చినవారికే, దానియందలి మాధుర్యము తెలియును.

ప్రేమ స్వరూపులారా!

స్తోత్రధ్యానములు చేయుకాలమున నిట్టి యానంద బాష్పములు వచ్చునంతవరకు శ్రద్ధతోను, అత్యంతప్రేమ

తోను, స్తోత్రధ్యానములను సలుపుటయే శ్రేష్టము. ఇట్లు ప్రతినిత్యమును స్తోత్రధ్యానములు చేయుటవలన భగవదను గ్రహము గలుగునా? ప్రేమ జనించునా? సమస్త దుఃఖములు నశించునా? అని సంశయింపనక్కరలేదు. ఎట్లనగా

మనకు స్వచ్ఛమైన ప్రకాశము కావలసినచో ఒక లాంతరును వెలిగించుకొనవలయును. అట్టి లాంతరునకు అమర్చబడియుండు గ్లాసును ప్రతిరోజును శుద్ధపరచుట చేత శుద్ధమైన ప్రకాశము నిచ్చును. గ్లాసును కొద్దిరోజులు శుద్ధిపరచకపోయినచో మలినమైన పొగచే ఆవరించినదై అందుండు దీపము యేలాగున ప్రకాశింపదో, ఆలాగుననే మన హృదయమును ప్రతిరోజును స్తోత్ర ధ్యానములచే శుద్ధిపరచకున్నచో మనలో ప్రకాశించుచుండు జ్ఞానదీపమును మలినములయిన విషయవాసన లను పొగచే ఆవరణమై అజ్ఞానుల మగుదుము.

మరియును, గృహములయందు మనము వాడుచుండు చెంబులు మొదలగు పాత్రలను ప్రతిరోజును ప్రాతఃకాలమున శుద్ధి పరచుచుండినచో మలినము పోయి తేజోమయముగా ప్రకాశించుచుండును. అట్లు ప్రతిరోజును శుద్ధి పరచనియెడల పాత్రలు చిలుముపట్టి ఏలాగున చెడిపోవునో ఆలాగుననే మనము ప్రతిరోజును ఉషఃకాలము అనగా ప్రాతః కాలమున 4½ లేక 5 గంటలకు, సాయం

కాలము 6 లేక 7 గంటలకు భగవంతుని స్తోత్ర ధ్యానములు సలుపనిచో, మన హృదయమునందు మలినము లయిన విషయ వాసనలచే మనస్సను పాత్ర అజ్ఞాన మను మలినముచే ఆవరించబడినదై దుఃఖముల ననుభవింప వలసి యుండును.

అట్లు లేక వారమున కొకతూరిగాని, పదిహేను దినముల కొకతూరిగాని, మాసమున కొకతూరిగాని పాత్ర లను శుద్ధి పరచినచో మలినము తొలగుట కష్టసాధ్యము. ఆలాగుననే వారమున కొకతూరిగాని, పదిహేను దినముల కొకతూరిగాని, మాసమున కొకతూరిగాని స్తోత్ర ధ్యానములు సలిపినచో హృదయమునందు మలినము లయిన విషయ వాసనలు తొలగుట మహాకష్టము. కావున ఇంతవరకు చెప్పినప్రకారము ప్రతిరోజును ఉదయమున లేచి నిత్య కృత్యములను దీర్చుకొని స్తోత్ర ధ్యానములచే భగవంతుని ధ్యానించినచో మలినములైన విషయవాసనలు మాయమై అంతఃకరణము శుద్ధి యగును. మనస్సు నిర్మల మగును. శాంతి కలుగును. దుఃఖములు తొలగిపోవును. ఇట్లు ప్రతి నిత్యమును శ్రద్ధతో సలుపుటవలన మనకెంత లాభకరమో గమనించుడు.

ఇట్లు "ఎవరు శ్రద్ధా భక్తులతోను, అత్యంత ప్రేమ తోను, ప్రతి నిత్యమును నన్ను నమ్మి ధ్యానించుచున్నారో

అట్టివారి యోగ క్షేమములను నేనే నిర్వహించుచున్నాను" అని శ్రీకృష్ణభగవానుడు 9 అ॥ 22 శ్లో॥ స్వయముగా చెప్పియున్నాడు. కావున మనము ప్రతినిత్యమును భగవ ధ్యానమును సల్పుటయే తపస్సు అనబడును. అట్లు ధ్యానించుటవలన తప్పక దుఃఖములు నశించి, ఇహమునందు సుఖము, పరమునందు నిత్య సుఖము గలుగును. ఇంత కంటె సులభమైన మార్గ మింకొకటి లేదు.

సోదర సోదరీమణులారా !

ఇంతవరకు మన జీవితము లెన్నియో గడిచినవి. ఈ సంసార కోలాహలమునందు ఎన్నియో యిక్కట్లకు పాలుపడితిమి. ఎన్నియో దుఃఖముల ననుభవించితిమి. ఇంకను మన ప్రారబ్ధకర్మములచే దుఃఖము లెన్ని యనుభవించవలయునో తెలియదు. కావున నికనైనను జాగ్రత్త పడుడు ! మన తల్లిదండ్రులను జేరు మార్గము వెదకుడు. ప్రతి నిత్యమును మిమ్ముల ననుసరించి యుండు సోదర బృందములతో కలిసి దైవప్రార్థనలను సలుపుడు.

మహానీయులారా !

మానవ జన్మము చాలా ఉత్తమమైనది. పవిత్రవంత మైనది. ఇట్టి ఉత్తమమైన జన్మము వచ్చినందులకు ప్రతి వారును తమ జీవిత రహస్యమును దెలిసికొని ప్రతి నిత్య

మును బ్రహ్మ ముహూర్తమున మేల్కాంచి నిత్యకృత్యములను దీర్చుకొని స్తోత్ర ధ్యానములను జేయుచు రాగా రాగా చిత్తశుద్ధి గలుగును. నిర్మలమైన జ్ఞానము గలుగును. మనస్సున కానందము గలుగును. అప్పుడు ధన్యుల మగుదుము. భగవదనుగ్రహమునకు పాత్రుల మగుదుము. లోకమున కుపకారము జేసినవార మగుదుము. ఇందుకు వలయు శ్రద్ధ, భక్తి, జ్ఞానము, భూతదయ మనకు పరమేశ్వరు డొసగుగాక !

ఇట్లు
సర్వజన శుభాభిలాషి,
పండిత, మాకం తిమ్మయ్యా శ్రేష్ఠి.

ఓమ్.

భగవన్నామ స్తోత్ర మహిమ

దైవాత్మ స్వరూపులారా !

మొట్టమొదట మనయందు భక్తి లేదే యను చింత యక్కరలేదు. భక్తి యుదయించుటకు సులభమైన రాజబాట యొకటి కలదు. అది యేది యనగా, భగవంతుడు ప్రేమస్వరూపుడు. జీవకోటి యంతయు భగవదంశము కావున మనయందు సహజముగానే ప్రేమ యున్నది. భూతకోటిలో ఆత్మరక్షణయందు ప్రేమ లేనిది కలదా ? మనప్రేమ భార్యా పుత్రాదులయందు విశేషముగా వాడుచున్నాము కదా ? అట్టిప్రేమ భగవంతునియం దుంచితిమేని అదియే భక్తి యనబడును. కావున మన మీ ప్రేమను ఎచ్చటనుండియో కొని తేవలసిన పనిలేదు. ఏ బజారునందును దొరుకునది కాదు. అది సహజముగా మనయందే కలదు.

కనుకనే అన్నిమార్గములకంటెను భక్తి మార్గము మహా సులభమైనది. తనయందలి ప్రేమగుణమును భగవంతుని కర్పించి మృగమైన గజేంద్రుడును, పక్షియైన జటాయువును, బాలుడైన ధ్రువుడును, రాక్షసాంశమైన ప్రహ్లాదుడును, గొల్లలైన గోపికాస్త్రీలును, ఇంకను అనేక మంది మహాత్ములును ముక్తి పొందియున్నారు. అలాగుననే మనముకూడ ప్రేమగుణము భగవంతుని కర్పించవచ్చును.

కాని సహజముగ మనకు విషయములందుండు ప్రేమను భగవంతునిపై యెట్లు త్రిప్పుట యని యోచన గల్గును. మన తలిదండ్రుల యందును, భార్యా పుత్రాదులయందును, ఇతర వస్తువులయందును గల ప్రేమను ఏ గ్రంథములను జూచి నేర్చినాము? ఎవరు దాని లక్షణములను బోధించినారు? క్రొత్త వారితో పదిరోజులు మనము కలిసియున్నచో సహజముగా వారియెడల మనకు ప్రేమ జనించుటలేదా?

అట్లే భగవన్నామమునకును, భగవంతునికిని గల భేదము. కనుక మనము కొంతకాలము ప్రతి నిత్యమును తప్పక శ్రద్ధతోను, ప్రేమతోను ధ్యానించుచు రాగా రాగా ఆ అభ్యాసమే అత్యంతరుచిని, ప్రేమను పుట్టించి, మన మిప్పు డూహింపజాలని ఆనందమును గలుగ జేయును. తుదకు, అట్టి ఆనందమును విడిచి రసములేని తుచ్ఛమైన ఐహికసంబంధములైన యింద్రియ సుఖములందు విరక్తిని గలుగజేయును. భగవన్నామము మనకు భగవంతుని యెడలనే గాక యితర జీవులయందును ప్రేమ నుదయింపజేయును. భగవంతునియందు గాఢ విశ్వాసమును జనింపజేయును. భక్తిని వృద్ధిజేయును. మన భారము లన్నియును ఆయనపై వేసిన నిర్భరుడుగను, నిర్భయుడుగను నుండజేయును. మొదలనే ప్రేమ జనించకున్నను భయము లేదు. స్వామికార్యము లెప్పుడును వ్యర్థములు కానేరవు. మనకు తెలియకనే మొలకెత్తి ఫలించును. ఎన్ని కల్పము

లయినను ఎండిపోవు. నామస్మరణమువలన మనస్సు నిర్మలము కాగలదు. అప్పుడు మనతండ్రి ఒక నిమిషమైనను ఆలస్యము జేయక ప్రేమ నుదయింపజేయును.

ఏ వస్తువును గురించి మన మెక్కువగా చింతించెదమో ఆ వస్తువునందే ప్రేమ జనించుట సహజముకదా? కనుక భగవంతుని స్తోత్రధ్యానము జేయగా జేయగా మన హృదయమందు విషయ మాలిన్యము తొలగును. ప్రేమ జనించును; వృద్ధి పొందును; సముద్రమువలె పొంగును. కట్టలు తెంచుకొని పొర్లివచ్చి ఇతర క్షేత్రములకు ప్రవహింపజేయును. భక్తవత్సలుడయిన భగవంతుని నామమును ధ్యానించుకొలది మన హృదయమందు, తనయందు భక్తి ప్రేమ లుదయింప జేయును. తన్ను జేరు మార్గములను తెలియజేయును. మనస్సు అట్టి మార్గములయందు బోవుటకు ప్రేరేపించును. అట్టివాని యోగక్షేమముల భార మంతయు తనపైననే వేసికొనును. ఈ విధముగా భక్తుడు తన్ను జేరువరకు నన్నివిధముల చేయి పట్టుకొని నడిపించుకొని పోవును.

హరి నెఱింగినవాడు అన్నియు నెఱింగినవాడే యగును. కావున ప్రతినిత్యమును తప్పక మనము ఏకాంతమున శ్రద్ధగలవారమై, ఏ యితర చింతలు లేక నిర్మల మనస్సుతో హరినామము స్తోత్రధ్యానములు సల్పుచుండిన

భక్తి వృద్ధియై హృదయమందు జ్ఞానశక్తి ఉదయమై అట్టి జ్ఞానశక్తిద్వారా అవిద్య సమూలముగా నాశన మగును. అప్పుడు అంతరాత్మయే గురువై బుద్ధిద్వారా రహస్యము లన్నియు తెలియజేయుచుండును. నామముచే హరియే పట్టు బడినప్పుడు హరియొక్క కల్యాణగుణములు, హరియొక్క తత్వరహస్యము లెట్లు తెలియకుండును? నామమే మన కన్నివిధముల దారి జూపును. హరినామము చీకటిలో దీపమువంటిది. మన మెవ్వరి సలహాను, సహాయమును కోర నవసరములేదు. నిరంతరము భగవధ్యానము వలన ప్రపంచ మంతయును మన దగును. మనము భగవంతుని వార మగుదుము. మన మెప్పుడును ఆనందసముద్రమున మునిగి యుందుము.

లోకమునందు "అయ్యో! నే జచ్చినా నావారి గతి యేమగునో?" యని చింతించుచుందురు. వివేకి యగు వాడు అట్టి విచారమును మానవలయును. ఎందుల కనగా, ఎవరిగతికి వారే కారణము. నిన్ను గాని, నీవారలను గాని రక్షించుభారము స్వామిదే. మనతండ్రి వారు వారు చేసిన పూర్వ జన్మముల కర్మములబట్టి వారు వారు పుట్టినప్పుడే వారికూడు వారికొంగున గట్టియున్నాడు. సర్వరక్షణ భార మును మన తండ్రిదే. ఎవ్వరిపైనను ఆ పెత్తనము మన తండ్రి పెట్టలేదు. కావున లేని పెత్తనమునకు మనమేల పూనుకొనవలయును?

మనకు భార్యాబిడ్డలు, బంధువులు మొదలగు వార లందరును ఋణానుబంధముచే వచ్చినవారు. వారి ఋణము తీర్చుటకు మన కలవిగాదు. ఋణము తీరినవెనుక నొక నిమిషమైన నుండువారు కారు. కావున మన కసాధ్య మయిన దానికి వగచి దుఃఖింప నేల? వారికై మనము చింతించుచు దుఃఖములతో నశించుట యేల? కనుక సంసార తాపత్రియములను సర్వమును మాని, భగవన్నామ మును ప్రీతి నిత్యమును స్తోత్ర ధ్యానములు చేయుటతప్ప వేరు పనిలేదు. ఏ వంశమునందు ఇట్టి జ్ఞానమూర్తి యగు భక్తుడు జన్మించుచున్నాడో వానివలన వానిపితరులు ఇరు వదియొక్క తరములవారు తరించుచున్నారని శాస్త్ర ప్రమా ణము కలదు. కావున, అట్టి పితరులకు నిశ్చయముగా సహాయముచేయు మార్గము మనలను మనము తరింపజేసి కొనుటయే గొప్ప మార్గము.

దైవకృప లేనిచో మనమే రక్షించుకొన గలమా? ఎవరితోనైనను మొరబెట్టిన ప్రయోజన ముండునా? వారు మనలను రక్షింపగలరా? కావున మనమేల మనుష్యసహా యము నపేక్షింపవలయును? భగవంతు డెప్పుడును మన మేలే కోరువాడుకాని మనల దుఃఖములముంచు రాక్షసుడు కాడు. మనకష్టము లన్నియును తుదకు సుఖములే అగును. అజ్ఞానులమయిన మనము హేతువు తెలియక మొదట దుఃఖింతుము. వ్యాధిపీడితుడైన పుత్రుడు చేదు మందు

తినుపించు తల్లిపై ఆగ్రహపడి దుఃఖించును. కాని చేదు మందువల్ల గలుగు మేలు తెలియజాలకపోయినట్లే మనస్థితి యును నున్నది. భగవానునియాజ్ఞ లేక ఒక జీవమైనను కరువజాలదు. ఆయన ఆజ్ఞలేనిది ఒక గడ్డిపోచ యైనను కదలజాలదు. మనము ఒక పోచమైనను యెత్తి పెట్ట జాలము.

మనము చేసిన కర్మముల ననుభవించు సమయము వచ్చినప్పుడు భగవంతుడు ఎవ్వనినైనా నెపముగా ఏర్పాటు చేయించుచుండును. తెలియని వారు దైవ సంకల్పముచే ఆయా కర్మఫలముల ననుభవించవలయు నని తెలియక పరులు జేసినారని దూషింతురు; భూషింతురు. ప్రాణులే ఇదంతయు చేయుచున్నచో భగవంతునితో మనకేమి పని గలదు? మన మేపాపము జేసిన నేమి భయము గలదు? కావున ఇతరులను దూషించరాదు. మనము భయము, సంతోషము వదలి, భగవంతుడు ఏ సమయమున నేది చేయించునో అది అంతయు శుభమని తలచవలెను. మనకు దుఃఖము గలిగినప్పుడు పాపకర్మములు సమసెనని సంతో షించవలయును. సుఖము గలిగినప్పుడు పుణ్యకర్మములు సమసెనని బుద్ధిమంతుడు తలంచవలయును.

కావున, యోగక్షేమముల విషయమై సమస్త భార మును భగవంతునిపై వేచి నిరంతరము భగవధ్యానమును జేయుటయే మనకర్తవ్యము. ఇట్లు భారమంతయును భగ

వంతునిపై వేసియుండుటవలన చేయదగినకార్యము లతడే చేయును. ఎన్నికష్టములు వచ్చినను భయపడకూడదు. బుద్ధిమంతుడు దేనిని విడిచినను భక్తిమాత్రము వదలగూడదు. సంసారమునం దుండినను ఏకారణముచేతనో భగవంతుడు మనల నీ సంసారమునం దుంచినాడు. దీనియందు నేర్వవలసిన పాఠములు నేర్వకయే బుద్ధిమంతుడు పై క్లాసు పాఠముల కాశపడుట తగునా! ఇట్లు సంసారమునం దుంచుట నా మేలుకై యుండవలయును. కానిచో ఈ దుఃఖములన్నియును తెప్పించి యుండడా? భగవత్సంకల్పమునకు విరోధముగా మన మేకార్యమును జేయరాదు. మన కట్టి యోగ్యత కలిగినప్పుడు భగవంతుడే మన కష్టములను తొలగించును. కావున మనము సంసారమునం దుండినను తామరాకుపై నీరువలె నంటియు నంటక ఉండవలయును.

భగవంతుడు తొలగించిన దానిని మరల మనము గ్రహింపరాదు. లభించినదానితో సంతుష్టుండై యుండవలెను. యోగక్షేమములభార మంతయును భగవంతునిపై వేసి నిశ్చింతుడై యుండవలయును. నిరంతరము ఆయన ధ్యానము చేయుచుండిన గీత 9 అ॥ 22 శ్లో॥ ప్రకారము తగునైన మార్గములయందు నడిపించును. మనుష్య రూపమున సహాయము చేయవలసిన సమయము వచ్చినప్పుడు తానే వచ్చును. అన్నికార్యములు తానే వహించును. కొన్ని సమయములలో తగువారితో ఏర్పాటు చేయించును. కావున

మనము చేయవలసిన కర్తవ్యమును మాత్రము శ్రద్ధతోను ప్రేమతోను చేయుచుండవలయును.

మనము తల్లిదండ్రులపై ఆధారపడినట్లు భగవంతునిపై ఆధారపడి యుండవలయును. తల్లివద్ద శిశువును, భర్తవద్ద భార్యయు, మిత్రునివద్ద మిత్రుడును అత్యంత ప్రేమతో హృదయ భావమును వెల్లడించులాగున మన ప్రాణనాథుడైన భగవంతుని అత్యంత ప్రేమతో ధ్యానించు చుండినచో కష్టసుఖము లన్నియును ఆయనయే వహించును. మనము యీ లోకమునకు వచ్చినప్పుడు ఏమియు తెచ్చినది లేదు. పోవునప్పుడు ఒక కౌపీనముకూడ మన వెంట రాదు. మనము యిప్పుడు సమస్తము "నావి, మావి" యనుకొనుచున్న వాటిని ఇంతవరకును, ఇక ముందును ఎందరు నావి, మావి యనుకొని యుండలేదు ? కావున ఈ ద్రవ్యము మొదలగు వస్తువులన్నియును ఇచ్చట ఎవ్వరిదియును కాదు. అంతయును భగవానుని సొత్తేయని దృఢముగ నమ్మవలయును.

వాస్తవముగ తన్నుజేరు నిమిత్తము, దేహధారణ పోషణనిమిత్తమై భగవంతుడు మనకు నొసంగిన వానిని మనవే యనుకొని మనకొరకే ఉపయోగించినచో చోరులమేకదా ? ఇంతకంటె చోరత్వ మేమి గలదు ? భగవంతుని అనుగ్రహమును పొందగోరువాడు ఈ శరీరమును, ఈ శరీరమునకు నొసంగిన సమస్తసంపదలను ఆయనకే

సమర్పించి, ఆయన ప్రీతికొరకే ఆయన కార్యములే ఆయన సేవయే చేయుచున్నాడని దృఢముగ నెంచవలయును. అహంకార మమకారములను సమూలముగ వదలవలెను. భగవంతుడు సర్వస్వతంత్రుడనియు, తాను ఆయన దాసుడనియు, బిడ్డడనియు, దృఢముగ భావించవలెను. ఆయన సేవ చేయుచున్నానని శ్రద్ధతో ప్రార్థనలు చేయుచుండవలయును. అతి దీనునయినను యపార కరుణ శక్తి వలన స్వామి తన్ను రక్షించునని దృఢముగ నమ్మవలయును.

ప్రార్థనలుగాని, ధ్యానముగాని, ప్రతినిత్యము మనము చేయవలసిన కర్తవ్యమని దృఢభావనతో చేయవలయును. కాని ఫలము కోరరాదు. ఏ కర్మము చేసినను నిష్కామ బుద్ధితో చేయవలయును. వాస్తవముగ అన్ని వేళలయందును రక్షించువాడు భగవంతుడు తప్ప యితరుడు లేడు. ధనముగాని, బంధుజాలముగాని ఎవ్వరును రక్షింపజాలరు. నాకింతకంటె రక్షకు లెవ్వరు? అను దృఢమైన విశ్వాసము గలిగి మనము చేయు కార్యము లన్నియు భగవదాజ్ఞలుగా శిరసా వహించి చేయుచుండవలయును. మనము యెంత విశ్వాసముతోను, ఎంత ప్రేమతోను ఆయనపై ఆధారపడి యుందుమో అంత యెక్కువగా మనహృదయము నిర్మలమగును. అప్పుడు ఆనందబాష్పములు పొర్లి వచ్చుచుండును. ఇది అంతయును భగవంతుని యాజ్ఞలేక గడ్డిపోచ

యైనను కదలజాలదని నమ్మి ఆయనపై ఆధారపడియుండ వలయును.

భగవంతుడు సమస్త భూతముల యందును సర్వ వ్యాపియై, ఆత్మస్వరూపుడై నివసించి యుండుటవలన నే జీవము నయినను హింసించినను, కీడెంచినను భగవంతు నికి కీడు జేసినవార మగుదుమని జ్ఞాపక ముంచుకొన వల యును. సమస్త ప్రాణికోటిని మనోవాక్కాయ కర్మము లచే నెప్పటికిని కీడెంచక అన్నిటిని తనవలెనే చూచుకొ నుచు అన్నిటికిని మేలు కోరుచుండవలయును. భగవంతుడు ఏయే సమయములయందు ఏయే విధముగ నడిపించినను అవి యన్నియు మన మేలుకొరకేయని భావించుచు అను భవించుచు సంతోషముతో తృప్తులమై యుండవలయును.

భక్తుడు నిశ్చలుడై చింతాభయములు లేక దారిద్ర్య ము వచ్చినకొలది "భగవంతునిచే నాకు గుణపాఠము నేర్వ వచ్చినదని" ఆనందముతో ననుభవించుచుండును. పులి ఎదు రుగ వచ్చినను అది భగవంతుని చిద్విలాసవేష మని తలం చునుగాని ఘోరమృగమని అత డెన్నటికి తెలియడు. భక్తుడు ప్రపంచమంతయును ఆత్మస్వరూపుడయిన భగవ త్స్వరూపమే నని ప్రేమించుచుండును. ఇట్లు జేసిన ప్రేమ వర్ధిల్లును. పరులకై స్వార్థము వదలినవాడే ప్రేమ రుచి

తెలిసినవాడు. అట్టి ప్రేమయందే ఆనందము గలదు. కావున తన యానందము నిమిత్తమై లోకమును ప్రేమించు చుండవలయును.

"లోక సేవయే భగవత్సేవ; లోక ప్రేమయే భగవత్ ప్రేమ" అని భావించవలయును. లోకోపకారమే ముఖ్య ప్రయోజనము. ఉదారబుద్ధి గలవారికి లోక మంతయును వారికుటుంబమే యగును. మనకు లోకమునందు శత్రువు లెవ రున్నారు? మన దుర్గుణతలు, మన అహంకార మమ కారములే మనకు శత్రువులు గాని, లోకమునందు మాన వులు కారు. ఇదియే స్తోత్ర ధ్యానములవలన గలుగు ఆత్మ శక్తి; అపారమయిన భక్తి ప్రేమ. ఇంతకంటె మానవు నకు మరేమి కావలయును? ఇందుకు వలయు శ్రద్ధ, భక్తి, జ్ఞానము, భూతదయ మనకు పరమేశ్వరుడు ఇచ్చు గాత!

ఇట్లు

స[redacted]సుఖాభిలాషి,

పండిత, వ[redacted] తిమ్మయ్య శ్రేష్ఠి.

శివ కేశవులకు భేదము లేదు

శ్లో॥ శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే
శివస్య హృదయం విష్ణుర్విష్ణోశ్చ హృదయం శివః॥ ౧
మద్భక్త శ్శంకరద్వేష మద్ద్వేషీ శంకరప్రియః
తావుభౌ నరకం యాతో యావశ్చంద్ర దివాకరమ్॥ ౨
నారాయణ శ్శివో విష్ణు శ్శంకరః పురుషోత్తమః
ఏతా దృజ్ఞ్యై మభిర్బ్రహ్మం పరంప్రోక్తం సనాతనమ్॥
హరం హరిం విధాతారం యః పశ్యే దేకరూపిణో
సయాతి పరమానందం సయోబ్రహ్మా చోచ్యతే ॥ ४
యతస్సర్వం సముత్పన్నం నిర్గుణా త్పరమాత్మనః
తదేవ శివసంజ్ఞం హి । వేదవేదాంతనో విదుః ॥ ౫
యోవిష్ణుస్స స్వయంబ్రహ్మా యోబ్రహ్మాసౌ మహేశ్వరః
వేదత్రయేచ యజ్ఞేస్మిన్ పండితే ష్వేషనిశ్చయః॥ ౬
హరిశంకరయోర్మధ్యే బ్రహ్మణశ్చాపియో నరః
భేదకృన్నరకం భుంక్తే యావదా చంద్రతారకమ్॥ ౭
యోమాం గురుం పాశుపతం వ్రతం ద్వేష్టి నరాధిప
విష్ణుం వాసన ముచ్యతే జన్మకోటి శతైరపి॥ ॥౮॥

తెలిసినవాడు. అట్టి ప్రేమయందే ఆనందము గలదు. కావున తన యానందము నిమిత్తమై లోకమును ప్రేమించు చుండవలయును.

"లోకసేవయే భగవత్సేవ; లోకప్రేమయే భగవత్ ప్రేమ" అని భావించవలయును. లోకోపకారమే ముఖ్య ప్రయోజనము. ఉదారబుద్ధి గలవారికి లోక మంతయును వారికుటుంబమే యగును. మనకు లోకమునందు శత్రువు లెవ రున్నారు? మన దుర్గుణతలు, మన అహంకార మమ కారములే మనకు శత్రువులు గాని, లోకమునందు మాన వులు కారు. ఇదియే స్తోత్ర ధ్యానములవలన గలుగు ఆత్మ శక్తి; అపారమయిన భక్తి ప్రేమ. ఇంతకంటె మానవు నకు మరేమి కావలయును? ఇందుకు వలయు శ్రద్ధ, భక్తి, జ్ఞానము, భూతదయ మనకు పరమేశ్వరుడు ఇచ్చు గాత!

ఇట్లు

సర్వజన సుఖాభిలాషి,

పండిత, మాకం తిమ్మయ్యశ్రేష్ఠి.

శివ కేశవులకు భేదము లేదు

శ్లో॥ శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే
శివస్య హృదయం విష్ణుర్విష్ణోశ్చ హృదయం శివః॥ ౧
మద్భక్త శ్శంకరద్వేష మద్ద్వేషీ శంకరప్రియః
తావుభౌ నరకం యాతో యావశ్చంద్ర దివాకరమ్॥ ౨
నారాయణ శ్శివో విష్ణు శ్శంకరః పురుషోత్తమః
ఏతా దృజ్ఞ్నా మభిర్బ్రహ్మ పరంప్రోక్తం సనాతనమ్॥
హరం హరిం విధాతారం యః పశ్యే దేకరూపిణి
సయాతి పరమానందం సయోబ్రహ్మా చోచ్యతే ॥ ౪
యతస్సర్వం సముత్పన్నం నిర్గుణా త్పరమాత్మనః
తదేవ శివసంజ్ఞం హి । వేదవేదాంతనో విదుః ॥ ౫
యోవిష్ణుస్స స్వయంబ్రహ్మ యోబ్రహ్మసౌ మహేశ్వరః
వేదత్రయేచ యజ్ఞేస్మిన్ పండితే ష్వేషనిశ్చయః॥ ౬
హరిశంకరయోర్మధ్యే బ్రహ్మణశ్చాపియో నరః
భేదకృన్నరకం భుంక్తే యావదా చంద్రతారకమ్॥ ౭
యోమాం గురుం పాశుపతం వ్రతం ద్వేష్టి నరాధిప
విష్ణుం వాసన ముచ్యతే జన్మకోటి శతైరపి॥ ॥౮॥

ఓమ్

శ్రీకృష్ణపరమాత్మనే నమః

స్వస్వరూపసంధానము

ప్రాతఃకాలప్రార్థన.

———:O:———

(శాంతముతో ఓం, ఓం, ఓం అని ముమ్మారు ధ్యానించవలెను.)

దినచర్య



ఓమ్ ఓమ్ ఓంకారరూపం । త్ర్యహమితి చ పరం । యత్స్వ
రూపం తుకీయం । త్రైగుణ్యాతీత నీలం । కలయతి
మనశ్తైజ సిందూరమూర్తిమ్ । యోగీంద్రా బ్రహ్మ

రంధ్రే, సకల గుణమయం। శ్రీహరేంద్రేణ సంగమ్॥
గం గం గం గం గణేశం।గజముఖ మభితో వ్యాపకం
చింతయంతి ॥

తా॥ ప్రణవస్వరూపుడును, త్రిగుణాత్మక మగు ప్రకృతికి అతీతమైనవాడును, తురీయరూపుడును, మనస్సును ప్రకాశింపజేయు వాడును, తేజోరూపుడును, సింధూరకాంతి గలవాడును, సకల కల్యాణ గుణమయుడును, గజముఖుడును, సర్వవ్యాపియు నగు విఘ్నేశ్వరుని యోగులు బ్రహ్మరంధ్రమున పరబ్రహ్మైక్యము కొరకై ధ్యానించుచున్నారో, అట్టి పరబ్రహ్మమును ధ్యానించు చున్నాను.

గాయత్రీ ధ్యానము

ఓం భూర్భువస్వః। ఓం తత్సవితుర్వరేణ్యం, భర్గో దేవస్య
ధీమహి । ధీయోయోనః । ప్రచోదయాత్ ॥
ఓం హంస హంసాయ విద్మహే। పరమ హంసాయ।
ధీమహి, తన్నోహంస । ప్రచోదయాత్॥
ఓం తద్బ్రహ్మ, ఓం తద్వాయుః, ఓం తదాత్మా, ఓం త
త్సత్యం, ఓం త త్సర్వం, ఓం తత్పురోన్నమః॥
అంతశ్చరతి భూతేషు గుహాయాం, విశ్వమూర్తిషు త్వం
యజ్ఞస్త్వం, వషట్కారస్త్వం । ఇంద్రస్త్వం, రుద్రస్త్వం,
విష్ణుస్త్వం, బ్రహ్మత్త్వం ప్రజాపతిః । త్వం తదాప ఆపో
జ్యోతీ, రసోఽమృతం, బ్రహ్మ భూర్భువస్సువరోమ్॥

గాయత్రీ తత్వ రహస్యము

తా॥ "భర్గ" (తేజస్సు) అనగా, సమస్త భూతములను, సృష్టించు కర్తయగు, ఆత్మస్వరూపుడగు పరమాత్మను ధ్యానించు చున్నాము అని అర్థము.

"భర్గ" అనగా, మన హృదయ కమలమునందు దేదీ ప్యమానమై ప్రకాశించుచు, బుద్ధిరూపుడై, ధర్మ, అర్థ, కామ, మోక్షము లను నాల్గు విధములు ప్రేరేపణ జేయు "దాతు" అని అర్థము, మరియును,

"భర్గ" అనగా, దేదీప్యమాన ప్రకాశ స్వరూపము. ప్రళయ కాలమందు కాలాగ్ని స్వరూపముతో, సర్వజగత్తును భస్మము జేయు చున్నది. కావున ఈ తేజస్సు "భర్గ" యని చెప్పబడును. మరి యొక అర్థము గమనించుడు.

భ, ర, గ, అనగా, "భ" సమస్త వస్తువులయందును రాగాది గుణములను ఉత్పత్తి గలుగజేయుచున్నది. "ర" అనగా, గమనము గలిగించుటకు కారణమై యున్నది. "గ" అనగా ఉపయుక్త- మూడు పదములు చేరి, సమస్త లక్షణములతో, జ్ఞాత" యగుచున్నది. కావున "భర్గ" అను శబ్దమును, సర్వాత్మక స్వరూపమని తెలియవలయును.

"సవితుః" అనగా, సమస్త మండలములకు అంతరాత్మయై, ఆదిత్య దేవతా స్వరూపమైన పరమ పురుషుడని అర్థము.

"ఓం" కారమునకు, ప్రణవమనియు, నాదమనియు అనగా (శబ్దబ్రహ్మమనియు) చెప్పబడును. అ, ఉ, మ, ఈ మూడు అక్షర ములు చేరి, "ఓం" కారము సృష్టి అయినది. ఓం అను శబ్దమునకు

సృష్టి, స్థితి, లయమనియు, బ్రహ్మ, విష్ణు, రుద్ర, త్రిమూర్తి స్వరూప మైన పరబ్రహ్మ మనియు చెప్పబడును.

"తత్" అనగా, సూర్యమండలమందు, ఆదిత్య దేవతాస్వరూపుడై, సమస్తమును ప్రకాశింప జేయుచు పరమ పురుష స్వరూపుడై సూర్యుడెట్లు ప్రకాశించు చున్నాడో, ఆ ప్రకారము, హృదయకమల మునందు ఆత్మ, జీవాత్మ స్వరూపుడై ప్రకాశించుచున్నాడు. అని అభేదబుద్ధితో, "దేవస్య" క్రీడావినోదము గలవాడు, "సవితుః" సర్వ భూతములను, ప్రకాశింపజేయు సూర్యుడు "భూర్భువస్సువః" స్వర్గ, మర్త్య పాతాళములకు, త్రిభువన మూర్తి "వరేణ్యం" జనన, మరణ భయములను తొలగించు ఉపాసనామూర్తి, యనియు,

"తత్ భర్గః" భర్గ, అను పరబ్రహ్మ స్వరూపముగల, ఏ స్వయం జ్యోతి గలవో, దానిని, మనము— "ధీమహి" ధ్యానించుచున్నాము. "యో" భర్గ, అను సర్వాంతర్యామి జ్యోతి స్వరూపుడైన పరమేశ్వరుడు "నః సంసార దుఃఖముల ననుభవించుచున్న జీవునియొక్క "ధియః" మనోబుద్ధులను, "ప్రచోదయాత్" ధర్మ, అర్థ, కామ, మోక్షములను నాలుగువిధములు సదా అనుగ్రహించువాడని గ్రహించ వలయును.

గాయత్రికి గోత్రము, సాంఖ్యాయన, యను నామము చెప్ప బడు చున్నది. 32 అక్షరములతో గూడియున్నది. నాలుగు పాద ములుగలది. అంత్య పాదము తురీయము. అంతర్యామియై ఆత్మ స్వరూపమైన, సూక్ష్మ ప్రకృతి. మూడు పాదములతోను, ఇరువది నాలుగు అక్షరములతోను గూడినది స్థూలప్రకృతి యనియు, మాయా యనియు చెప్పబడును.

ఇట్టి మహోత్కృష్టమై అనంత రూపములతో సర్వశక్తి స్వరూపమై, సమస్తమునందును, ఆత్మ స్వరూపమై, వ్యాపించియుండు, గాయత్రి తత్వరహస్యమును, ధానించు మార్గమును ఎవరు, సద్గురు మూలముగా తెలిసికొని గీత 14 అ॥ 39 శ్లో॥ న చెప్పినప్రకారము ప్రతినిత్యమును ధ్యానించుచున్నారో, అనుష్ఠించుచున్నారో, గీత 9 అ. 22 శ్లో॥ న చెప్పినప్రకారము అనన్య చింతతో ధ్యానించుచున్నారో, అట్టివారు, గీత, 18 అ. 71, 72 శ్లోకముల చెప్పబడినప్రకారము సమస్త పాపములనుండి విడువబడిన వారై, శుద్ధాత్మస్వరూపమును బొందుచున్నారు. ఇందు కెంత మాత్రమును సంశయము లేదని శ్రీకృష్ణ భగవానుడుపదేశించి యున్నాడు.

శ్లో॥ హృదయకమలమధ్యే, సూర్యబింబాసనస్థం
నిఖిలభువనబీజం, సృష్టిసంహారహేతుం
నిరతిశయ సుఖాత్మా, జ్యోతిషాహం స్వరూపం
పరమపుర నివాసం, చింతయే దాత్మమూర్తిం॥

హరిః ఓమ్.



శ్రీ సద్గురు ధ్యానము

ఓం ఈశానస్సర్వవిద్యానా, మీశ్వర స్సర్వ భూతానాం ।
బ్రహ్మాధిపతి బ్రహ్మణోఽధి, పతి బ్రహ్మా శివోమే
అస్తు సదాశివోమ్॥ ॥౧॥

యం బ్రహ్మా వరుణేంద్ర రుద్ర మరుతః, స్తున్వంతిదివ్యైః
స్తవై ర్వేదైః, సాంగ పదక్రమోపనిషదైః గాయంతి
యం సామగాః॥ ॥౨॥

ధ్యానావస్థిత తద్గతేన మనసా, పశ్యంతి యం యోగినో ।
యస్యాంతం నవిదుః, సురాసుర గణా దేవాయ తస్మై
నమః॥ ॥౩॥

జగద్గురో నమస్తుభ్యం, శివాయ శివదాయ చ । యోగీంద్రా
ణాంచ యోగీంద్ర, గురుణాం గురవే నమః ॥౪॥

గురుర్బ్రహ్మా గురుర్విష్ణు, ర్గురు ర్దేవో మహేశ్వరః । గురు
ర్దేవ పరంబ్రహ్మా, తస్మై శ్రీ గురవే నమః॥ ॥౫॥

బ్రహ్మానందం పరమసుఖదం, కేవలం జ్ఞానమూర్తిమ్ ।
ద్వంద్వాతీతం గగనసదృశం, తత్వ మస్యాది లక్ష్యమ్॥
ఏకం నిత్యం విమల మచలం, సర్వధీ సాక్షిభూతం
భావాతీతం త్రిగుణరహితం, సద్గురుం తం నమామి॥౬॥

వందే గురుణాం చరణారవిందే । సందర్శిత స్వాత్మసుఖా
వబోధే । జనస్య యే జాంగలి కాయమానే । సంసార
హాలాహల మోహశాంత్యై ॥౭॥

సచ్చిదానందరూపాయ, వ్యాపినే పరమాత్మనే ।
నమశ్శ్రీ గురునాథాయ, ప్రకాశానంద మూర్తయే ॥౯॥
సత్యానందస్వరూపాయ, బోధైక సుఖకారిణే ।
నమో వేదాంత వేద్యాయ, గురవే బుద్ధి సాక్షిణే ॥౧౦॥
యేన జేదయతాహీదం, చిత్తం చేతయతే నరః ।
జాగ్రిత్స్వప్న సుషుప్త్యాది. తస్మై శ్రీ గురవే నమః॥
చైతన్యం శాశ్వతం శాంతం, వ్యోమాతీతం నిరంజనం ।
నాదబిందుకళాతీతం, తస్మై శ్రీ గురవే నమః ॥౧౨॥
అఖండ మండలాకారం, వ్యాప్తం యేన చరాచరమ్
తత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః॥౧౩॥
స్థావరంజంగమం వ్యాప్తం, యత్కించిత్ సచరాచరం ।
త్వంపదం దర్శితం యేన, తస్మై శ్రీగురవే నమః॥
చిన్మయం వ్యాపితం సర్వం, త్రైలోక్యం సచరాచరం ।
అసిత్వం దర్శితం యేన, తస్మై శ్రీ గురవేనమః॥౧౫॥
మన్నాథ శ్రీజగన్నాథో, మద్గురు శ్రీజగద్గురుః। స్వాత్మైవ
సర్వభూతాత్మా, తస్మై శ్రీ గురవే నమః ॥౧౬॥
అజ్ఞాన తిమి రాంధస్య, జ్ఞానాంజన శలాకయా । చక్షురున్మీ
లితం యేన తస్మై శ్రీ గురవే నమః ॥౧౭॥
ఆ బ్రహ్మస్తంభ పర్యంతం, పరమాత్మ స్వరూపకం ।
స్థావరం జంగమం చైవ, ప్రణమామి జగన్మయమ్॥
అనన్యాశ్చింతయంతో యే, సులభం పరమం సుఖమ్ ।
తస్మాత్సర్వ ప్రియత్నేన, గురోరారాధన కురు ॥౧౯॥

అచింత్యా వ్యక్తరూపాయ, నిర్గుణాయ గుణాత్మనే
సమస్త జగదాధారమూర్తయే, బ్రహ్మణే నమః ॥౨౦॥

ఆనందమానందకరం ప్రసన్నం । జ్ఞాన స్వరూపం నిజబోధ యుక్తం । యోగీంద్రమీడ్యం । భవరోగ వైద్యం, శ్రీ మద్గురుం నిత్య మహం నమామి ॥౨౧॥

గుకారశ్చ గుణాతీతో, రూపాతీతో రు కారకః ।
గుణరూప విహీనత్వా, ద్గురు రిత్యభిధీయతే ॥౨౨॥

గురురాత్మా గురుర్జ్ఞానం, గురుర్మేధా గురుర్గతిః ।
గురోః పరతరం నాస్తి సత్యం, బంధవిముక్తయే ॥౨౩॥

ధ్యానమూలం గురుర్మూర్తిః । పూజామూలం గురోఃపదం।
మంత్రమూలం గురోర్వాక్యం । ముక్తిమూలం గురోః కృపా॥ ॥౨౪॥

శ్రీమత్పరం బ్రహ్మ గురుం స్మరామి । శ్రీమత్పరంబ్రహ్మ గురుం వదామి । శ్రీమత్పరం బ్రహ్మగురుం నమామి శ్రీమత్పరం బ్రహ్మ గురుం భజామి ॥౨౫॥

గురుస్తోత్ర మిదం పుణ్యం, త్రికాలం యఃపఠేన్నరః ।
ఆత్మసిద్ధి మవాప్నోతి, నతు భూయోభిజాయతే ॥౨౬॥

యస్య ప్రసాదా దహమేవ సర్వం । మయ్యేవ సర్వం పరికల్పితం చ । ఇత్థం విజానామి సదాత్మ రూపం । తస్యాంఘ్రిపద్మం ప్రణతోస్మి నిత్యం ॥౨౭॥

హ రిః ఓ మ్.

శాంతి స్తోత్రము

ఓమ్ వాఙ్మే మనసి ప్రతిష్ఠితా, మనో మే వాచి ప్రతిష్ఠితమ్ ఆవిరావీర్మ ఏధి। వేదస్యమ ఆణీస్థః। శ్రుతం మే మా ప్రహాసీర, నేనాధీ తేనాహో, రాత్రాన్సంధధామి। ఋతం వదిష్యామి। సత్యం వదిష్యామి।తన్మామవతు।తద్వక్తార మవతు।అవతుమామ్ మవతు వక్తారం ॥

ఓం శ్శాంతి శ్శాంతి శ్శాంతిః

హ రి ః ఓ మ్.

తాత్పర్యము:— నా వాక్కు నిరంతరము మనస్సునందు ప్రతిష్ఠితమగుగాక! నా మనస్సు వాక్కునందు నెలకొని యుండునుగాక! [వాక్కును మనస్సును పరస్పర సహాయముగా నుండుగాక! యని ప్రార్థన] ఓ జ్యోతి స్వరూపమగు పరమాత్మా! నా అజ్ఞానమును పోగొట్టి నాకు ప్రకాశము కలుగునట్లనుగ్రహింపుము. ఓ మనోవాక్కులారా! నాకు దినము సుధారింపబడు [అధ్యయనము చేయబడిన గ్రంథమందు] యథార్థ వస్తువునే [పరమాత్మనే] అనుసరించెదనుగాక! సత్యమునే వచింతునుగాక! మీద చెప్పిన పరమాత్మ శిష్యుడనగు నన్నును, బోధకులగు ఆచార్యులను రక్షించుగాక!

ఓమ్ శం నో మిత్రః। శం వరుణః। శం నో భవత్వర్యమా। శం న ఇంద్రో బృహస్పతిః। శం నో విష్ణురురుక్రమః। నమో బ్రహ్మణే। నమస్తేవాయో। త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాఽసి। త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి॥

ఋతం వదిష్యామి । సత్యం వదిష్యామి । తన్మామ వతు ।
తద్వక్తార మవతు । అవతు మామ్ । అవతు వక్తారం।
ఓం శాంతిః శాంతిః శాంతిః.
హ రిః ఓ మ్.

తా॥ సూర్యుడు మాకు సుఖమును కలుగజేయుగాక! వరుణుడు మాకు సౌఖ్యము నొసంగుగాక! అట్లనే ర్యముడు, ఇంద్రుడు, బృహస్పతి, విశాలరూపుడగు విష్ణువు మాకు సుఖమును కలుగజేయుదురుగాక! బ్రహ్మస్వరూపమైన వాయువునకు నమస్కారము. ఓ వాయువా! నీవే ప్రత్యక్షమైన బ్రహ్మస్వరూపముగా చెప్పగలను. నిన్ను ఋతుస్వరూపముగను చెప్పగలను. [శాస్త్రమును, కర్తవ్యమును అతిక్రమింప బడకుండ బుద్ధియందు స్థిరముగ అర్థము ఋతు వనబడును.] సత్య స్వరూపముగను వచింపగలను. ఆ బ్రహ్మము నన్ను రక్షించునుగాక! ఆచార్యుని రక్షించునుగాక! ప్రణవస్వరూపమును గో పరబ్రహ్మమా! ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవిక తాపములు శమన మగునుగాక !

ఓమ్ పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణ ముదచ్యతే ।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవాఽవ శిష్యతే ॥ ౩ ॥
ఓమ్ శాంతిః శాంతిః శాంతిః
హ రిః ఓ మ్.

తా॥ అపరోక్షముగ నున్న బ్రహ్మము పూర్ణము. ప్రత్యక్షముగా నున్న జీవాత్మయును పూర్ణమే. పూర్ణమునుండి (పూర్ణముగ నున్నదని యూ ంపబడిన జగత్తునుండి) పరిపూర్ణమైన బ్రహ్మము అభివ్యక్తము

శాంతి స్తోత్రము

ఓమ్ వాఙ్మే మనసి ప్రతిష్ఠితా, మనో మే వాచి ప్రతిష్ఠితమ్ ఆవిరావీర్మ ఏధి । వేదస్యమ ఆణీస్థః । శ్రుతం మే మా ప్రహాసీర, నేనాధి తేనాహో, రాత్రాన్సంధధామి। ఋతం వదిష్యామి । సత్యం వదిష్యామి।తన్మామవతు।తద్వక్తార మవతు।అవతుమామ్ మవతు వక్తారం ॥

ఓం శ్శాంతి శ్శాంతి శ్శాంతిః
హ రిః ఓ మ్.

తాత్పర్యము:— [illegible] స్థితమగుగాక ! నా మనస్సు [illegible] గాక ! [వాక్కునకు మనస్సునకు [illegible] గాక ! యని ప్రార్థన] [illegible] మనసు [illegible] మనోవాక్కులారా ! [illegible] | [illegible] చేయబడిన గ్రంథమంతయు] [illegible] | [illegible] | [illegible] రించెదనుగాక ! సత్యమునే వచింతునుగాక ! [illegible] శిష్యుడనగు నన్నును, బోధకుని [illegible] రక్షించుగాక !

ఓమ్ శం నో మిత్రః । శం వరుణః । శం నో భవత్వర్యమా । శం న ఇంద్రో బృహస్పతిః । శం నో విష్ణురురుక్రమః । నమో బ్రహ్మణే । నమస్తేవాయో । త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి । త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి॥

ఋతం వదిష్యామి । సత్యం వదిష్యామి । తన్మామ వతు ।
తద్వక్తార మవతు । అవతు మామ్ । అవతు వక్తారం।
ఓం శాంతిః శాంతిః శాంతిః.
హ రిః ఓ మ్.

తా॥ సూర్యుడు మాకు సుఖమును కలుగజేయుగాక! వరుణుడు మాకు సౌఖ్యమును నొసంగుగాక! అట్లనే ర్యముడు, ఇంద్రుడు, బృహస్పతి, విశాలరూపుడగు విష్ణువు మాకు సుఖమును కలుగజేయుదురుగాక! బ్రహ్మస్వరూపమైన వాయువునకు నమస్కారము. ఓ వాయువా! నీవే ప్రత్యక్షమైన బ్రహ్మస్వరూపముగా చెప్పగలను. నిన్ను ఋతస్వరూపముగను చెప్పగలను. [శాస్త్రమును, కర్తవ్యమును అతిక్రమింప బడకుండ బుద్ధియందు స్థిరమగు అర్థము ఋతు పనబడును.] సత్య స్వరూపముగను వచింపగలను. ఆ బ్రహ్మము నన్ను రక్షించునుగాక! ఆచార్యుని రక్షించునుగాక! ప్రణవస్వరూపమగు నో పరబ్రహ్మమా! ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవిక తాపములు శమన మగునుగాక!

ఓమ్ పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణ ముదచ్యతే ।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవాఽవ శిష్యతే ॥౩॥
ఓమ్ శాంతిః శాంతిః శాంతిః
హ రిః ఓ మ్.

తా॥ అగోచరముగ నున్న బ్రహ్మము పూర్ణము. ప్రత్యక్షముగా నున్న బ్రహ్మాండము పూర్ణమే. పూర్ణము నుండి (పూర్ణముగ నున్నదని యూహింపబడిన జగత్తు గండె) పరిపూర్ణమైన బ్రహ్మము అగుచున్నది

నున్నది. ఆ పూర్ణవస్తువు (బ్రహ్మము) [illegible] పూర్ణమును గ్రహించిన పూర్ణము (అంతర్యామి [illegible]) బ్రహ్మమే) శేషించుచున్నది.

ఓమ్, సహనావవతు, సహనౌ భునక్తు, సహ వీర్యం కరవావహై । తేజస్వినావధీతమస్తు । మా విద్విషావహై ॥
ఓం శాంతిః శాంతిః శాంతిః । హరిః ఓం.

తా॥ [illegible] రక్షించుగాక! [illegible] గాక! [illegible] మా [illegible] ! [illegible] చార్యులను [illegible] !

అహంబ్రహ్మాస్మి మంత్రోయం, జన్మపాప వినాశయేత్ ।
అహంబ్రహ్మాస్మి మంత్రోయం, భేదబుద్ధిం వినాశయేత్ ॥
అహంబ్రహ్మాస్మి మంత్రోయం, జ్ఞానానందం ప్రయచ్ఛతి ।
అహంబ్రహ్మాస్మి మంత్రోయం, అహంవృత్తింవినాశయేత్ ॥
అహంబ్రహ్మాస్మి మంత్రోయం, క్రోధ శక్తిం వినాశయేత్ ।
అహంబ్రహ్మాస్మి మంత్రోయం, ఆత్మానందం ప్రయచ్ఛతి ।
అహంబ్రహ్మాస్మి మంత్రోయం, కోటిదోషం వినాశయేత్ ॥
సప్తకోటి మహామంత్రాన్, జన్మకోటి శతప్రదాన్ ।
సర్వమంత్రాన్ పరిత్యజ్య, ఏతన్మంత్రం సమభ్యసేత్ ॥

హరిః ఓం.

అపరోక్ష స్వరూపము

(అపరోక్షానందం)

ఓం మిత్యేకాక్షరం బ్రహ్మ, సర్వ మిదం బ్రహ్మతత్ ।
బ్రహ్మైవాహ మస్మి, ఓం తత్సత్.

ఓం నిత్యం శుద్ధం బుద్ధం, ముక్తం సత్యం శాంతం ।
సూక్ష్మం సాక్షిం పరం పూర్ణం । ఇత్యాని వాచ్యముని
ర్వాచ్య శివోహం శివోహం ॥

ఓం ఏకమేవా ద్వయంబ్రహ్మం, సచ్చిదానంద రూపం
శివోహం ॥

ఓం అహం బ్రహ్మైవ సర్వం । సర్వం ఖల్విదం బ్రహ్మ
నేహానానాస్తి కించ నః॥

ఓం తచ్ఛాంత మచల, మద్వయానంద చిద్ఘన ఏవాస్మి ॥
ఓం అహం హి సర్వం । న చ కించి దన్యం ॥

ఓం సత్యం జ్ఞాన మనంతం, కేవలం సచ్చిదానందం ।
బ్రహ్మైవాహం న సంశయః॥

ఓం యద్ శ్రోత్రస్య శ్రోత్రం, మనసో మనోయద్వా ।
చోహవాచం ప్రాణస్య ప్రాణః, చక్షుషశ్చక్షుః తత్
బ్రహ్మైవాహ మస్మి॥

ఓం జాగ్రత్స్వప్న సుషుప్త్యాది, ప్రపంచం యత్ప్రకాశతే,
తత్బ్రహ్మైవాహం, నిర్గుణం సత్యచిద్ఘనం॥

ఓం సర్వం బ్రహ్మైవ కేవలం, నక్షరం నజనం క్వచిత్।
ఓం అహమేవాహమేవాస్మి, భూమాకార స్వరూపవాన్॥
ఓం నాదాంతజ్యోతి రేవాహం, చిన్మాత్రం కేవలం చాహం।
ఓం అహమేవ పరంబ్రహ్మ, అనాత్మా సర్వంసదాస చ॥
ఓం బ్రహ్మైవ మాత్రమిదం, సర్వం తదేవాహం నాన్యోస్మి
ఓం అహమేకో దేవ స్సర్వభూతేషు, గూఢ స్సర్వవ్యాపి
సర్వభూతాంతరాత్మా॥
ఓం అహం నిత్యానందమయం, బ్రహ్మకేవలం సర్వతా
స్వయం॥
ఓం అహం బ్రహ్మమృతం పురుతశ్చాహం । పశ్చాదహం
దక్షిణతశ్చోత్తరేణ॥
ఓం అధశ్చోర్ధ్వంచ ప్రసృతం । బ్రహ్మైవాహం విశ్వ
మిదం వరిష్ఠం॥
ఓం అహం బ్రహ్మాస్మి అహం బ్రహ్మాస్మి, అహంబ్రహ్మేతి
నిశ్చయః॥
ఓం నేతి నేతీతి శేషితం, యత్పరం పదం । తదద్వయ
మఖండ మనాద్యనంతోహం॥
ఓం పూర్ణమిదః పూర్ణమిద మహామాత్మా । నిరాకార సర్వ
వ్యాపీ స్వభావతః॥

హరిః ఓమ్.

సర్వేంద్రియ శుద్ధి

ఓం ప్రాణాపాన,వ్యానోదాన,సమానా మే।శుద్ధ్యంతాం, జ్యోతి రహం, విరజా విపాప్మా, భూయాసం స్వాహా॥

ఓం పృధివ్యప్తేజో, వాయ్వాకాశా మే । శుద్ధ్యంతాం,జ్యోతిర హం, విరజా విపాప్మా । భూయాసం స్వాహా॥

ఓం శబ్దస్పర్శరూపరసగంధా మే।శుద్ధ్యంతాం, జ్యోతిరహం, విరజా విపాప్మా, భూయాసం స్వాహా॥

ఓం మనోవాక్కాయ కర్మాణి మే।శుద్ధ్యంతాం, జ్యోతిరహం, విరజా విపాప్మా, భూయాసం స్వాహా॥

ఓం అన్నమయ ప్రాణమయ, మనోమయ విజ్ఞానమయ। ఆనందమయా మే, శుద్ధ్యంతాం, జ్యోతిరహం, విరజా విపాప్మా, భూయాసం స్వాహా॥

ఓం ఆత్మా మే, శుద్ధ్యంతాం, జ్యోతిరహం, విరజా విపాప్మా, భూయాసం స్వాహా॥

ఓం అంతరాత్మా మే, శుద్ధ్యంతాం, జ్యోతిరహం, విరజా విపాప్మా, భూయాసం స్వాహా॥

ఓం పరమాత్మా మే,శుద్ధ్యంతాం,జ్యోతిరహం, విరజావిపాప్మా భూయాసం స్వాహా॥

ఓం భూః ఓం భువః । ఓగ్ం సువః । ఓం మహః । ఓం జనః । ఓం తపః। ఓగ్ం సత్యం । ఓం తత్సవితుర్వరే ణ్యం । భర్గో దేవస్య ధీమహి । ధియో యోనః ప్రచోద

యాత్ । ఓ మాపోజ్యోతీ రసోఽమృతం, బ్రహ్మ భూ
ర్భువస్సువరోమ్॥

తా॥ నా యందుండు ప్రాణ అపాన వ్యాన ఉదాన సమానములు (పంచప్రాణములు), పృథివ్యాది పంచభూతములును, శబ్దాది పంచ తన్మాత్రలు పరిశుద్ధము లగుగాక! నాయొక్క మనోవాక్కాయకర్మములు, అన్నమయాది పంచకోశములు పరిశుద్ధము లగుగాక! నాయొక్క వాక్యములలో ఆత్మ, అంతరాత్మ, పరమాత్మ అను శబ్దములలో ఆత్మశబ్దము అన్నమయ, ప్రాణమయ, మనోమయ, కోశాభిమానియగు భూతాత్మ అనియు, అంతరాత్మ విజ్ఞానమయ కోశాభిమానియగు జీవాత్మ అనియు, పరమాత్మ ప్రత్యగాత్మ యనియు భావింపవలయును. కాన నేను జ్యోతిస్స్వరూపుడను, నేను నిర్మలుడను, పాపరహితుడను అగుదునుగాక యని భావించుటచే ఆ పరమాత్మ విషయమై నా భావము పరిశుద్ధమగునని యర్థము.

ఓం అర్ధ్రిం జ్వలతి, జ్యోతిరహమస్మి। జ్యోతిర్జ్వలతి, బ్రహ్మ
అహమస్మి । యోఽహమస్మి। బ్రహ్మ అహమస్మి । అహ
మస్మి బ్రహ్మ అహ మస్మి। అహ మేవాహం । మాంజు
హోమి స్వాహా॥

(సర్వులు పూర్వమువలెనే ధ్యానింపవలయును.)

తా॥ మూలజ్యోతి ఈశ్వరుని చిహ్నముగను, దానిలోనుండి వెలిగింపిన చిన్నజ్యోతిని జీవుని చిహ్నముగను భావించి, చిన్నజ్యోతిని మూలజ్యోతితో చేర్చినప్పుడు జీవాత్మ పరమాత్మలో ఐక్యమును పొందినట్లు సర్వులు భావింప వలయును.

పురుషసూక్తము

ఓం సహస్రశీర్షా పురుషః । సహస్రాక్ష స్సహస్రపాత్,
స భూమిం, విశ్వతోవృత్వా । అత్యతిష్ఠ ద్దశాంగులం ॥

పురుష ఏవేదం సర్వం । యద్భూతం యచ్చ భవ్యం ।
ఉతామృతత్వస్యేశానః । యదన్నేనాతి రోహతి॥
ఏతావానస్య మహిమా । అతో జ్యాయాంశ్చ పురుషః ।
పాదోఽస్య విశ్వాభూతాని త్రిపాదస్యామృతం దివి॥
ఓం తద్విష్ణోః, పరమం పదం, సదా పశ్యంతి సూరయః।
దివీవ చక్షురాతతం । తద్విప్రాసో విపన్యవో ।
జాగృవాంస స్సమింధతే । విష్ణోర్యత్పరమం పదం॥
ఓం నమస్తే, అస్తు భగవన్, విశ్వేశ్వరాయ, మహాదేవాయ,
త్ర్యంబకాయ, త్రిపురాంతకాయ, త్రికాగ్ని కాలాయ,
కాలాగ్నిరుద్రాయ, నీలకంఠాయ, మృత్యుంజయాయ ।
సర్వేశ్వరాయ, సదాశివాయ, శ్రీమన్మహాదేవాయ నమః॥

హరిః ఓమ్ !

తా॥ ఈ మంత్రముతో వేయి శిరస్సులు, వేయికన్నులు, వేయి పాదములు గల పురుషుడును సర్వ భూతాత్మకుడును, విశ్వాతీతుడును అను పురుషుని సర్వులు ధ్యానించినట్లును 22 వ మంత్రముతో శ్రీ మహావిష్ణువు యొక్క మహిమాన్వితపదమగు పరమపదమును పరమాత్మయొక్క విభూతులను ధ్యానించినట్లును దృఢముగా సంకల్పించుకొన వలయును.

శ్రీకృష్ణ పర బ్రహ్మ స్తోత్రము.

శ్రీకృష్ణాయ, యాదవేంద్రాయ, జ్ఞానముద్రాయ యోగినే,
నాథాయ రుక్మిణీశాయ, నమో వేదాంతవేదినే॥ 1

సశంఖచక్రం,సకిరీటకుండలం,సపీతవస్త్రం, సరసీరుహేక్షణం
సహారవక్షస్థల,శోభికౌస్తుభం,నమామివిష్ణుంశిరసాచతుర్భుజం॥
అప్రమేయ హరే విష్ణో, కృష్ణ దామోదరాచ్యుత,
గోవిందానంత సర్వేశ, వాసుదేవ నమోస్తుతే॥ 3
గోవింద కేశవ జనార్దన, వాసుదేవ విశ్వేశవిష్ణు,
మధుసూదన విశ్వరూప, శ్రీ పద్మనాభ పురుషోత్తమ॥ 4
యజ్ఞేశాచ్యుత గోవింద, మాధవానంత కేశవ,
కృష్ణ విష్ణో హృషీకేశ, వాసుదేవ నమోస్తుతే॥ 5
నమః కృష్ణాయ దేవాయ, బ్రహ్మణేఽనంత మూర్తయే ।
యోగీశ్వరాయ యోగాయ, త్వాం మహం శరణం గతః॥ 6
కృష్ణాయ వాసుదేవాయ, దేవకీ నందనాయ చ,
నందగోప కుమారాయ, గోవిందాయ నమో నమః॥ 7
నమః పరమ కల్యాణ, నమస్తే విశ్వభావనా,
వాసుదేవాయ శాంతాయ, యదూనాంపతియే నమః॥ 8
నమో బ్రహ్మణ్యదేవాయ, గోబ్రాహ్మణహితాయ చ,
జగద్ధితాయ కృష్ణాయ, గోవిందాయ నమో నమః॥ 9
ఏకోపికృష్ణస్యసకృతఃప్రణామో,దశాశ్వమేధావబృథేనతుల్యః
దశాశ్వమేధీ, పునరేతి, జన్మకృష్ణ ప్రణామీ, న పునర్భవాయ॥
సర్వోపనిషదో గావో, దోగ్ధా గోపాలనందనః,
పార్థోవత్స సుధీ ర్భోక్తా, దుగ్ధం గీతామృతం మహాత్॥ 11
గీతా శాస్త్ర మిదం పుణ్యం, యఃపఠేత్ ప్రయతః పుమాన్,
విష్ణోః పదమవాప్నోతి, భయశోకాది వర్జితః॥ 12

ఆతామ్రపాణి కమల ప్రణయ ప్రలోద,
మాలోలహార మణి కుండల హేమసూత్రమ్॥ 13
అవిశ్రమాంబుకణ మమ్బుద నీల మవ్యా,
ధాద్య ధనంజయ రథా భరణం మహోన॥ 14
వ్యాసం వశిష్ఠ నప్తారం, శక్తేః పౌత్ర మకల్మషమ్,
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిం॥ 15
వ్యాసాయ విష్ణురూపాయ, వ్యాసరూపాయ విష్ణవే,
నమో వై బ్రహ్మనిధయే, వాసిష్ఠాయ నమో నమః॥ 16

సీ॥ దేవకీ నందన దేవదేవోత్తమ, నందయశోదాభినంద
నీయ, । బృందావన విహార బృందారకస్తుత, వేణు
నాద వినోద విశ్వరూప,। గోవర్ధనోద్ధార గోపీమనోహర,
బ్రహ్మాదిపూజిత పదసరోజ, । చాణూరముష్టికసంహార,
కంసవిధ్వంసన పతితపావన శుభాంగ । రుక్మిణీలోల
శుభశీల రుక్మచేల, । కృష్ణరథచోద నానంత కృష్ణవరద ।
శ్రితజన మనోల్లాస పరిపూర్ణ చిద్విలాస, । రమ్య గుణ
కీర్తి భద్రాద్రిరామమూర్తి॥

శా. కృష్ణా నీవొనరించుకార్యములు, లెక్కింపన్ సమర్థుండె
వర్ధిష్ణుండైన విధాత మూడు గుణముల్, దీపించులోపిం
తురో, చిష్ణుత్వంబున నుండు నీవలన నిస్సీమంబు, నీ
రూపు నిజా । విష్ణుడా జిష్ణు సహిష్ణు, నీశు సమితుడా విశ్వే
శ్వరుడా బ్రొమొక్కెదజా॥ 18

సీ. సకలేశ దీనరక్షక లోకనాయక, యవ్యయానందసింహా
సనస్థపద్మలోచన పాపభంజన, భవబంధ మోచన మురహార పుణ్యపురుష, । గరుడవాహన గోపికామనోహర
రుక్మిణీవర మహానీయ దేవదేవ, । బృందావనవిహార
కుందమందారహాసా మహాత్మా యము ముంప్రదాయ॥

గీ॥ కనక వసన శుభాంగ లోకత్రయము పరి
పాలన, సమర కల్యాణ శీల. । యెట్టు,
లరసి జూచిన దిక్కులేదయ్య నీవె,
కాచినను గావకున్నను గన్నతండ్రి॥ 19

శా. శ్రీకాంతా ! యని వేడగా గజపతిన్ జేపట్టగా వేగితో,
లోకేశా ! యని వేడగా దనుజబాలున్ బ్రోవ విచ్చేసితో,
కాకుత్స్థా ! యని వేడగా మునితతి శాప స్వనిం జేసితో,
హా కృష్ణా ! యమునంచనా ! యిపుడు రేవా ద్వారకా
నాయకా॥ ॥20

మ. సరసీ జేక్షణ! రుక్మిణీవర! హరే ! సర్వేశ్వరా ! భ్యాసు
సు౦, । దర! । వేదాంతవిహార! సంతతమునీంద్రధ్యేయ!
దీనావనాధర ! । దామోదర ! పాపహార పరమాత్మన్
పాహి మామన్యథా । శరణంనాస్తి మమత్వమేవశరణం
స్వామిన్ కృపాంభోనిధే. 21

శ్లో॥ గోవింద ద్వారకావాసిన్, కృష్ణ గోపీజనప్రియ,
కౌరవైః పరిభూతాం మాం, కిం జనానాసి కేశవ ॥

హేనాథ హేరమానాథ, వ్రజనాథార్తి నాశన,
కౌరవార్ణవ మగ్నాం, మాముద్ధరస్సర్వజనార్దన ॥
కృష్ణకృష్ణ మహాయోగిన్, విశ్వాత్మన్ విశ్వభావన,
ప్రసన్నాంపాహిగోవింద, కురుమధ్యేఽవసీదితం

శ్రీ రామకృష్ణ ధ్యానము

(మిశ్రమరాగం, చౌతాళం)

ఖణ్డన భవబన్ధన జగవన్దన వన్దితో మాయ్
నిరఞ్జన నరరూపధర నిర్గుణ గుణమయ్ ।
మోచన అఘదూషణ జగభూషణ చిద్ఘనకాయ్
జ్ఞానాంజన విమలనయన వీక్షణే మోహజాయ్ ॥
భాస్వర భావసాగర చిర-ఉన్మద-ప్రేమ పాథార్
భక్తార్జన-యుగళ చరణ తారణ-భవపార్ ।
జృంభిత-యుగ-ఈశ్వర జగదీశ్వర యోగసహాయ్
నిరోధన-సమాహిత-మన నిరఖి తవకృపాయ్ ॥
భఞ్జన దుఃఖగఞ్జన కరుణాఘనకర్మ కఠోర్
ప్రాణార్పణ-జగతతారణ కృన్తన కలిడోర్ ।
వంచన కామకాంచన అతినిన్దిత ఇన్ద్రియరాగ్
త్యాగీశ్వర హే నరవర దేహపదే అనురాగ్ ॥
నిర్భయ గతసంశయ దృఢనిశ్చయ-మానసవాన్
నిష్కారణ-భకతశరణ త్యజి జాతి కులమాన్ ।

సంపద తవశ్రీపద భవగోష్పద వారి యథాయ్
ప్రేమార్పణ సమదర్శన జగజన దుఃఖజాయ్॥ 4
నమో నమో ప్రభువాక్య మనాశ్రిత మనవచనైరాధార్
జ్యోతిరజ్యోతి ఉజ్జ్వల హృదికస్థర తుమిటమటస్థనహార్
ధే ధే ధే లంగ రంగ భంగ బాజే అంగ సంగ మృదంగ
గాఇచే ఛంద భకతబృష్ట ఆరతి తోమార్
జయ జయ హారతి తోమార్
హర హర హారతి తోమార్
శివ శివ హారతి తోమార్ ॥ 5

దేవీ స్తోత్రము

సర్వమంగళమాంగళ్యే శివే సర్వార్థసాధికే
శరణ్యే త్ర్యంబకే గౌరి నారాయణి నమోఽస్తుతే।
సృష్టిస్థితివినాశానాం శక్తిభూతే సనాతనే
గుణాశ్రియే గుణమయే నారాయణి నమోస్తుతే।
శరణాగత దీనార్త పరిత్రాణ పరాయణే
సర్వస్యార్తి హారే దేవి నారాయణి నమోస్తుతే॥ 1

జయ నారాయణి నమోస్తుతే.

శ్రీ శారదా దేవి స్తోత్రము

ప్రకృతిం పరమాం మభయాం వరదాం
నరరూపధరాం జనతాపహరాం,

శరణాగత సేవక తోషకరీం
ప్రణమామి పరాం జననీం జగతాం॥ 1
గుణహీనసుతా నపరాధయుతాన్
కృపయాద్య సముద్ధర మోహగతాన్,
తరణీం భవసాగర పారకరీం
ప్రణమామి వరాం జననీం జగతాం ॥ 2
విషయం కుసుమం పరిహృత్యసదా
కరణాంబురుహామృత శాంతి సుధామ్
పిబ భృంగమనో భవరోగహరాం
ప్రణమామి పరాం జననీం జగతాం॥ 3
కృపాంకురు మహాదేవి
సుతేషు ప్రణతేషు చ,
శరణాశ్రియ దానేన
కృపామయి నమోస్తు తే॥ 5
లజ్జాపటావృతే నిత్యం శారదే జ్ఞానదాయికే,
పాపేభ్యో నః సదా రక్ష కృపామయి నమోస్తుతే॥ 6
రామకృష్ణ గతప్రాణాం తన్నామశ్రవణప్రియాం,
తద్భావ రంజితాకారాం, ప్రణమామి ముహుర్ముహుః ॥ 7
పవిత్రం చరితం యస్యాః పవిత్రం జీవనం తథా,
పవిత్రతా స్వరూపిణ్యై తస్యై కుర్మో నమో నమః॥ 8
దేవేం ప్రసన్నాం ప్రణతార్తి హంత్రీం
యోగీంద్రపూజ్యాం యుగధర్మ పాత్రీం,

తాం శారదాం భక్తి విజ్ఞానధాత్రీం
దయాస్వరూపాం ప్రణమామి నిత్యం॥ 9
స్నేహేన బధ్నాసి మనోఽస్మదీయం
దోషాన శేషాన్ సగుణీకరోషి,
అహేతునా నో దయసే సదోషాన్
స్వాంకే గృహీత్వా యదిదం విచిత్రం॥ 10
ప్రసీదమాత ర్వినయేన యాచే
నిత్యం భవస్నేహవతీ సుతేషు
ప్రేమైకబిన్దుం చిరదగ్ధచిత్తే
విషం చ చిత్తం కురు నః సుశాంతమ్॥ 11
జననీం శారదాదేవీం
రామకృష్ణం జగద్గురుం,
పాదపద్మే తయోః శ్రిత్వా
ప్రణమామి ముహుర్ముహుః॥ 12

శ్రీ వివేకానంద స్తోత్రమ్

[రాగ - ఖాంబాజ్ - త్రితాళ్.]

మార్తమహేశ్వర ముజ్జ్వలభాస్కర మిష్టమమరనరవన్ద్యమ్
వన్దే వేదతను ముజ్ఝిత గర్హిత కామకాంచన బంధమ్,
కోటిభానుకరదీప్త సింహమహో కటితట కౌపీనవస్త్రం
అభీరభీరుంకారనాదితదిఙ్ముఖ ప్రచండతాండవనృత్యం,
భుక్తిముక్తి కృపాకటాక్ష ప్రేక్షణమఘదలవిదలనదక్షం
బాలచంద్రధర మిన్దువన్ద్య మిహ నౌమి గురు వివేకానన్దమ్॥

ముకుందమాల స్తోత్రము

శ్రీవల్లభేతి వరదేతి దయాపరేతి, భక్తప్రియేతి భవలుంఠన
కోవిదేతీ, నాథేతి నాగశయనేతి జగన్నివాసే, త్యాలాపినం
ప్రతిపదం కురుమే ముకుంద॥ 1
జయతు జయతు దేవో, దేవకీనందనోఽయం,
జయతు జయతు కృష్ణో, వృష్ణివంశ ప్రదీపః,
జయతు జయతు మేఘశ్యామలః, కోమలాంగో,
జయతు జయతు పృథ్వీభారనాశో, ముకుంద॥ 2
కృష్ణ! త్వదీయ పదపంకజ పంజరాంత,
మద్యైవమే, విశతు మానస రాజహంసః,
ప్రాణ ప్రయాణ సమయే, కఫవాత పిత్తైః,
కణ్ఠావరోధన విధౌ, స్మరణం కుతస్తే॥ 3
జిహ్వేకీర్తయ కేశవం మురరిపుం, చేతో భజశ్రీధరం,
పాణిద్వన్ద్వ సమర్చయాచ్యుత, కథాశ్శోత్రత్ర ద్వయత్వం
శృణు, కృష్ణంలోకయ లోచనద్వయ హరేర్గచ్ఛాంఘ్రియు
గ్మాలయం, జిహ్వాఘ్రాణముకుంద, పాదతులసీ మూర్ధం
నమామ్యధోక్షజమ్॥ 4
హేగోపాలక! హేకృపాజలనిధే! హేసింధు కన్యాపతే!
హేకంసాంతక! హేగజేంద్రకరుణా పారీణ! హేమాధవ!
హేరామానుజ! హేజగత్త్రయగురో! హేపుండరీకాక్షమాం,
హేగోపీజననాథ! పాలయ పరం జానామిసత్వాం వినా॥ 5

భక్తాపాయ భుజంగ గారుడమణి, స్త్రైలోక్య రక్షామణిః,
గోపీలోచన చాతకామ్బుదమణి, స్సౌందర్య ముద్రామణిః,
యంః కాంతామణి రుక్మిణీఘనకుచద్వంద్వైక భూషామణి,
శ్శ్రేయోదేవ శిఖామణి,ర్దిశతునో గోపాల చూడామణిః॥ 6
శత్రుచ్ఛేదైక మంత్రం,
సకల ముపనిషద్వాక్య సంపూజ్య మంత్రం,
సంసారోత్తార మంత్రం,
సముపచిత తమస్సంఘ నిర్యాణ మంత్రం,
సర్వైశ్వర్యైక మంత్రం,
వ్యసన భుజగ సందష్ట సంత్రాణ మంత్రం,
జిహ్వే శ్రీకృష్ణ మంత్రం,
జపతప సతతం జన్మసాఫల్య మంత్రమ్॥ 7
వ్యామోహప్రశమౌషధం, మునిమనోవృత్తి ప్రవృత్త్యౌషధం
దైత్యేంద్రార్తికరౌషధం, త్రిభువనీ సంజీవనైకౌషధమ్,
భక్తాత్యంతహితౌషధం, భవభయ ప్రధ్వంస నైకౌషధం,
శ్రేయః ప్రాప్తికరౌషధం, పిబ మన శ్రీకృష్ణ దివ్యౌషధం॥ 8
మజ్జన్మనః ఫలమిదం, మధుకైటభారే
మత్ప్రార్థనీయ, మదనుగ్రహ ఏషఏవ,
త్వద్భృత్య భృత్య పరిచారక, భృత్య
భృత్యస్య భృత్య ఇతి మాం స్మరలోకనాథ॥ 9
కృష్ణో రక్షతునోజగత్త్రయగురుః, కృష్ణంనమస్యామ్యహం
కృష్ణే నామర శత్రవో వినిహతాః, కృష్ణాయ తస్మైనమః

కృష్ణా దేవసముత్థితం జగదిదం, కృష్ణస్యదాసోఽస్మ్యహం,
కృష్ణేతిష్ఠతి సర్వమే తదఖిలం, హే కృష్ణ రక్షస్వమామ్॥
శ్రీనాథనారాయణవాసుదేవ, శ్రీకృష్ణ భక్తప్రియచక్రపాణే,
శ్రీపద్మనాభాచ్యుత కైటభారే, శ్రీరామ పద్మాక్షహరే
మురారే॥ 11

అనంత వైకుణ్ఠముకుంద,కృష్ణ,గోవిందదామోదరమాధవేతీ
వక్తు సమర్థోపి నివక్తి కశ్చిత్, అహోజనానాం వ్యసనాభి
ముఖ్యమ్॥ 12

శ్రీరామ పరబ్రహ్మస్తోత్రమ్

చ. కలుషవిదూర! నిర్గతవికార! సురాంబుజసూర! సూరిహ్భ
జ్జలజవిహార! చారుసుఖ సాగర! విశ్వశరీర! భూరిని
ర్మల గుణవార! వారధిసమానగంభీర! సుమేరుధీర! స
న్నలినభవాభవాచ్యుత, మనః కలితాత్మ విచారకారణా.1

క. సర్వేశ్వర! సర్వోత్తమ! సర్వవ్యాపారసాక్షి! సర్వాధారా
సర్వజ్ఞ సర్వతోముఖ, సర్వాధిష్ఠాన భూత సర్వాకారా.2

ప్రణమితముని జాలా! భాసురానంత లీలా!
ప్రణవజపనిధానా! బ్రహ్మవిద్యానిధానా!
ప్రణత నిఖిలదేవా! భవ్య దివ్య ప్రభావా!
గుణనిధి జగదీశా! కోటిసూర్య ప్రకాశా! 3
విశ్వాంతరావాసక! విశ్వమూర్తీ!
విశ్వజ్ఞ! విశ్వోదర! విశ్వవంద్యా!

విశ్వాక్ష ! విశ్వాతీత ! విశ్వసాక్షి !
విశ్వాది ! విశ్వేశ్వర ! విశ్వరూపా ! 4
నిరీశ ! నిష్కారణ ! నిర్వికల్పా !
నిరీహా ! నిర్వాణద ! నిర్వికారా !
నిరామయా ! నిర్గుణ ! నిర్విశేషా !
నిరంతరానంద ! వి నిశ్చితాత్మా ! ॥ 5

చరాచర కృత ప్రపంచ మయ సర్వసంసారభృత్
క్షరాక్షర విలక్షణా గతవికార ! చిల్లక్షణా !
పరాపర ! సనాతనా పరమ పావనోద్ద్యోతనా !
పురాణ పురుషోత్తమా ! పురుష పూర్ణ విద్వత్తమా. 6
పరంధామ ! దివ్యప్రభావాభిరామా !
పరాకాశ ! సంపూర్ణ భవ్య ప్రకాశా !
పరానంద ! దేవాధిపా ! విశ్వరూపా !
పరానంద ! సచ్చిత్స్వభావాత్మరూపా. 7
యోగయోగాంగ సంయుక్త, యోగప్రియా,
యోగముద్రాన్వితా, యోగ నిందార్చితా,
యోగలక్ష్యవనా యోగసిద్ధి ప్రదా,
యోగమాయా శ్రయా, యోగయోగీశ్వరా. 8
సర్వాధారా సగుణ విగుణా, సర్వభూతాది వాసా,
సర్వా ధ్యక్షా సకల వరదా, సర్వవాగీశ్వరేశా,
సర్వవ్యాపీ సదయ హృదయా, సర్వసర్వాంతరాత్మా,
సర్వాతీతా సమరస మయా, సచ్చిదానందరూపా. 9

చ. పరమదయాసముద్రగుణ, భద్రకరాంచితబోధముద్ర,భా
స్కరశతకోటిధామ జితకామ,బుధాంబుధిసోమ విస్ఫుర
న్నిరతిశయప్రభావ ఘన, నిర్మల భావమహోర్ధ్విభావశం
కర హరి ధాతృరూపచిద, ఖండకలాప జగత్ప్రదీపికా.

పంచాక్షర స్తోత్రము

శ్లో॥ నాగేంద్ర హారాయ త్రిలోచనాయ
భస్మాంగ రాగాయ మహేశ్వరాయ,
దివ్యాదిదేహాయ, దిగంబరాయ,
తస్మైనకారాయ, నమశ్శివాయ॥ 1

శ్లో॥ మాతంగచర్మాంబర. భూషణాయ
సమస్తగీర్వాణ, గణార్చితాయ,
త్రైలోక్యనాధాయ, పరాంతకాయ,
తస్మైమకారాయ, నమశ్శివాయ॥ 2

శ్లో॥ శివాయగౌరీ, వదనారవింద
నీక్షాయ దక్షాధ్వర నాశనాయ
చంద్రార్కబింబా, నలలోచనాయ
తస్మైశికారాయ, నమశ్శివాయ॥ 3

శ్లో॥ వశిష్ఠ కుంభోద్భవ, గౌతమాది
మునీంద్రవంద్యాయ, గిరీశ్వరాయ
శ్రీనీలకంఠాయ, వృషధ్వజాయ
తస్మైవ, కారాయ నమశ్శివాయ॥ 4

శ్లో॥ యజ్ఞస్వరూపాయ జటాధరాయ
పినాకహస్తాయ సనాతనాయ
జ్ఞానాయ నిత్యాయ శివాయతస్మై
తస్మైయకారాయ నమశ్శివాయ॥ 5

సచ్చిదానంద పరబ్రహ్మ స్తోత్రము

శ్లో॥ అకారం ఉకారం మకారం తృతీయం
సదా నాదబిందూ కళాతీతపూతం,
హరిబ్రహ్మరుద్రం పరబ్రహ్మరూపం
చిదానందరూపః శివోహం శివోహం॥ 1

శ్లో॥ అనాకాశ మాకాశ మాకాశరూపం
నిరాకార సాకార ఓంకారగమ్యం:
సహస్రార మధ్యస్థ బిందు స్వరూపం
చిదానంద రూపః శివోహం శివోహం॥ 2

శ్లో॥ సుషుమ్నాంతరస్థం పరబ్రహ్మనిత్యం
మునిస్వాంతవేద్యం మహాపద్మపీఠం,
నిశాంతేదినాంతేఽత్రకాలే వసంతం
చిదానందరూపః శివోహం శివోహం॥ 3

శ్లో॥ అహం నిర్వికల్పో నిరాకారరూపీ
విభుత్వాది సర్వత్ర సర్వేంద్రియాణాం,
సదా సమ్మతం నవ్యముక్త ప్రబోధం
చిదానందరూపః శివోహం శివోహం॥ 4

శ్లో॥ చతుష్పాదయుక్తం సరోజంచ చిత్తం
షడారంద శారం స్ఫుర ద్ద్వాద శారమ్,
దశేద్వంద్వంయుక్తం సరోజం స్మరేయం
చిదానందరూపః శివోహం శివోహం॥ 5

శ్లో॥ నమేద్వేషరాగౌ నమే లోభ మోహౌ
మదోనైవ మేనైవ మాత్సర్య భావః
నధర్మో నచార్థో నకామో నమోక్ష
చిదానందరూపః శివోహం శివోహం॥ 6

శ్లో॥ నాహం ప్రాణసంజ్ఞో నవాపంచ వాయు
ర్నదారో సుతో సప్తధాతుర్నకోశః
నవాక్పాణి పాదా నచోపస్థ పాయూ
చిదానంద రూపః శివోహం శివోహం, హరిః ఓం 7

పరబ్రహ్మ స్తోత్రము

కాలత్రయ బోధితం బ్రహ్మ
సర్వకాల బోధితం బ్రహ్మ
సగుణ నిర్గుణ స్వరూపం బ్రహ్మ
సర్వం ఖల్విదం బ్రహ్మ
మాయాతీత గుణాతీతం బ్రహ్మ
అణోరపి పరమ సూక్ష్మం బ్రహ్మ
మహతో మహత్వం బ్రహ్మ
నిరుపమనిరవద్య నిరతిశయానందలక్షణం బ్రహ్మ

అనంతవీర్యా ప్రమేయోఽఖండ పరిపూర్ణం బ్రహ్మ
అద్వితీయ పరమానంద శుద్ధ బుద్ధ ముక్తస్వరూప
వ్యాపకోఽ పరిచ్ఛిన్నం బ్రహ్మ
సచ్చిదానంద ప్రకాశం బ్రహ్మ
మనోవాచామ గోచరం బ్రహ్మ
అఖిల ప్రమాణ గోచరం బ్రహ్మ
అమిత వేదాంత వేద్యం బ్రహ్మ
దేశతః కాలతోవస్తుతః అపరిచ్ఛేదరూపం బ్రహ్మ
సర్వ పరిపూర్ణం బ్రహ్మ
తురీయ నిరాకారం బ్రహ్మ
అద్వైత మనిర్వాచ్యం బ్రహ్మ
ప్రణవాత్మకం బ్రహ్మ
ప్రణవా ద్యఖిల మంత్రాత్మకం బ్రహ్మ
పాద చతుష్ట యాత్మకం బ్రహ్మ
స ఏవ తురీయం బ్రహ్మ
స ఏవ విష్ణుః, స ఏవేశ్వరః, స ఏవ బ్రహ్మ
వాచక వాచ్యో బ్రహ్మ
స ఏవ పరంజ్యోతిః, స ఏవ మాయాతీతః
స ఏవ సర్వోపాధి రహితః, స ఏవ పరమేశ్వరః
స ఏవ చింతనః, పురుషః
ప్రణవా ద్యఖిలమంత్ర వాచక వాచ్యః

ఆద్యంత శూన్యః, తురీయాతీతం
జానాతి స ఏవ పరిపూర్ణః,
సత్య కామః, సత్య సంకల్పః,
ఆత్మారామః, జ్యోతి స్వరూపః,
కాలత్రయ బోధిత నిజ స్వరూపః,
స్వయంజ్యోతిః, స్వప్రకాశమయః,
న దివా రాత్రి విభాగః.
న సంవత్సరాది కాల విభాగః,
స్వానందమయాఽనంతాఽ చింత్య విభవః,
ఆత్మా అంతరాత్మా పరమాత్మా జ్ఞానాత్మా
చేతి వాచక వాచ్యః, అద్వైత విభుః,
నిత్యో నిష్కళంకో నిర్వికల్పో నిరాఖ్యాత
శ్శుద్ధోదేవ ఏకః పరమాత్మా,
నద్వితీయో స్తి పురుషః తద ద్వితీయో
పాసనయా అఖండ బ్రహ్మానుభవః.
హ రిః ఓ మ్.

నారాయణోపనిషత్తు ధ్యానం.

అథపురుషోహవై నారాయణో కామయతప్రజాస్సృజేయేతి
నారాయణాత్ప్రాణోజాయతే । మనస్సర్వేన్ద్రియాణి చ।
ఖం వాయుర్జ్యోతిరాపః పృథివీ విశ్వస్యధారిణీ ।

నారాయణాద్బ్రహ్మా జాయతే । నారాయణాద్రుద్రో జాయతే
నారాయణా దిన్ద్రోజాయతే । నారాయణా త్ప్రజాపతయః
ప్రజాయంతే !

నారాయణాద్ద్వాదశాదిత్యా । రుద్రావసవత్సర్వాణిచఛందాగ్ంసి
నారాయణాదేవ సముత్పద్యన్తే ! నారాయణే ప్రవర్తన్తె
నారాయణే ప్రలీయంతే॥

ఓమ్ । అధనిత్యో నారాయణః ।
బ్రహ్మనారాయణః । శివశ్చ నారాయణః ।
శక్రశ్చ నారాయణః । ద్యావాపృధివౌచ నారాయణః ।
కాలశ్చ నారాయణః । దిశశ్చ నారాయణః ।
ఊర్ధ్వశ్చ నారాయణః । అధశ్చ నారాయణః ।
అంతర్బహిశ్చ నారాయణః । నారాయణ ఏవేదగ్ంసర్వమ్
యద్భూతం యచ్చభవ్యం.। నిష్కలో నిరంజనో
నిర్వికల్పో నిరాఖ్యాత శ్శుద్ధో దేశ ఏకో నారాయణః
నద్వితీయోస్తి కశ్చిత్ । య ఏవం వేద।
స విష్ణురేవ భవతి స విష్ణు రేవ భవతి॥
ఓ మిత్యగ్రే వ్యాహరేత్ । నమ ఇతి పశ్చాత్
నారాయణా యేత్యు పరిష్టాత్ । ఓ మి త్యేకాక్షరం
నమ ఇతి ద్వే అక్షరే । నారాయణాయేతి పంచాక్షరాణి
ఏ తద్వైనారాయణాస్యాష్టాక్షరం పదమ్
యోహవై నారాయణాస్యాష్టాక్షరం పదమధ్యేతి

అనపబ్రవ సర్వమాయురేతి విందతే ప్రజాపత్యగ్ం
రాయుస్పోషం గౌపత్యమ్
తతో మృతత్వ మశ్నుతే తతో మృతత్వ
మశ్నుత ఇతి । యఏ వం వేద ।
ప్రత్యగానందం బ్రహ్మపురుషం ప్రణవ స్వరూపం
అకార ఉకార మకార ఇతి ।
తానేకధాసమభరత్త దేత దోమితి
య ముక్త్వా ముచ్యతే యోగీజన్మ సంసారబంధనాత్
ఓం నమో నారాయణాయేతి మంత్రోపాసకః
వైకుంఠ భువనలోకం గమిష్యతి
తదిదం పరం పుండరీకం విజ్ఞాన ఘనమ్
తస్మాత్త దిదావన్మాత్రమ్
బ్రహ్మణ్యో దేవకీపుత్రో బ్రహ్మణ్యో మధుసూదనః
సర్వభూతస్థ మేకం నారాయణం
కామరూప మకార పరబ్రహ్మోహమ్
ఏతదథర్వశిరోయోధీతే॥
శ్లో॥ రక్తం శ్వేతం తథా కృష్ణం నీల పీతాది శోభితం
తన్మధ్యే ఆత్మజ్యోతిశ్చ బిందురూపం ప్రకాశతే॥

మంత్రపుష్పము

(తాత్పర్య సహితము)

1. సహస్ర శీర్షం దేవం విశ్వాక్షం విశ్వశంభువం ।
విశ్వం నారాయణం దేవ మక్షరం పరమం పదం॥

అనేకమైన శిరస్సులు గలవాఁడును, అనేక నేత్రములు గలవాఁడును, ప్రపంచమునకు సుఖముఁ జేయువాఁడును, సర్వ వ్యాపకుఁడును, సర్వ ప్రాణుల కాధార భూతుఁడును, మంగళ కరుఁడును, మోక్షస్థాన భూతుఁడైనట్టి నారాయణునకు నమస్క రించెదము.

2. విశ్వతః ! పరమాన్నిత్యం విశ్వం నారాయణగ్ం హరిం,
విశ్వ మే వేదం పురుష స్త ద్విశ్వ ముపజీవతి।
3. పతిం విశ్వస్యాత్మేశ్వరగ్ం శాశ్వతగ్ం శివ మచ్యుతం

ప్రపంచాతీతుఁడును, ప్రపంచ స్వరూపుఁడును, జీవులను పోషించు వాడును, సర్వ వ్యాపకుఁడును, విశ్వమునకుఁ ప్రభు వును, శాశ్వతుఁడును, శుభకరుఁడును, నాశరహితుఁడునైన నారా యణునికి వందనము.

నారాయణం మహాజ్ఞేయం విశ్వాత్మానం పరాయణం ॥
4. నారాయణ పరోజ్యోతి రాత్మా నారాయణః పరః ।
నారాయణ పరంబ్రహ్మ తత్త్వం నారాయణః పరః ॥
నారాయణ పరోధ్యాతా ధ్యానం నారాయణః పరః

మహర్షులచే విచారించి తెలిసికొనఁదగినవాఁడును, అంత ర్యామి రూపుఁడును, నారాయణుండే. జ్యోతి స్వరూపుఁడు నైన నారాయణుఁడే పరమాత్మస్వరూపుడు. నారాయణుఁడే పరబ్రహ్మ స్వరూపుడు. నారాయణుడే తత్వరూపుడు. నారాయణుడే ధ్యా నము చేయఁదగినవాడు. అట్టి ధ్యాన గోచరుడైన పరమాత్మను సేవించుచున్నాము.

5. యచ్చకించి జగత్సర్వం దృశ్యతే శ్రూయతేఽపివా ।
అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణ స్థ్సితః.

6. అనన్త మవ్యయం కవిగ్ంసముద్రేంతం విశ్వశంభువం

బ్రహ్మాండాకాశమందు ఈ స్వల్పజగత్తు ఘటాకాశ మహా కాశమువలె జూడఁబడి వినఁబడుచున్నదో, బాహ్యాంతరములయం దుండి సర్వవ్యాపకుడై నారాయణుఁడు సర్వత్ర ఉన్నాఁడు: అద్యంతరహితుండై నాశరహితుడైన దేవుఁడు సముద్రమువంటి ఈ సంసారమునందు విరక్తి నిచ్చువాఁడును, ప్రపంచ సుఖముల నిచ్చువాఁడును,

పద్మకోశ ప్రతీకాశగ్ం హృదయం చాప్యధోముఖం.

7 అధో నిష్ట్యా వితస్త్యాంతే నాభ్యా ముపరితిష్టతి ।

గళమునకు అధోభాగమున నాభికి ఊర్ధ్వభాగమునకు నడుమ ద్వాదశాంగుళ ప్రమాణభాగమందు అధోముఖమై ముకు ళితమై హృదయ కమల మున్నది. ఆ హృదయ కమలమందు దేవు డున్నాడు.

జ్వాలమాలాకులం భాతివిశ్వస్యాఽయతనం మహత్

8. సన్తతగ్ం శిలాభిస్తు లంబత్యా కోశసన్నిభం,

తస్యా న్తేసుషిరగ్ం సూక్ష్మం తస్మింత్సర్వం ప్రతిష్ఠితం
9. తస్య మధ్యే మహానగ్ని ర్విశ్వార్చిర్విశ్వతో ముఖః

హృదయ పుండరీకము నాశ్రయించి జ్వాలాపళులచే ప్రకాశించుచు అనేక నాడీసమూహము వ్రేలాడుచు జీవునకు ముఖ్యస్థానమై కొంచెము వికసితమైన తామర పుష్పముతో తుల్యమైన ఆ హృదయాగ్రమందు సూక్ష్మమైన యొక కమలమున్నది. దానియందు సర్వము ప్రతిష్ఠింపబడియున్నది. దాని నడుమ సర్వత్ర జ్వలించుచు జఠరాగ్నియైన వైశ్వానరు డున్నాడు.

సోఽగ్రభు గ్విభజ న్తిష్ఠ న్నాహార మజరః కవిః
తిర్యగూర్ధ్వ మధశ్శాయీ రశ్మయ స్తస్య సంతతా.
10. స న్తాపయతి సందేహం మాపాద తల మ స్తకః

ఆ జఠరాగ్నియందు తాను భుజించిన యన్నము నాయా భాగములలో విభజించుచు సూర్ధ్వముగను అడ్డముగ క్రిందుగ నున్నది. వాని కిరణములు పాదాది శిరఃపర్యంతము వ్యాపకన్యాసముచేత యోగధ్యానాది సత్కార్యములం జేయువారు జరామరణ వర్జితులై దేహకాంతి గల్గి సుఖింతురు.

తస్య మధ్యే వహ్ని శిఖా అణీయోర్ధ్వా వ్యవస్థితః
11. నీలతోయద మధ్యస్తా ద్విద్యుల్లేఖేన భాస్వరా,

ఈ జఠరాగ్నికి నడుమ సూక్ష్మములయిన అగ్నిజ్వాల లూర్ధ్వముఖముగ నడచుచున్నవి. అవి నల్లనిమేఘములోని మెఱుపులు ప్రకాశించు చున్నవి.

నీవారశూకవ త్తన్వీ పీతాభాస్వ త్యణూపమా.
21. తస్యాశ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః

స బ్రహ్మా స శివ స్సహరి స్సేన్ద్రస్సోఽక్షరః పరమస్స్వరాట్

నీవారధాన్యము ముల్లువలె సూక్ష్మమై పీతవర్ణమై అణువులతో సమానమై యున్నది. దాని శిఖామధ్యమందు పరమాత్ముడున్నాడు. ఆ పరమాత్మయే బ్రహ్మయు, రుద్రుడు, విష్ణువు, ఇంద్రుడు ననియు, నాశరహితుడు, కూటస్థుడు, అన్నిటికి మూలకారణుడు, స్వప్రకాశకుడును.

13. కిం తద్విష్ణోర్బల మాహుః కాదీ ప్తిః కిం పరాయణం,
ఏకోయద్ధారయ ద్దేవః, రేజతీ రోదసీ ఉభే

ఐహికాముష్మికముల రెండిటని యేస్వప్రకాశుడైన దేవు డొక్కడే యెట్లు ధరించెనో వైకుంఠవాసియైన శ్రీమన్నారాయణునకు బలమేమి అయన ప్రకాశమెంత ? యని ప్రశ్న.

14. వాతాద్విష్ణో ర్బల మాహుః అక్షరా ద్దీప్తిరుచ్యతే,
త్రిపదాద్ధారయద్దేవః, యద్విష్ణో రేక ముత్తమం.

"ఉత్తరము" విష్ణువునకు ప్రాణాయామాది వాయుధారణవలన బలమును, నాశరహితుడగుటవలన దీప్తియు గలిగెను. ఏ భగవంతుడు త్రిపాద్విభూతివలన ఒక్కడే లోకములను ధరించెనో ఆ విష్ణులోక మొక్కటియే ఉత్తమము.

15. రాజాధిరాజాయ ప్రసహ్యాసాహినే, నమో వయం వై
శ్రవణాయ కుర్మహే; సమే కామాన్ కామకామాయ
మహ్యాం, కామేశ్వరో వైశ్రవణో దదాతు, కుబేరాయ
వైశ్రవణాయ, మహారాజాయ నమః

ఎల్లరాజులకు రాజగు భగవంతునకు మేము వందనము జేయుచున్నాము. కామేశ్వరుడు కోరికల నిచ్చుచున్నాడు. సహస్ర నామాది స్తోత్ర పాఠ శ్రవణమునం దాసక్తి గలవాడును, బ్రహ్మాండమునకు రాజుగానుండు శ్రీమన్నారాయణునకు భక్తితో నమస్కరించెదము.

16. ఓం తద్బ్రహ్మా, ఓం తద్వాయుః ఓం తదాత్మా,
ఓం తత్సత్యం ఓం తత్సర్వం ఓం తత్పురోంనమః

17. అన్తశ్చరతి భూతేషు గుహాయాం విశ్వమూర్తిషు,
త్వం యజ్ఞస్త్వం వషట్కార స్త్వమిన్ద్రి స్త్వగ్ంరుద్ర
స్త్వం విష్ణుస్త్వం బ్రహ్మత్వం ప్రజాపతిః॥

వర్ణత్రయాత్మకమైన ప్రణవమే బ్రహ్మస్వరూపము. ప్రణవమే వాయుస్వరూపము. ప్రణవమే ఆత్మస్వరూపము. ప్రణవమే సత్యస్వరూపము. ప్రణవమే సర్వకారణస్వరూపమని వందనము చేయుచున్నాను. ఆ ప్రణవాత్మకమైన శబ్ద వాచ్యుడైన భగవంతుడు సమస్త భూత హృదయములందుండువాడును, శ్రీశైల కుహరములం దుండువాడును, అంతర్బాహ్యముల యందు సర్వత్ర మూర్తిత్రయాత్మకుడై, యజ్ఞస్వరూపుడై వషట్కార స్వరూపుడై, ఇంద్రుడై, రుద్రుడై, విష్ణువై, బ్రహ్మస్వరూపుడై ప్రజలను బాలించుచున్నాడు.

18. త్వం తదాప ఆపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ
భూర్భువస్సువ రోం.

స్వప్రకాశుడవైన నీవు ఆపోజ్యోతిస్వరూపుడవు, అమృత రూపుడవు, రసరూపుడవు, బ్రహ్మస్వరూపుడవు, భూలోక భువర్లోక సువర్లోక స్వరూపుడవు, ప్రణవైకాక్షర స్వరూపుడ వగుచున్నావు.

ఈశాన స్సర్వవిద్యానా మీశ్వరస్సర్వభూతానాం బ్రహ్మా
ధిపతిర్ బ్రహ్మణోఽధిపతిర్ బ్రహ్మాశివో మే అస్తు
సదాశివోం. 19

సర్వవిద్యలకు ప్రభువైన పరిపాలకుడవు. సర్వభూతములకు ప్రభుడవు, బ్రహ్మలోకాధిపతివి, బ్రాహ్మణుల కధిపతివి, బ్రహ్మ స్వరూపుడవు, శివస్వరూపుడవు, ఓంకార రూపుడవగు నీవు మాకు సర్వ కాలములయందును శుభము లిత్తువని భక్తితో ప్రార్థించు చున్నారము.

తద్విష్ణోః పరమం పదగ్ం సదాపశ్యన్తి సూరయః
దివీవ చక్షు రాతతం. 20

విద్వాంసులు జ్ఞానదృష్టిచే పరమపదమైన యా విష్ణు లోకము అంతరిక్షమందున్న నాటకదీపమువలె సాక్షి నెల్లప్పుడు చూచుచున్నారు.

తద్విప్రాసో విపన్యవో జాగృవాం సస్సమిన్ధతే విష్ణోర్య
త్పరమం పదం. 21

ఆ భగవంతునియొక్క శ్రేష్ఠమైన ఏ మోక్షపదము గలదో సంకటములు లేనివారును, జాగ్రతగ నుండువారును బొందుదురు. జాగ్రత యనగా సర్వకాల సర్వావస్థల యందును దన్ను కాపాడెడు దేవుని మరువకుండుట.

ఋతగ్ం సత్యం పరం బ్రహ్మపురుషం కృష్ణపింగళం
ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపాయవై నమోనమః.

యథార్థరూపుడు, సత్యరూపుడు, శ్రేష్ఠమైనవాడు, బ్రహ్మ స్వరూపుడు, విశ్వాకారుడు, విశ్వమే నేత్రముగా గలవాడు, ప్రపంచమునకు సుఖము జేయువాడు, పింగళ వర్ణము గలవాడు, ఊర్ధ్వరేతస్కుడైన శ్రీ కృష్ణమూర్తికి నమస్కారము,

నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహి
తన్నో విష్ణుః ప్రచోదయాత్. 23

శ్రీమన్నారాయణుడు మాకు నామస్మరణములయందు దృఢావలోక బుద్ధిని గలుగజేయు వలెను.

ఆకాశా త్పతితం తోయం యథా గచ్ఛతి సాగరం,
సర్వదేవ నమస్కారః కేశవం ప్రతి గచ్ఛతి. 24

ఆకాశమునుండి జారిన ఉదకములు సముద్రమునకు ఏలాగు చేరుచున్నవో ఆ ప్రకారమే దేవునిగూర్చి చేయబడు నమస్కారములను శ్రీమన్నారాయణుడే పొందుచున్నాడు.

మంత్రపుష్పము ముగిసెను.

శ్రీ సద్గురు పాదుకా స్తవమ్

శ్రీ సమంచిత మవ్యయం పరమ ప్రకాశ మగోచరమ్
భేదవర్జిత మప్రమేయ మనంతమాద్యమ కల్మషమ్
నిర్మలం నిగమాంత మద్వయ మప్రతర్క్యమబోధకమ్
ప్రాతరేవహి మానసాంత ర్భావయే ద్గురు పాదుకామ్॥ 1

నాదబిందు కళాత్మకం దశనాదభేద వినోదకామ్
మంత్రరాజవిరాజితం నిజమండలాంతర్భాసితమ్
పంచవర్ణ మఖండ మద్భుత మాదికారణ మచ్యుతమ్
ప్రాతరేవహి మానసాంతర్భావయే ద్గురుపాదుకామ్॥ 2

వ్యోమవద్బహిరంతరస్థిత మక్షరం నిఖిలాత్మకమ్
కేవలం పరిశుద్ధ మేకమజన్మ హి ప్రతిరూపకమ్
బ్రహ్మతత్త్వవినిశ్చయం నిరతానుమోక్ష సుబోధకమ్
ప్రాతరేవహి మానసాంతర్భావయే ద్గురుపాదుకామ్॥ 3

బుద్ధిరూపమబుద్ధికం త్రితయైకకూట నివాసినమ్
నిశ్చలం నిరతప్రకాశక నిర్మలం నిజమూలకమ్
పశ్చిమాంతర ఖేలనం నిజశుద్ధ సంయమి గోచరమ్
ప్రాతరేవహి మానసాంతర్భావయే ద్గురుపాదుకామ్॥ 4

హృద్గతం విమలం మనోజ్ఞ విభాసితం పరమాణుకమ్
నీలమధ్య సునీల సన్నిభ మాదిబిందు నిజాంశుకమ్
సూక్ష్మకర్ణిక మధ్యమస్థిత విద్యుదాది విభాసితమ్
ప్రాతరేవహి మానసాంతర్భావయే ద్గురుపాదుకామ్॥ 5

పంచపంచ హృషీక దేహ మనశ్చతుష్క పరస్పరమ్
పంచభూతక కామషట్క సమీర శబ్దము భేతరమ్
పంచకోశ గుణత్రయాది సమస్తధర్మ విలక్షణమ్
ప్రాతరేవహి మానసాంతర్భావయే ద్గురుపాదుకామ్॥ 6

పంచముద్రి సులక్ష్యదర్శన భావమాత్ర నిరూపణమ్
విద్యుదాది ధగద్ధగిత్వరుచి ర్వినోద వివర్ధనమ్
చిన్మఖాంతర వర్తనం విలసద్విలాస మమూయకమ్
ప్రాతరేవహి మానసాంతర్భావయే ద్గురుపాదుకామ్॥ 7

పంచవర్ణ శుచిర్విచిత్రి విశుద్ధతత్వ విచారణమ్
చంద్రిసూర్యచిదగ్ని మండల మండితం ఘనచిన్మయం
చిత్కళా పరిపూర్ణమంతర చిత్సమాధి నిరీక్షణమ్
ప్రాతరేవహి మానసాంతర్భావయే ద్గురుపాదుకామ్॥ 8

హంసచార మఖండనాద మనేకవర్ణ మహూపరమ్
శబ్దజాలమయం చరాచర జంతుదేహ నివాసినమ్
చక్రిరాజమనాహ తోద్భవ మేకవర్ణ మతఃపరమ్
ప్రాతరేవ హి మానసాంతర్భావయే ద్గురుపాదుకామ్॥ 9

జన్మకర్మ విలీనకారణ హేతుభూత మభూతకమ్
జన్మకర్మ నివారకం రుచిపూరకం భవతారకమ్
నామరూప వివర్జితం నిజనాయకం శుభదాయకమ్
ప్రాతరేవహి మానసాంతర్భావ యేద్గురుపాదుకామ్॥ 10

త ప్తకాంచన దీప్యమాన మహోణుమాత్రిమరూపకమ్
చంద్రికాంతర తారకై రవ ముజ్వలం పరమాస్పదమ్
నీలనీరదమధ్య మస్థిత విద్యుదాధి విభాసితమ్
ప్రాతరేవహి మానసాంతర్భావయే ద్గురుపాదుకామ్॥ 11

స్థూలసూక్ష్మ సకారణాంతర ఖేలనం పరిపాలనం
విశ్వతైజస ప్రాజ్ఞచేత సమంతరాత్మ నిజాంశుకమ్
సర్వకారణ మీశ్వరం నిటలాంతరాళ విహారకమ్
ప్రాతరేవహి మానసాంతర్భావయే ద్గురుపాదుకామ్॥ 12

ఓం

శివ తాండవ స్తోత్రము

ఓం జయ గంగాధర, హరశివజయ గిరిజాధీశ । శివజయ గౌరీనాథ । త్వం మాం, పాలయ నిత్యం కృపయాజగదీశ । ఓం హరహరహర మహాదేవ్॥ 1

కైలాసే గిరిశిఖరే, కల్పద్రుమవిపినే । శివకల్పద్రుమవిపినే। కుంజతిమధుకరపుంజే, కుంజవనేగహనే । కోకిలకూజతి ఖేలతి హంసావళి లలితా । శివహంసావళి లలితా । రచయతి కలాకలాపం, నృత్యతి ముదసహితా । ఓం హర ॥హరహర మహాదేవ్॥ 2

తస్మిన్ లలితసుదేశే శాలామణి రచితా । శివశాలా మణి రచితా । తన్మధ్యే హరనికటే, గౌరీముద సహితా । భూషణ భూషిత దేహా రమయతినిజరమణం । శివ రమయతి నిజరమణం । బ్రహ్మేంద్రాదిసురేశారాధిత సచ్చరణం । ఓం హర । హరహర మహాదేవ్॥ 3

విబుధవధూర్బహు నృత్యతి హృదయాహ్లాదయుతం శివ హృదయాహ్లాదయుతం । గాయతి కిన్నర రాజః సప్త స్వరరచితం । ధినకత థైథై ధినకత మృదంగనాద యతే శివమృదంగ నాదయుతే । క్వణక్వణ లలితావేణుః మధురం నాదయతే । ఓం హర ॥హరహరమహాదేవ్॥

రుణరుణ చరణే రచియత, నూపురముజ్జ్వలితం । శివనూ పురముజ్జ్వలితం చక్రావర్తే, భ్రమయతి కురుతే తాంధి కతాం । లుపచుపతాలం నాదయతే, శివతాలం నాద యతే । అంగుష్ఠాంగుళినాదం లాస్యకతాం కురుతే।ఓం హర ॥హరహర మహాదేవ్॥ 5

కర్పూరద్యుతి గౌరం పంచానన సహితాం । శివపంచానన సహితా । త్రినయన శశిధర మౌళిం, విషధర కంఠ యుతం । సుందర జటాకలాపం । పావక యుతఫాలం డమరుత్రిశూలపినాకం కరధృత నృకపాలం। ఓం హర హరహర మహాదేవ్॥ 6

శంఖనినాదం కృత్వా ఝల్లరి నాదయతే, శివఝల్లరి నాద యతే । నీరాజయతే బ్రహ్మా నీరాజయతే విష్ణు ర్వేదరు

చాం । పఠతే ఇతి మృదుచరణ సరోజం హృత్కమలే ధృత్వా । అవలోకయతి మహేశం । శివలోకయతి సురేశం । కామాదిం హిత్వా ॥ ఓం హరహరహర మహాదేవ్॥ 7

మానవ కపాలమాలం పన్నగవర కలితం । శివపన్నగ వరకలితం । వామవిభాగే గిరిజారూపం బహులలితం । సకలశరీరే శిరసి చ కృతభస్మాభరణం । ఇతి వృషభ ధ్వజరూపం । హర శివశంకరరూపం । తాపత్రయ హరణం । ఓం హరహరహర మహాదేవ్॥ 8

ధ్యానంసంధ్యాసమయే శుచిహృదయే కృత్వా। శివ శుచిహృదయే కృత్వా । స్థాణుం గిరిజానాథం గిరీశం హ్యాభి నత్వా । ప్రతిదినమేవం పఠనం భక్త్యాయఃకురుతే । శివభక్త్యాయః కురుతే శివసాయుజ్యం గచ్ఛతి । భక్త్యాయః శృణుతే । ఓం హరహరహర మహాదేవ్॥ 9

శ్రీ రామ పాదుకా స్తవము

శ్లో॥ మంగళం కోసలేంద్రాయ మహనీయ గుణాబ్ధయే,
చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మంగళమ్.
వేదవేదాంత వేద్యాయ మేఘశ్యామల మూర్తయే,
పుంసాంమోహన రూపాయ పుణ్యశ్లోకాయ మంగళం.1

లోకత్రాణానుకారీ దశవదనశిరఃపంక్తివిచ్ఛేదకారీ
లంకాలంకారహారీ భృగుతనయ మనస్సర్వగర్వాపహారీ,
సీతా సీమంతకారీ మణిమయమకుటో దివ్యకోదండ ధారీ
శ్రీరామః పాపహారీ శమయతు దురితం భూమిభారాపహారీ.

తా॥ లోకమునందు భక్తులను రక్షించుటకై మానవాకారమై అష్ట కల్యాణ గుణములతో సలంకరింపబడిన వాడును, పది శిరస్సులుగల రావణుని సంహరించిన వాడును, లంకయొక్క అలంకారమును హరించినవాడును, పరశురాముని గర్వమును నశింప జేసినవాడును, సీతను ఆనందింప చేసినవాడును, నవరత్నములతో గూడిన కిరీటము గలవాడును, దివ్యమైన ధనుస్సును ధరించినవాడును, భక్తుల పాపముల నశింపచేసి భూభారమును తగ్గించిన వాడును అయిన శ్రీరామమూర్తిని ఎల్లప్పుడు ధ్యానించుచున్నాను.

ధ్యాయేత్వాం హృదయాంబుజే రఘుపతిం విజ్ఞానదీపాకురం
హంసోహంస పరంపరాదిమహిమాధారం జగన్మోహనమ్,
హస్తాంభోజ గదాబ్జచక్రయుతుజం పీతాంబరం కౌస్తుభం
శ్రీవత్సం పురుషోత్తమం మణినిభం రామం భజే తారకమ్.

తా॥ ఎవరు రామా యను రెండక్షరముల రహస్యమును దెలిసికొని ధ్యానించుచున్న భక్తుల హృదయమందు జ్ఞానజ్యోతియై ప్రకాశించువాడును, సమస్తమునకు ఆధారమై జగముల మోహింపజేయువాడును, పద్మముల వంటి చేతులయందు శంఖ, చక్ర, గదా, పద్మముల ధరించిన వాడును, శ్రీ కౌస్తుభమును ధరించినవాడు, పీతాంబరము ధరించినవాడును, నీలమేఘము

వంటి శరీరము గలవాడును, అయిన శ్రీరామమూర్తిని నాహృదయ
పద్మమున ప్రతిష్ఠింపజేసికొని ఎల్లప్పుడును సోహం, సోం సోహం
అను మంత్రముచే ధ్యానించుచుందును.

ముక్తేర్మూలం మునివర హృదానందకందం ముకుందం
కూటస్థాఖ్యం సకలవరదం సర్వచైతన్యరూపమ్,
నాదాతీతం కమలనిలయం నాదనాదాంతతత్త్వం
నాదాతీతం ప్రకృతిరహితం రామచంద్రం భజేఽహమ్.

తా॥ అనన్యభక్తితో ధ్యానించుచున్న భక్తుల హృదయపద్మ
మునందు నివసించి ఆనందింపజేయువాడును, ముకుందుడును,
ఆత్మస్వరూపుడై నివసించు కూటస్థుడును, భక్తులకోర్కెలను నెర
వేర్చువాడును, నాదనాదాంతము గలవాడును, ప్రకృతిరహితు
డును, జ్ఞానస్వరూపుడగు శ్రీరామమూర్తిని ఎల్లప్పుడును ధ్యానిం
చుచున్నాను.

ఓతప్రోతసమస్తవస్తునిలయం చోంకారబీజాక్షరం
ఓంకారప్రకృతిం షడక్షరహితం చోంకార కందాంకురమ్,
ఓంకారస్ఫుటభూర్భువస్సువరితం త్ర్యేకుత్రియారాధితం
ఓంకారోజ్జ్వలసింహపీఠనిలయం రామంభజేతారకమ్,

తా॥ పిపీలికాది బ్రహ్మపర్యంతము ప్రపంచమునందుగల
చరాచరముల యందును, ఆత్మస్వరూపుడై నివసించువాడును,
క్షరాక్షర స్వరూపుండును, ఓంకార స్వరూపుండును, షడాక్షరము
లతో గూడిన మంత్రముచే ధ్యానింపదగినవాడును, ఓంకారము
నకు మూలమైనవాడును, భూః భువః, సువః అను వ్యాహృతు

లతో గూడినవాడును, దేవతలచేతను, సిద్ధులచేతను, మానవుల చేతను, ధ్యానింపదగినవాడును, ఓంకారమను సింహాసనమందు ప్రకాశించువాడును అయిన శ్రీరామమూర్తిని ధ్యానించుచున్నాను.

భ్రూమధ్యేనిగమాగమోజ్జ్వలపదే చంద్రేగ్ని త్రిమార్గాంతరే
నిర్ద్వంద్వే నిఖిలార్థతత్త్వవిలసత్సూక్ష్మే సుషుమ్నాముఖే,
ఆసీనం ప్రళయార్క భాసురపరంజ్యోతి స్స్వరూపాత్మకం
వర్ణాభ్యంచిత మోక్షలక్ష్మి సహితం రామం భజే తారకమ్.

తా॥ వేదశాస్త్రములచే తెలియదగిన ఓంకారస్వరూపుడును, చంద్రసూర్యాగ్నులను ప్రకాశింపజేయువాడును, సూక్ష్మస్వరూపముతో నిఖిలార్థములను ప్రకాశింపజేయువాడును, భ్రూమధ్యమున దృష్టినిలిపి అంతరదృష్టిచే దర్శింపదగినవాడును, సుషుమ్నాది నూర్ధ్వముఖంబున పరంజ్యోతి స్వరూపుడై సమస్తగుణములచే కొండాడబడుచున్న మోక్షలక్ష్మితోగూడి ఆనంద స్వరూపుడైన తారక రామమూర్తిని ధ్యానించుచున్నాను.

వందే రామ మనాదిపూరుష మజం వందే రమానాయకం
వందే హారకిరీటకుండలధరం వందే సునీలద్యుతిమ్,
వందే చాపకలంబకోజ్జ్వలకరం వందే జగన్మంగళం
వందే పఙ్క్తిరథాత్మజం మమగురుం వందే సదా రాఘవమ్,

తా॥ ఆదిమధ్యాంతములు లేనివాడును, పుట్టుకలేనివాడును మోక్షలక్ష్మికి నాయకుడును, మకరకుండల కిరీట కేయూర హార ములతో శోభించు చుండువాడును, మంచి నీలములవంటి కాంతి గలవాడును, ధనుర్బాణములు ధరించిన జగన్మోహన మంగళ

స్వరూపుడును నాకు సద్గురుమూర్తి అయిన రఘురాముని ధ్యానించుచున్నాను.

వందే శౌనకగౌతమాద్యభినుతం వందే ఘనశ్యామలం
వందే తారకపీఠమధ్య నిలయం వందే జగన్నాయకమ్,
వందే భక్తజనౌఘదైవతతరుం వందే ధనుర్వల్లభం
వందే తత్త్వమసీతివాక్యజనకం వందే సదారాఘవమ్.

తా॥ శౌనకాది మహామునులచేతను, గౌతముడు మొదలగు తపోనిధులచేతను కొనియాడబడువాడును, మేఘముపలె నల్లని చాయగలవాడును, రెండక్షరములచే కూడిన తారకమను పీఠ మధ్యమున ప్రకాశించువాడును, సకలలోకములకు నాయకుడును, తన్ను నమ్మినభక్తులకు కల్పవృక్షమువంటి వాడును, "తత్త్వమసి" యను రూపము గలవాడును, ధనుస్సును ధరించిన నా సద్గురుమూర్తియగు రామమూర్తిని ధ్యానించుచున్నాను.

వందే సూర్యశశాంకలోచనయుగం వందే జగత్పావనం
వందే పత్రి సహస్రపద్మనిలయం వందే పురారిప్రియం
వందే రాక్షసవంశనాశనకరం వందే సుధాశీతలం
వందే దేవకపీంద్రకోటి వినుతం వందే సదా రాఘవమ్.

తా॥ సూర్యచంద్రులతో సమానమైన కన్నులు గలవాడును లోకములను పవిత్రము జేయువాడును, సహస్రదళముల మధ్య మందు ప్రకాశించుచున్న మహేశ్వరుడును, రాక్షసాధములను నశింపజేసి, చల్లని చూపు గలవాడును, వానరులుగా అవతరించిన కోట్లకొలది దేవతలచే కొనియాడబడువాడును అయిన శ్రీరామ మూర్తిని ఎల్లప్పుడును ధ్యానించుచున్నాను.

వందే సాగర గర్వభంజక శరం వందే జగజ్జీవనం
వందే కౌశికయాగ రక్షణకరం వందే గురూణాం గురుమ్.
వందే బాణశరాసనోజ్జ్వలకరం వందే జటావల్కలం
వందే లక్ష్మణభూమిజాన్విత మహం వందే సదా రాఘవమ్.

తా॥ సముద్రుని గర్వము నణచినవాడును, సకలలోకము లను రక్షించువాడును, విశ్వామిత్రుని యాగసంరక్షణ చేసినవాడును, గురువులకు గురువై, జడలు, నారవస్త్రములు ధరించి శరచాపములు, హస్తముల ధరించి సీతాలక్ష్మణ సహితుడై ప్రకాశించు రఘురాముని ధ్యానించుచున్నాను.

వందే పాండర పుండరీకనయనం వందేఽబ్జబింబాననం
వందే కంబుగళం కరాబ్జయుగళం వందే లలాటోజ్జ్వలం,
వందే పీతదుకూల మంబుదనిభం వందే జగన్మోహనం
వందే కారణమానుషోజ్జ్వలతనుం వందే సదా రాఘవం.

తా॥ తెల్లని తామరకములములవంటి కన్నులు గలవాడును చంద్రబింబముతో సమానమైన ముఖము గలవాడును, శంఖము వంటి కంఠము గలవాడును, పద్మములవంటి చేతులుగలవాడును, ఫాలనేత్రమువంటి బొట్టుచే ప్రకాశించువాడును, పీతాంబరము ధరించినవాడును, నీలమేఘమువంటి కాంతితోగూడిన శరీరము గలవాడును, జగత్తును మోహింపజేయువాడును, మానవ రూపము ధరించి ప్రకాశించుచున్న రఘురాముని ఎల్లప్పుడు ధ్యానించుచున్నాను.

వందే నీల సరోజకోమలరుచిం వందే జగద్వందితం
వందే సూర్యకులాబ్ధికౌస్తుభమణిం వందే సురాధిరాతమ్,
వందే పాతకపంచకప్రహరణం వందే జగత్కారణమ్
వందే వింశతి పంచతత్త్వరహితం వందే సదా రాఘవమ్.

తా॥ నల్లని కలువవలె కోమలమైన కాంతి గలవాడును, లోకములచే స్తుతింపదగినవాడును, పూజింపదగినవాడును, సూర్య వంశ మను కౌస్తుభమణితో సమానముగ ప్రకాశించువాడును, పంచమహాపాతకముల హరింపజేయువాడును, లోకములను, సృష్టికి కారణమై ఇరువదిఅయిదు తత్వములతో గూడిన ప్రకృతికి అతీతమై ప్రకాశించు రఘురాముని ఎల్లప్పుడును ధ్యానించు చున్నాను.

వందే సాధకవర్గ కల్పకతరుం వందే త్రిమూర్త్యాత్మకం
వందే నాదలయాంతరస్థలగతం వందే త్రివర్గాత్మకమ్,
వందే రాగవిహీనచిత్తసులభం వందే సభానాయకం
వందే పూర్ణదయామృతార్ణవ మహం వందే సదా రాఘవమ్.

తా॥ సాధులపాలిటి కల్పవృక్షమును, త్రిమూర్తి స్వరూపుండును, నాద లయ మధ్యస్థలమందు సూక్ష్మరూపుడును, ధర్మార్థ కామ మోక్షస్వరూపుడును, రాగద్వేషములులేని నిర్మలమనస్సు గలవాడును, భక్తులకు సులభుడును, సభానాయకుడై ప్రకాశించు వాడును, పరిపూర్ణ ప్రేమ యనెడు యమృతమునకు దయాసముద్రుడును అయిన శ్రీరామమూర్తిని ధ్యానించుచున్నాను.

వందే సాత్త్వికతత్త్వముద్రితతనుం వందే సుఖాదాయకం
వందే చారుచతుర్భుజం మణినిభం వందే షడబ్జస్థితం,
వందే బ్రహ్మపిపీలికాదినిలయం వందే విరాడ్విగ్రహం
వందే పన్నగతల్పశాయిన మహం వందే సదా రాఘవం.

తా॥ శుద్ధ సాత్త్వికగుణముచే ప్రకాశించుచున్న శరీరము గలవాడును, శాశ్వతమైన మోక్షసుఖము నిచ్చువాడును, చతుర్భుజములు గలవాడును, నవరత్నములతో సమానముగా ప్రకాశించువాడును, షట్చక్రముల కాధారమై, సమస్తలోకములను తన కుక్షియందు నివసింపజేసికొని విరాట్స్వరూపుడై, శేషతల్పము నందు పరుండువాడును, అయిన శ్రీరామమూర్తిని ఎల్లప్పుడును ధ్యానించుచున్నాను.

అచింత్య మవ్యక్త మనంతరూప
మద్వైత మానంద మనాది గమ్యం,
పుణ్యస్వరూపం పురుషోత్త మాఖ్యం
రామం భజే రాఘవ రామచంద్రం.

తా॥ ఆలోచింపరానివాడును, తెలియవగినవాడును, అంతము లేని రూపము గలవాడును, తనకు రెండవది లేనివాడును, ఆనంద స్వరూపుడును, ఆదిలేనివాడును, ఆనందము పొందవగినవాడును, పుణ్యస్వరూపుడును, పురుషోత్తముడును అగు శ్రీరామ చంద్ర ప్రభువును ధ్యానించుచున్నాను.

నమో నమ స్తేఽఖిల పూజితాయ
నమో నమశ్చంద్ర నిభాననాయ,

నమో నమస్తే రఘువంశజాయ
నమోస్తు రామాయ సలక్ష్మణాయ.

తా॥ ఎల్లరచేతను పూజింపబడువాడును అయిన రఘురామునికి నమస్కరించుచున్నాను. చంద్రునితో సమానమైన మోము గలవాడును అయిన రామా! నీకు నమస్కారము. రఘువంశోద్ధారకుడవై అవతరించిన రామమూర్తీ! నీకు నమస్కారము. ఎల్లప్పుడును లక్ష్మణునితో గూడియుండు రఘుకులతిలకా! ఓ రామచంద్రమూర్తీ! నీకు నమస్కరించుచున్నాను.

శ్రీరామ పాదుకా స్తవము

సంపూర్ణము

మహా వాక్యములు.

అష్టోత్తర శత మనన స్తోత్రము.

అహమేకోపి సూక్ష్మంచ జ్ఞాతా సాక్షీ సదా వ్యయః 1
బ్రహ్మైవాహం మనశ్శాంత సచ్చిదానంద లక్షణః 2
నిర్వికారో నిరాకారో నిరవద్యోహమద్వయః 3
నిరామయో నిరాభాసో నిర్వికల్పో హమాతతః 4
నిర్గుణో నిష్క్రియో నిత్యోనిత్య ముక్తోహ మచ్యుతః 5
నిర్మలో నిశ్చలోనంతః శుద్ధోహ మజరో మరః 6

అహ మాకాశ వత్సర్వం బహింతర్గతోచ్యుతః 7
సదా సర్వ సమస్సిద్ధో నిస్సంగో నిర్మలోచలః 8
అసంగోహ మనంగోహ మలింగోహ మభంగురః 9
ప్రశాంతోహ మనంతోహ మమలోహం చిరంతనః 10
అకర్తాహ మభోక్తాహ మవికారోహ మక్రియః 11
శుద్ధబోధస్వరూపోహం కేవలోహం సదాశివః 12
నిత్యశుద్ధ విముక్తోహం అఖండానంద మద్వయః 13
సాక్ష్యహం సర్వదా నిత్య శ్చిన్మాత్రోహం సదాశివః 14
సర్వోపాధి వినిర్ముక్తం సదా ద్వైత మానందం నిజబోధః
అవస్థాత్రయ భావాభావసాక్షీస్వయం సత్తామాత్రః 16
సదా సర్వగతో దేవః స్థిరః పూర్ణో నిరంతరః 17
అహమాత్మా నిరాకార స్సర్వవ్యాపి స్వభావతః 18
బ్రహ్మైవాహం సదాద్వైతం శుద్ధజ్ఞాన నిర్మలః 19
అహమేవ సదానంద శ్శుద్ధో విజ్ఞాన విగ్రహః 20
నిత్యం సుఖం నిష్కల మప్రమేయం అరూప మవ్యక్తః 21
అనాఖ్యమవ్యయం జ్యోతిస్స్వయం స్వప్రకాశైకరూపః 22
జ్ఞాతృ జ్ఞాన జ్ఞేయ శూన్యం సత్యబోధ సుఖరూపః 23
నిర్వికల్పం కేవల చిన్మాత్రోహం అపరోక్ష స్వరూపః 24
ఆధారాధేయరూపోహం అవృత్తి వృత్తిసాక్షి చైతన్యరూపః
అహమేకం మిదం విశ్వం వ్యోమాకారం నిరంతరః 26
నిత్యానందైకరసంపరిత్య గభిన్నం దేహత్రయవిలక్షణః 27
అనాదితత్వం త్వమహ మిద మద ఇతి కల్పనాదూరః 28

రూపం నాహం నామ నాహం నకర్మ సచ్చిదానందరూపః
సర్వత్ర్రి సర్వదా సర్వమహ మేకో నిరంతరః 30
తత్వమసీత్యాది మహావాక్య లక్ష్యార్థ స్వరూపః 31
వ్యష్టి సమష్ట్యుపాధిరహిత బోధానంద ఘనస్వరూపః 32
నిష్కళంకో నిరంజనో నిర్వికల్పో నిరాఖ్యాత శ్శుద్ధః 33
శాశ్వతానంద రూపోహం సర్వవేదాంత వేద్యః 34
అప్రమేయం అమృతత్వం మనోవాచామగోచరః 35
అవ్యక్తాది సృష్టి ప్రపంచేషు వ్యాప్య పూర్ణ మవినాశః 36
సూక్ష్మా త్సూక్ష్మతర పరంజ్యోతీరూపం పరమపురుషః 37
పురాణోరణురూపోహం ఆదిమధ్యాంత విహీన మేకః 38
ప్రణవస్వరూపోహం అద్వితీయ మనపద్య మసంగః 39
ప్రజ్ఞానైక రసోహం జ్ఞాతృ జ్ఞానం జ్ఞేయ విహీనపరః 40
న బద్ధోనైవ ముక్తోహం స్వభావనిర్మల బ్రహ్మపురుషః 41
అహం బ్రహ్మాస్మీత్యాకారం సత్య బుద్ధ ముక్తః 42
అచింత్య మవ్యక్త మనంతరూపం స్వయంబ్రహ్మమయః 43
నజాతోహం మృతో వాపి నమేకర్మ నిరాశ్రియః 44
చిదానంద మరూప మద్భుతోహం త్రిపరిచ్ఛేద వర్జితః 45
పరసచ్చిత్సుఖరూపోహం అమాయం సర్వాఖ్యారహితః 46
సర్వేంద్రియ వివర్జితం నిత్యకైవల్యం సదాత్మరూపః 47
అకార ఉకారో మకారజ్యోతిర్ జ్యోతి స్వయం జ్యోతి
ర్మయః 48

సద్ఘనం చిద్ఘనం నిత్యమానంద ఘనం పరికృతే సాక్షి
రూపః 49
సజాతీయ విజాతీయ స్వగతభేదరహిత పూర్ణాకారః 50
బ్రహ్మైకరూపోహం సదా విముక్తోస్మి సద్వైకరూపః 51
వ్యోమేవపూర్ణోస్మి విమలోస్మి చిదేవ కేవలః 52
విదేహం గగనాకారం నిత్యవిశుద్ధ స్వభావతః 53
కేవలం అద్వితీయం బ్రహ్మైవాహం వేద్య వేదకవర్జితః 54
దహనపవనహీనం సలిల పృధ్వీహీనం విజ్ఞాన మేకః 55
జ్ఞానామృతం శుద్ధమతీంద్రియోహం నచ భూతసంఘః 56
పూర్ణోఽనిత్యయేక శ్శివోహం ధారణా ధ్యాన నిర్ముక్తః 57
మోక్షానందైక సింధురేవాహం సూక్ష్మోహ మక్షరః 58
విగళిత గుణజాల కేవలాత్మాహం సర్వసాక్షి స్వరూపః 59
కూటస్థ చేతనోహం స్వస్వరూపం వేద వేదాంత లక్ష్యః 60
నిర్మల నిర్వాణమూర్తి రేవాహం నిరపాయ వోహ మజః 61
అహంధ్యాతా పరంధ్యేయ మఖండ ఖండరహితః సర్వ
మేకః 62
కేవల సన్మాత్రసార భూతోహం నిజబోధ స్వతంత్రితః 63
పరమానందైక భూమోహం అఖండానందపూర్ణః 64
బుద్ధోముక్తోయ మద్భుతాత్మాహం శుద్ధోహామద్వయః 65
ఏకోహం సంపూర్ణ భావాభావవిహీన కైవల్యజ్యోతిర్మయః
శాశ్వతవిజ్ఞాన సమరసాత్మాహం స్వభావ నిర్మలః 67

అనంత సహరస మేకోహం భోజ్యం భోక్తా భోగశ్చ
విలక్షణః 68
ఆదిశూన్యోహం నిరుపమం త్రిపుటీశూన్యం అశూన్యః 69
స్వరూపనిర్వాణ మయోహం బహిరంతరవర్జిత సర్వసమః
కేవలతత్వ నిరంజనోహం సదా లక్ష్యాలక్ష్య వివర్జితః 71
శుద్ధాద్వైత పరాత్పరోహం నిత్యనిర్మల నిశ్చల గగనాకారః
సహజానందోహం గమనాగమన వినిర్ముక్తో నిర్వికల్పో
నిరాకులః 73
భావాభావ వినుర్ముక్త మంతరాళం దినరాత్రి భేద విపర్జితః
నిర్గుణం శుద్ధ మవ్యయం అశరీరం సమం తత్వం సర్వ
బ్రహ్మమయః 75
చైతన్యం దోషరహితం సర్వజ్ఞం పూర్ణమేవాహం గగ
నోపమః 76
సర్వవివర్జిత సర్వసమోహం కారణకార్య విహీనసమః 77
గురుశిష్య వివర్జిత తత్వపదోహం నిరంతర సర్వ శివః 78
ద్వైతాద్వైత వివర్జితోహం నిత్యముక్త పురుషోహ కేవలః 79
అహమేవ సదా సర్వమేకం నిరంతరం సర్వమాత్మైవ 80
అహమేవ సదా నిత్యో క్షుత్పిపాసాది షడూర్మిదూరః 81
అపాణి పాదోహ మవాగ చక్షుర ప్రాణ విచిత్ర పురాతనః
నిత్యోహం విశుద్ధాంతఃకరణ ముముక్షు జనానుభవవేద్యః 83
అవ్యయం అఖిలోపాధి వినిర్ముక్తం అనాద్యనంతం శుద్ధం
శివం శాంతః 84

దేశకాల వస్తు పరిచ్ఛేద రాహిత్య చిన్మాత్రం సూక్ష్మతత్వ
రహస్యః 85

ఉత్పత్తివినాశ షడ్భావ వికారాది రహితోహం అనిధి
వినిర్ముక్తపరః 86

సత్యం జ్ఞాన మనంతం ఆనందం సర్వశరీరోపాధ్యః 87

సర్వాత్మా సర్వరూప శ్చ సర్వాతీతోహం అనంత మవ్యయః
సర్వకల్పనాధిష్ఠానం సర్వప్రకాశకం సర్వగతం
నిరావరణచిన్మాత్రః 89

నిర్విశేష చిన్మాత్రోహం సదద్వైత మానందం సర్వ
జగదానంద లక్షణః 90

అనిర్వచనీయ స్వయంజ్యోతి స్స్వరూపోహం నిరతిశయాః
ప్రమేయాది త్రియసాక్ష్యహం సూక్ష్మం ప్రమేయాది
విలక్షణః 92

యద్వాచానభ్యుదితం యేనవాగభ్యుద్యతేతదేవాహ మూతతః
యన్మనసానమనతే యేనాహుర్మనో మతం తదేవాహ
మద్వయః 94

యచ్చక్షుషా న పశ్యతియేన చక్షూంషి పశ్యతి తవాహ
మచ్యుతః 95

యచ్ఛ్రోత్రేణ న శృణోతి యేన శ్రోత్ర మిదం శృతం
తదేవాహ సర్వగతః 96

యత్ప్రాణేన న ప్రాణితి యేన ప్రాణః ప్రణీయతే
తదేవాహ మనామయః 97

సర్వత్రి మఖండైక రసోహం గగనాకారం అహ
మేకోనిరంజనః 98
నేతి నేతీతి నేతీతి శేషితం యత్పరం పదం తదస్మి
పరాపరః 99
స్థాణుర్నిత్య సదానంద శుద్ధో జ్ఞానమయో మలః 100
ఆకాశవన్నిర్మల నిర్వికల్ప నిస్సీమ నిష్పంద ననిర్వికారః
అద్వితీయ పరిచ్ఛిన్న సచ్చిదానంద మూర్తిః 102
నిత్యానందో నిత్యదాతా నిర్మలోహం చిదాత్మస్వరూపః 103
జాగ్రత్స్వప్న సుషుప్త్యాది ప్రపంచం యత్ప్రకాశతే
తదేవాహ నిరాకులః 104
ప్రిజ్ఞానమేవత ద్బ్రహ్మే త్యుపదేష్టాహ మీశ్వరః 105
బోధానందైకమూర్తి రేవాహం కేవలాఖండ చిన్మాత్రరూపః
ఆత్మాహం సర్వభూతానాం విభుస్సాక్షీ న సంశయః 107
జ్ఞానామృతం శివోహం బ్రహ్మైవాహం సచ్చిదానంద
రూపః 108

హరిః ఓమ్.

శ్రీ దక్షిణామూర్తి స్తోత్రము

ఓమ్ స్ఫటికరజితవర్ణం మౌక్తికీ మక్షమాలామ్
అమృతకలశవిద్యాం జ్ఞానముద్రాం కరాగ్రే
దధతమురగకక్ష్యం చంద్రచూడం త్రినేత్రమ్
విధృత వివిధభూషం దక్షిణామూర్తి మీడే ॥౧॥

తా॥ స్ఫటిక రజితములవంటి స్వచ్ఛమైన వర్ణము గలవాడును, ముత్యములతో చేయబడిన జపమాలను ధరించినవాడును, అమృతకలశము గైకొనిన వాడును, విద్యానిధియు, హస్తముల చివర చిన్ముద్ర ధరించినవాడును, కక్ష్యభాగమున సర్పములు గలవాడును, శిరస్సుపై చంద్రుడు యొప్పుచున్న వాడును, త్రినేత్రుడును, పెక్కు భూషణముల ధరించినవాడు నగు శ్రీ దక్షిణామూర్తిని స్తుతించెదను.

ఓమ్ ముద్రాం భద్రార్థధాత్రీం స పరశుహరిణం
బాహుభిర్బాహుమేకం । జాన్వాసక్తం దధా
నో భుజగబిలసమాబద్ధకక్ష్యోవటాధః । ఆసీన
శ్చంద్రఖండ ప్రతిఘటితజటాక్షీర గౌరస్త్రి
నేత్రో । దద్యాదాద్య శ్శుకాద్యై ర్మునిభిరభి
వృతో భావశుద్ధిం భవో నః ॥౨॥

తా॥ శుభార్థముల నొసంగు చిన్ముద్రను ధరించినవాడును, పరశుహరిణంబుల చేబూనివాడును, మోకాలిపై నొక హస్తము నుంచుకొనిన వాడును, కక్ష్యభాగమున సర్పములచే జుట్టబడిన వాడును, వటవృక్షముక్రింద నాసీనుడును, చంద్రఖండం బొప్పు

చున్నట్టి జటాజూటము గలవాడును, క్షీరమువలె స్వచ్ఛమైన కాంతి గలవాడును, త్రినేత్రుడును, సనాతనుడును, శుకాది మునులచే స్తుతింపఁబడువాడునగు శ్రీ దక్షిణామూర్తి మాకు భావ శుద్ధిని గలుగచేయు గాక !

ఓమ్ భస్మవ్యాపాండు రంగశ్శశికలధరో జ్ఞానము
దాక్షమాలా । వీణాపుస్తై ర్విరాజత్కర కమ
లధరో యోగపట్టాభిరామః । వ్యాఖ్యాపీఠే
నిషణ్ణో మునివరనికరై స్సేవ్యమానః ప్రస
న్నః । సవ్యాళః కృత్తి సావాస్సతత మవతు
నో దక్షిణామూర్తిరీశః ॥ ౩ ॥

తా॥ భస్మధారణచే తెల్లని కాంతిగలవాడును, చంద్రశేఖరుఁడును, జ్ఞానముద్రను చేబట్టినవాడును, జపమాలను ధరించిన వాడును, వీణాపుస్తకములు విరాజిల్లు కరకమలములు గలవాడును, యోగ పట్టాభిషిక్తుడును, భక్తుల హృదయములందు రమించువాడును, వాక్పీఠమున నాసీనుఁడును, శ్రేష్ఠమైన మునుల సముదాయముచే సేవింపబడువాడును, ప్రసన్నచిత్తుడును, సర్పముల ధరించినవాడును, ఏనుగుచర్మము వస్త్రముగా గలవాడును, ఈశ్వర స్వరూపుడు నగు శ్రీ దక్షిణామూర్తి మమ్ము నిరతము బ్రోవుగాక !

ఓమ్ వీణాంకరైః పుస్తకమక్షమాలాం బిభ్రాణ
మభ్రాభగళం వరాఢ్యమ్ । ఫణీన్ద్రకక్ష్యం
మునిభిశ్శుకాద్యైస్సేవ్యం వటాధః కృత
నీడమీడే ॥ ౪ ॥

తా॥ హస్తములయందు వీణ, పుస్తకము, జపమాలను ధరించినవాడును, మేఘకాంతివలె నీలమైన ఉత్తమ కంఠప్రదేశముచే భాసిల్లు వాడును, కక్ష్యభాగమున నాగేంద్రము గలవాడును, శుకాదిమునులచే స్తుతింపబడువాడును, వటవృక్షముక్రింద నివాసమేర్పరచుకొనినవాడు నగు శ్రీ దక్షిణామూర్తిని స్తుతించెదను.

ఓమ్ ముద్రాపుస్తకవహ్నినాగ విలసద్బాహుం
ప్రసన్నాననమ్ । ముక్తాహారవిభూషణం శశి
కళా భాస్వత్కిరీటోజ్జ్వలమ్ । అజ్ఞానాపహ
మాదిమాది మగిమర్థం భవానీపతిమ్ । న్య
గ్రోధాస్త నివాసినం పరగురుం ధ్యాయామ్య
భీష్టాప్తయే ॥౫॥

తా॥ చిన్ముద్ర, పుస్తకము, అగ్ని, సర్పము—ఇవి హస్తములందు గల్గి ప్రకాశించువాడును, ప్రసన్న ముఖుడును, ముత్యాల హారములే భూషణములుగా గలవాడును, చంద్రకళలచే ప్రకాశించుచున్న ఉజ్జ్వలకిరీటముచే నొప్పువాడును, అజ్ఞానమును బోగొట్టువాడును, ఆదిపురుషుడును, ప్రణవార్థ స్వరూపుడును, పార్వతీపతియు, వటవృక్షము క్రింద నివసించువాడును, పరమగురువు శ్రీ దక్షిణామూర్తిని అభీష్టసిద్ధికొఱకు ధ్యానించెదను.

ఓమ్ యోగీన్ద్రహృదయామ్భోజ నిషణ్ణ మపవర్గ
దమ్ । నమామి దక్షిణామూర్తిం ప్రణవా
త్మ స్వరూపిణమ్ ॥౬॥

తా॥ యోగీంద్రుల హృదయకమలముల వసించువాడును మోక్షము నొసంగువాడును, ప్రణవాత్మస్వరూపుడునగు శ్రీదక్షిణామూర్తికి నమస్కరించెదను.

ఓమ్ నమో బ్రహ్మాదిభ్యో బ్రహ్మవిద్యా సంప్ర
దాయకర్తృభ్యో । వంశఋషిభ్యో మహద్భ్యో
నమో గురుభ్యః ॥౭॥

తా॥ చతుర్ముఖ బ్రహ్మ మొదలుగాగల బ్రహ్మవిద్యా సంప్రదాయ కర్తలును, ఋషివంశీయులు నగు గురువులకు నమస్కారము.

ఓమ్ నమశ్శ్రుతిశిరః పద్మషండమార్తాండ మూర్తయే
బాదరాయణ సంజ్ఞాయ మునయే శివవేశ్మనే ॥8॥

తా॥ ఉపనిషత్తులను పద్మసమూహమునకు సూర్యుడును, బాదరాయణుడను పేరుగలవాడును, మంగళత్వమునకు నిలయుడును నగు శ్రీ వ్యాసమునికి నమస్కారము.

ఓమ్ నారాయణం నమస్కృత్య నరంచైవ నరో
త్తమమ్ । దేవీం సరస్వతీం వ్యాసం తతో
జయముదీరయేత్ ॥9॥

తా॥ శ్రీమన్నారాయణునకును, నరులలో నుత్తమునకును, శ్రీ సరస్వతీ దేవికిని, శ్రీ వ్యాసభగవానునకును నమస్కరించి ఆ పిదప జయమును చెప్పుచున్నాను.

ఓమ్ హరే రామ హరే రామ రామ రామ హరే
హరే । హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ
హరే హరే ॥౧౦॥

ఓమ్ ఇతిషోడశకం నామ్నాం కలికల్మష నాశనమ్ ।
నాతః పరతరోపాయ స్సర్వవేదేషు దృశ్యతే ॥౧౧॥

తా॥ పదునాఱక్షరములు గల మంత్రము కలికల్మషములను బోగొట్టునదై యున్నది. అట్లు కలికల్మషములను బోగొట్టునదైన మఱియేయుపాయమున్ను దీనికి మించినది సర్వవేదములందును కానుపించుటలేదు.

ఓమ్ హరేర్నామ హరేర్నామ హరేర్నామైవ
కేవలమ్ । కలౌ నాస్త్యేవ నాస్త్యేవ నాస్త్యేవ
గతిరన్యథా ॥౧౨॥

తా॥ కేవలము శ్రీహరి నామముచే దప్ప ఈ కలియుగమున మనుజులకు తరించుటకు వేఱుమార్గము లేదు; ముమ్మాటికిని లేదు.

ఓమ్ శివనామైవ సంసారమహారోగైక శామకమ్ ।
నాన్యత్సంసార రోగస్య శామకం దృశ్యతే
మయా ॥౧౩॥

తా॥ శివనామ మొకటియే సంసారరోగమును శమింపజేయున దగును. అట్లు సంసార రోగమును శమింపజేయునట్టి మఱెద్దియు నాచే గాంచబడలేదు.

ఓమ్ వృత్తిహీనం మనఃకృత్వా క్షేత్రజ్ఞం పరమా
త్మని । ఏకీకృత్య విముచ్యేత యోగోఽయం
ముఖ్య ఉచ్యతే ॥౧౪॥

తా॥ మనస్సును వృత్తిరహితముగాజేసి, క్షేత్రజ్ఞుని (జీవుని) పరమాత్మయందైక్య మొనర్చి, విముక్తి నొందవలయును. ఇదియే ముఖ్యమగుయోగమని వచింపబడును.

ఓమ్ యదా సర్వాణి భూతాని సమాధిస్థో న పశ్యతి ।
ఏకీభూత పరేణాసౌ తదా భవతి కేవలః ॥౧౫॥

తా॥ ఎపుడు సమాధిస్థితియందు సర్వజీవులను పరమాత్మ కంటె అన్యముగ భావించక కేవలము పరమాత్మ స్వరూపము గనే భావించుదురో అపుడే కేవలపరబ్రహ్మస్వరూపు లగుదురు.

ఓమ్ దేహాభిమానపాశేన చిరం బద్ధోఽపి పుత్రిక ! ।
బోధోఽహం జ్ఞానఖడ్గేన తన్నికృత్య సుఖీభవ॥ ·

తా॥ ఓ పుత్రికా ! దేహాభిమానము లను పాశముచే చిరకాలము నీవు బంధింపబడి యున్నావు. నేను చిద్రూపుడ నగు యాత్మను. వివేక ఖడ్గముచే పాశములను ఛేదించివైచి సుఖివి కమ్ము.

ఓమ్ సర్వభూతేషు చాత్మానం సర్వభూతాని చాత్మని ।
సమం పశ్యన్నాత్మయాజీ స్వారాజ్య మధిగచ్ఛతి॥

తా॥ సర్వభూతములందు తన్నును, తనయందు సర్వభూతములను సమముగ భావించునట్టి ఆత్మ స్వారాజ్యమును (మోక్షమును) బడయుచున్నాఁడు.

ఓమ్ యోమాం పశ్యతి సర్వత్ర సర్వంచమయి
పశ్యతి । తస్యాహం న ప్రణశ్యామి స చ
మేన ప్రణశ్యతి ॥౧౮॥

తా॥ అంతట నన్నే గాంచువాడును, నాయందే అంతయు వీక్షించువాడు నగు వానికి నేను కనబడకపోను; అతడు నాకు కనబడకపోడు.

ఓమ్ సర్వేఽత్ర సుఖినస్సన్తు । సర్వేసన్తు నిరా
మయాః । సర్వే భద్రాణి పశ్యన్తు । మా కశ్చి
ద్దుఃఖ మాప్నుయాత్ ॥౧౯॥

తా॥ ఈ ప్రపంచమున సందఱును సుఖమునే పొందుదురు
గాక! సర్వులును దుఃఖరహితు లగుదురుగాక! శుభములనె
గాంచుదురు గాక! ఒకడేని క్లేశముల నొందకుండును గాక!

ఓమ్ సర్వేషాం స్వస్తిర్భవతు । ఓం సర్వేషాం
శాన్తిర్భవతు । ఓం సర్వేషాం పూర్ణంభవతు ।
ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ॥

శంభో! శివ శివ! శివ శివ! శివ శివ! ।
నారాయణ! నారాయణ! నారాయణ! ఓమ్॥

హరిః ఓం.

శ్రీ సూర్యాష్టకమ్

సూర్యనమస్కారము

ఆదిదేవ నమస్తుభ్యం ప్రసీద మమభాస్కర
దివాకర నమస్తుభ్యం ప్రభాకర నమోస్తుతే 1
సప్తాశ్వారథమారూఢం ప్రచండం కశ్యపాత్మజం,
శ్వేతపద్మ ధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్ 2
లోహితం రథమారూఢం సర్వలోక పితామహం,
మహా పాపహరం దేవం తం సూర్యంప్రణమా మ్యహమ్.3
త్రైగుణ్యంచ మహాశూరం బ్రహ్మవిష్ణు మహేశ్వరమ్,
మహా పాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్.4
బృంహితం తేజసాం పుంజం వాయురాకాశ మేవ చ,
ప్రభుస్త్వం సర్వలోకానాం తం సూర్యం ప్రణమామ్యహం.
బంధూక పుష్పసంకాశం హారకుండల భూషితం,
ఏకచక్రధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్. 6
విశ్వేశం విశ్వకర్తారం మహాతేజ ప్రదీపనమ్,
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్.7
శ్రీవిష్ణుం జగతాం నాథం జ్ఞానవిజ్ఞాన మోక్షదమ్,
మహాపాపహరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్.8
అంతర్జ్యోతిర్బహిర్జ్యోతిః ప్రత్యగ్జ్యోతి ర్పరాత్పరః,
జ్యోతిర్జ్యోతి స్స్వయంజ్యోతి రాత్మజ్యోతి శివో஽స్మ్యహం. 9

తా॥ బాహ్యాభ్యంతరములు, ప్రకాశింపజేయు, జ్యోతిస్వరూపుడును, ప్రత్యగాత్మయు, పరాత్పరుడును, (సూర్యాది) జ్యోతులకున్ను జ్యోతియును, స్వయంజ్యోతియును, ఆత్మజ్యోతియును, అయిన శివుడు నేను.

ఆత్మజ్యోతిర్మనోజ్యోతి జ్యోతిశ్చక్షుస్స్వపశ్యతి,
సబాహ్యాభ్యంతర జ్యోతి స్స్వజ్యోతి శివముచ్యతే. 10

తా॥ ఆత్మ జ్యోతి స్వరూపమే, మనస్సు జ్యోతిస్స్వరూపమే, సత్యస్వరూపుడైన పరమాత్మను దర్శించునవి. (జ్ఞానసేత్రము) ఇట్లు జ్ఞానసేత్రముగలవాడు బాహ్యాభ్యంతరములయందు ప్రకాశించు జ్యోతి స్వరూపుడగు శివుడే యగుచున్నాడు. ఆ జ్యోతియే. శివము.

ఆ త్మా ర్ప ణ

భ గ వ న్ని వే ద న.

ఓం భూర్భువ స్సువః । ఓం తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోనః ।
ప్రచోదయాత్ ॥

దేవ సవితః ప్రసువ । సత్యం త్వర్తేన పరిషించామి॥
ఓం ప్రాణాయ స్వాహా । ఓం అపానాయ స్వాహా ।

ఓం వ్యానాయ స్వాహా । ఓం ఉదానాయ స్వాహా ।
ఓం సమానాయ స్వాహా । ఓం బ్రహ్మణే స్వాహా॥

తా॥ పంచ ప్రాణులతో గూడుకొనియున్న ఓం అను పర
మాత్మస్వరూపు డయిన బ్రహ్మముకొఱకు అర్పితం
స్వాహా॥

మంగళమ్

శ్లో॥ మంగళం భగవాన్ శంభో మంగళం వృషభధ్వజః
మంగళం పార్వతీనాథ మంగళం భక్తవత్సలః॥
మంగళం భగవన్ విష్ణో మంగళం మధుసూదన ।
మంగళం పుండరీకాక్ష మంగళం గరుడధ్వజః॥
మంగళం మద్గురుభ్యోస్తు । తద్గురుభ్యోస్తు మంగళం
అస్మత్సర్వ గురుభ్యోస్తు । నిత్యశ్రీర్నిత్య మంగళం॥
మంగళం గురుదేవాయ । మహనీయ గుణాత్మనే ।
సర్వలోక శరణ్యాయ । సాధురూపాయ మంగళమ్ ॥

శ్రీ విష్ణు హారతి

ఆదితాళము.

జయ జగదీశ్వర ఈశ్వర – కరుణానిధే స్వామీ
జయ జయ సబ్ జగపాలక – ప్రభు అంతర్యామీ ॥జయ॥
శ్యామస్వరూప మనోహర – పీత వసన ధారీ
శశిమండల సుఖశోభా – మందహాసన ప్యారీ ॥జయ
శశిమకుట మకరాకృతీ – కుండలకానమే
మస్తక తిలక విరాజే – బనమాలా తనమే ॥జయ
చతురభుజా బాజుబంధ – కంకణ సుఖదాయీ
శంఖ చక్రి గదా పద్మ – బిరాజేకర మాహీ ॥జయ
కటిమే మణిమయ సుందర–మేఖల రాజి రహీ
చరణనమే నూపురధ్వని–చనచన బాజి రహీ ॥జయ
వామ అంకమే కమలా–ముఖ పంకజ సోహే
పీరఖయగళ చ ఛీ సుందర–ఋషిముని మన మోహే
స్వర్ణసింహాసన విస్తర–కోమల సుఖకారీ
శేషనాగ ఫణ ఛత్ర–విరాజే శిరధారీ ॥జయ
గరుడ ఖడే తరజోడే–పార్షదచమరకరే
శివ సనకాదిక నారద–శారద ధ్యానధరే ॥జయ
దీనదయాళ దయానిధే–భక్తజన హితకారీ
శరణాగత ప్రతిపాలక–భవబంధనహారీ ॥జయ

జో జన హరికీ ఆరతీ – ప్రేమసహిత గావే
బ్రహ్మానంద పరమపద – సో నిశ్చయ పావే
జయ జగదీశ్వర ఈశ్వర–కరుణానిధే స్వామీ
జయజయ సబ్ జగపాలక– ప్రభు అంతర్యామీ॥

మంగళము

ఆటతాళం

1. పరాత్పరా పరేశ । పరంధామ మంగళం
సురేంద్ర మౌనివందితా । సుఖాత్మ మంగళం ॥పరా॥
2. అనాధనాథ రక్షకా । అనంత మంగళం
సనాతనా వినోదనా । సుధీర మంగళం ॥పరా॥
3. అఖండ చిత్కళావిలాస। యనఘ మంగళం
అఘోర పాపనాశ జగ ।ద్భరిత మంగళం ॥పరా॥
4. అశేష దుఃఖరహిత । ఆదిదేవ మంగళం
విశేష గ్రహావినాశ । విశ్వేశ మంగళం ॥పరా॥
5. భక్తాంతరంగవాస । పరమపురుష మంగళం
సర్వశక్తి నిలయవాస । విశ్వరూప నీకు మంగళం ॥ప॥
6. ధరణి గీత ఆశ్రిమా । సుధామ నీకు మంగళం
దాస హృదయవాస । చిద్విలాస యిదిగో మంగళం ॥
పరాత్పరా । పరేశ । పరంధామ మంగళమ్॥

నమస్కారము

శ్లో॥ నమస్తే నమస్తే విభో విశ్వమూర్తే,
నమస్తే నమస్తే చిదానందమూర్తే,
నమస్తే నమస్తే తపోయోగ గమ్య.
నమస్తే నమస్తే శ్రుతిజ్ఞానగమ్య.

శ్లో॥ త్వమేవ మాతా చ పితాత్వమేవ,
త్వమేవ బంధుశ్చ సఖా త్వమేవ,
త్వమేవ విద్యా ద్రవిణం త్వమేవ,
త్వమేవ సర్వం మమదేవ దేవ.

శ్లో॥ కాయేన వాచా మనసేంద్రి యైర్వా,
బుధ్యాత్మనావా ప్రకృతే స్వభావాత్,
కరోమి యద్యేత్ సకలం పరస్మై,
నారాయణాయేతి సమర్పయామి.

శ్లో॥ స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం,
న్యాయేన మార్గేణ మహీం మహీశాః,
గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం,
లోకాః సమస్తాః సుఖినో భవంతు.

ఓం సర్వేషాం స్వస్థిర్భవతు,
ఓం సర్వేషాం శాంతిర్భవతు,
ఓం సర్వేశాం పూర్ణం బవతు.

ఓం శాంతిః శ్శాంతిః శ్శాంతిః.

ఓం అని దీర్ఘముగా ఒక నిమిషకాలము మూలాధారమునుంచి శ్వాసముయొక్క సహాయముచేత మెల్లగ ఉచ్చరించుచు సహస్త్రారమునందు లయింపజేయవలయును. ఇట్లు ఓం ఓం ఓం అని మూడుసార్లు ధ్యానించి శాంతి నొందుదురుగాత,

---

భజన.

శ్రీకృష్ణ చైతన్య ప్రభు నిత్యానందం
హరేరాం హరేకృష్ణ రాధే గోవిందం
హేరామ హేకృష్ణ హే వాసుదేవ
హరేరాం హరేకృష్ణ రాధే గోవింద

హేరామ హేకృష్ణ హేజగద్గురో
హరేరాం హరే కృష్ణ రాధేగోవింద
గోవింద గోవింద హరే మురారే
గోవింద గోవింద ముకుంద కృష్ణ

కృష్ణా కృష్ణా గోవిందకృష్ణా
గోవింద గోవింద గోపాలకృష్ణ
కృపానంద ముకుంద మురారే
వామన మాధవ గోవింద
శ్రీధర కేశవ రాఘవ విష్ణో
లక్ష్మీనాయక నరసింహో.

శ్రీ శివస్తుతి—నామావళి

చంద్రశేఖర చంద్రశేఖర । చంద్రశేఖర పాహిమాం
చంద్రశేఖర చంద్రశేఖర । చంద్రశేఖర రక్షమాం॥ 1
సంగమేశ్వర సంగమేశ్వర । సంగమేశ్వర రక్షమాం
పాపనాశన పాపనాశన । పాపనాశన పాహిమాం॥ 2
శంభో శంకర గౌరీశా । శాంతదయాపర విశ్వేశా
ఉపదిశతారక మద్యైవ। కాలవిశంబో నహిదేవా. 3
శంకరశివ శంకరశివ । శంభోశంకర మహాదేవ
శంభోశంకర మహాదేవ । సాంబసదాశివ గురుదేవ॥ 4
శివశివ శివశివ శివశరణం।భవభయ భవభయభయహరణం ॥5
శంకరశంకర జగత్ప్రభో।సంయమిశంకర జగద్గురో॥ 6
దత్తగురు దత్తగురు । దత్తాత్రేయ వధూతగురు॥ 7॥
శివ శివ శివ శివ । శివాయ నమ ఓం,
శివాయ నమ ఓం । శివాయ నమ ఓం నమశ్శివాయ ॥8

ప్రార్థన

1. జయ జానకీరమణ । జయ విభీషణ శరణ
జయ సరోరుహచరణ । జయదీన కరుణా ॥జయ॥
జయ లోక శారణ్య । జయ భక్త కారుణ్య
జయ దివ్య లావణ్య । జయ జగత్పుణ్యా ॥జయ॥

2. సకలలోకావాస । సాకేతపురివాస
అకళంక నిజదాస । అబ్జముఖిహాసా ॥జయ॥
సుఖమునిస్తుతిపాత్ర । శుభదనుత చారిత్ర
మకర కుండలకర్ణ । మేఘశ్యామవర్ణా ॥జయ॥

3. కమనీయకోటీర । కౌస్తుభాలంకార
కమలాక్ష రఘువీర । కమలావిహారా ॥జయ॥
సమరరిపు జయధీర । సకలగుణ గంభీర
అమల హృత్సంచార । అఖిలార్తిహారా ॥జయ॥

4. రూపనిందితమార । రుచిరసద్గుణశూర
భూప దశరథ కుమార । భూభారహార
పాపసంఘవిదార । పంక్తిముఖ సంహార
శ్రీపతే సుకుమార । సీతావిహార ॥జయ॥

ఆరభిరాగం — త్రిపుటితాళం.

శరణు శరణు సురేంద్ర సన్నుత । శరణు శ్రీపతివల్లభా
శరణురాక్షస గర్వసంహార । శరణు వెంకట నాయక ॥శ॥
అనిమిషేంద్రులు మునులు । దిక్పతు లమర కిన్నరసిద్ధులు,
ఘనతతో రంభాదికాంతలు । గాచినా రెచ్చరికయా ॥శర॥
కమలధరుడును కమలమిత్రుడు । కమలశత్రుడు కమలయు
క్రమముతో మిముగొలువనిప్పుడు।గాచినారెచ్చరికయా ॥శ॥
పరమపద గోవింద మాధవ । పద్మనాభ జనార్దనా
ధరణీ ధరవర గరుడవాహన । దైత్య బలిమదభంజనా ॥
ఎన్నగల ప్రహ్లాదభక్తులు । ఎలమితో మిము గొలువ వచ్చిరి
విన్నపము వినవయ్య దేవర । విజయవెంకట నాయకా॥శ॥

మధ్యమావతిరాగం — ఆదితాళం.

ప॥ నారాయణతే నమోనమో భవ।నారదసన్నుత నమోనమో॥
మురహర నగధర ముకుందమాధవ । గరుడ గమన
పంకజనాభా ।
పరమపురుష భవభంజన కేశవ । నరమృగ శరీర
నమో నమో ॥నా॥
జలధిశయన రవి చంద్ర విలోచన । జలరుహభవనుత
చరణయుగ ।
బలిబంధన గోపీజనవల్లభ । నళినోద్ధరతే నమోనమో॥
శ్రీవత్సలాంఛన పీతాంబరధర।దేవకీనందన నారాయణా
గోవత్సపాలన గోవర్ధనధర।గోపాప్రియతే నమోనమో॥

కౌసల్యాత్మజ కాయిత ఫలదా। కరుణాసాగర కాంతిమయా
దశరథనందన దనుజకులాంతక । కుశలవ జనకా !
నమో నమో ॥

తారాపతిహార తపనకులోద్భవ। తాపసమునిగణవంద్య పదా
మారీచాంతక మారుతిసేవిత । వారధిబంధన నమో నమో॥

ఆదిదేవ సకలాగమపూజిత । యాదవకుల మోహనరూపా
వేదోద్ధర శ్రీ వెంకటనాయక। నాధా ప్రియతే నమోనమో॥

సావేరిరాగం — చాపుతాళం.

1. దేవేశ గణారాధిత । దివ్యాంబుజపాదా
శ్రీ వెంకట గిరినాయక । శ్రీశా హెచ్చరికా ॥దే॥
2. కలిమానుష కలుషాపహ । కమనీయ సుకీర్తే
అలిమేలో మంగా మోహన । మూర్తే హెచ్చరికా॥దే॥
3. జలజాసన పరిపాలన । జగదేకనిధానా
కలశాంబుధి తట శోభన । చరణా హెచ్చరికా ॥దే॥
4. వకుళాసన హరిచందన । వనమధ్యవిహారా
సకలాగమపరిపాలన । చతురా హెచ్చరికా ॥దే॥
5. నారాయణ నరపోషణ । నరకాది సంహరణా
హేరావణ మద భంజన । ధీరా హెచ్చరికా ॥దే॥
6. శ్రీ కేశవ నారాయణ । గోవింద మురారే
శ్రీ మాధవ మధుసూదన । దామోదర శౌరే ॥దే॥

7. శేషాచల నిలయావర । భూషామణి వలయా
రోషాదివిజయమౌని । విధేయా హెచ్చరికా ॥దే॥
8. రజనీ చరవర నాయక । కాలావనమాలా
వ్రజపాలన వరవీజయ ।గోపాల హెచ్చరికా ॥దే॥

భజన ఆట.

1. కృష్ణ, గోవింద, గోపాల గాతే చలో,
మనకే, విషయోంకే, విషసే, హటాతే చలో,
నామధనకా, ఖజాన, బడాతే చలో, ॥కృష్ణ॥
2. దేఖ, నా, ఇంద్రయోంకే, న, ఘోదేభగే,
రాత్‌దీన, ఉనకే, సంయమకే, కోడెలగే,
అపనే, రథకే, సుమాగగ, చలాతే చలో ॥కృష్ణ॥
3. కామ కరతే రహో, నామ జపతే రహో
రాత, దీన, కృష్ణకా, ధ్యాన, ధరతే రహో
పాపకి, వాసనయోం, హటాతే చలో ॥కృష్ణ॥
4. యాద, ఆయేగి, ఉనకె, కభీ న, కభీ
ఏసా, విశ్వాస, మనమే, జమాతే చలో ॥కృష్ణ॥
5. దుఃఖమే, తడపో మత్, సుఖమే, భూలో మత్,
ప్రాణ, జాయే, మగర్, నామ భూలో మత్
రాధా, కృష్ణకే, మనమే, రీజాతే చలో ॥కృష్ణ॥
6. నామ, జప, జపకే, లోగేనే, పాయిగలీ,
భక్తనే, హై, యీసీసే, కరీవనత్,
మురళీ, వాలోకె, మనసీ, రీజాతే చలో ॥కృష్ణ॥

భ జ న - ఆ ట .

1. మనువా, గోవింద, గోపాల గాతే చలో,
అపనే ముక్తికా । మారగ బనాతే ఛలో ॥మ॥

2. దుఃఖమే, రోవోమత్ । సుఖమే, భూలో మత్,
ప్రేమ, భక్తికే హం సూ । బహాతే చలో ॥మ॥

3. లోగేనె, కహతేకీ । భగవాను, ఆతే నహీ
ప్రేమ, భక్తిసే, ఉనకో । బులాతే, నహీ
భక్త ప్రహ్లాద, కీరీట । లాగాతే చలో ॥మ॥

4. లోగో కహతేకీ । భగవాను, ఆతే నహీ,
శవరీకి, తరహా, తుమ । ఖిలాతే, నహీ
సాగ, భక్త విదురకే తరహా । ఖిలాతే చలో,

5. దుఃఖమే, కహతేహై । కీ, భగవాను ఆతే నహీ
ద్రౌపతీ, కీ, తరహా । తుమ బులాతే నహీ
అఖిల జగకే, ప్రభుసే । మన లాగాతే చలో ॥మ॥

6. మనువా, గోవింద । గోపాల, గాతే చలో
ఏసా విశ్వాస మనమే । జమాతే, చలో
మనువా, గోవింద । గోపాల, గాతే చలో ॥మ॥

శివస్తోత్రమ్

బ్రహ్మమురారి సురార్చిత లింగమ్
నిర్మలభాసిత శోభితలింగమ్
జన్మజ దుఃఖ వినాశక లింగమ్
తత్ప్రణమామి సదా శివలింగమ్॥
దేవముని ప్రవరార్చితలింగమ్
కామదహన కరుణాకరలింగమ్
రావణదర్ప వినాశనలింగమ్
తత్ప్రణమామి సదా శివలింగమ్॥
సర్వసుగన్ధ సులేపితలింగమ్
బుద్ధివివర్ధన కారణలింగమ్
సిద్ధసురాసుర వందితలింగమ్
తత్ప్రణమామి సదా శివలింగమ్॥
కనక మహామణిభూషితలింగమ్
ఫణిపతి వేష్టిత శోభితలింగమ్
దక్షసుయజ్ఞ వినాశనలింగమ్
తత్ప్రణమామి సదాశివలింగమ్॥
కుంకుమ చందనలేపితలింగమ్
పంకజహార సుశోభితలింగమ్
సంచిత పాపవినాశన లింగమ్
తత్ప్రణమామి సదాశివ లింగమ్॥

శ్రీ రా మ ధ్యా న ము

ఏ క తా ళ ం

భజే విశేషసుందరం । సమస్తపాప ఖండనం
స్వభక్త చిత్తరంజనం తదైవరామ మద్వయమ్॥
జటాకలాప శోభితం । సమస్తపాప నాశకం
స్వభక్తభీతి భంజనం । భజేహరామ మద్వయమ్॥
నిజస్వరూప బోధకం । కృపాకరం భవాపహమ్
సమం శివం నిరంజనం। భజేహరామ మద్వయమ్॥
సప్రపంచ కల్పితం హ్యనామ । రూపవాస్తవమ్
నిరాకృతిం నిరామయం। భజేహరామ మద్వయమ్॥
నిష్ప్రపంచ నిర్వికల్ప । నిర్మలం నిరామయమ్
చిదేకరూప సంతతం । భజేహరామ మద్వయమ్॥
భవాబ్ధిపోత రూపకం । హ్యశేషదేహ కల్పితం
గుణాకరం కృపాకరం। భజేహరామ మద్వయమ్॥
మహావాక్య బోధకైర్విరాజ । మానవాక్పదైః
పరబ్రహ్మ వ్యాపకం । భజేహ రామ మద్వయమ్॥
శివప్రదం సుఖప్రదం । భవచ్ఛిదం భ్రమాపహమ్
విరాజమాన దైశికం । భజేహరామ మద్వయమ్॥

కానడరాగము – ఆదితాళం.

హరేరామ హరేరామ । రామరామ హరేహరే
హరేకృష్ణ హరేకృష్ణ । కృష్ణ కృష్ణ హరేహరే ॥హ॥

జననమొందె తనయుడొకడు । ఘనుడు రూపవంతు డెలిమి
జనకు డుల్లసిల్ల నెల్ల । జగములెల్ల నందమొందె హ॥
కరుణజూచి ఏలుకోర।పరమపురుష పాపదూర
నిరతమూని నామస్మరణ। మరువకా ధ్యానించితీర ॥హ॥
ఘోర సంసారాబ్ధిదాటు । దారినెరుగ జాలనయ్య
నేరమూలు నెల్లమరచి । దారిజూపు దేవదేవ హ॥
అండపిండ బ్రహ్మాండంబులెల్ల । నిండిన బ్రహ్మాండరూప
దండిప్రేమ జూపి నీదు । అండజేర్చుకోర ధీర హ॥
అందమౌ నీ శ్యామసుంద । రాంగదర్శనం బొసంగి
నందహృదయ నందబ్రహ్మ । నందవార్ధి దేల్చుమయ్య॥
ధరణిగీత ఆశ్రమానుధామ।పరమపురుష సద్గురురామనామ
తిమ్మదాసహృదయవాస। నిరత చిద్విలాస యీశ హ॥

హిందుస్థాని భైరవి – చాపుతాళం

1. నేడు మనమందరముగూడి । పాడుదము పరమేశుని ।
యీడుజగమున లేకయుంతట। హెచ్చివెల్గెడు జ్యోతిని॥
2. కంధరమ్ముల, మందిరమ్ముల । గహనపర్వతసీమల ।
సుందరధ్వనితోడియోగులు । స్తుతియొనర్చెడు దేవుని॥
3. చెట్టుచెట్టున గానమంబున । జెలగు మధురతరంబుల ।
పిట్టలెవనిని బాడుచుండునొ। ప్రీతిసాగరు నాతని ॥నే॥
4. నూతులందును చెరువులందును।లోతు తెలియని జలధిలో
శీతజలమును ద్రావి కీర్తన । జేయు జలచర మాతని ॥

5. ఉత్సవంబుల నుల్లమలరగ । నువిదలెవ్వని బాడుచు
నుత్సహింతురో, యా దయామయు । నుత్తమోత్తమ
పురుషుని ॥నేడు॥

6. శూరులను వీరాధివీరులు । శుద్ధహృదయాంబుజముల
సారెసారెకు నెవనిదలతురో । సత్స్వరూపు బరేశుని ॥

బేహాగ్ - ఆదితాళం.

1. పరపితా మా । ప్రార్థన వినరా ।
పాపములో బడనీయకురా ।
శరణాగత ర । క్షకుడని నిన్నే ।
శరణుజొచ్చితిమి విడవకురా ॥పర॥

2. పరులను మావలె భావించెడు మది
పరమాత్మా మా కొసగుమురా ।
నిరతమునంతట నీమహిమల గను ।
నిరుపమవిద్యను నేర్పుమురా ॥పర॥

3. నీయాజ్ఞలనే నెరవేర్పగ మది ।
నిర్మలభక్తిని నిలుపుమురా ।
న్యాయసత్య కరుణాలయ మాలో ।
నద్భుతనాట్యము సల్పుమురా ॥పర॥

4. శాంతిధామ మా స్వాన్తమునందలి ।
చింతల నీ వెగ జిమ్ముమురా ।
అంతరంగమును నరవిందము నీ ।
కెంతయు బ్రీతి న । ర్పింతుమురా ॥పర॥

శహానా - చాపుతాళం.

1. ప్రభుని మరచితివేలే । పాపపు ఓ మనసా ।
శుభదృష్టితో నిన్ను । జూచునుగదవే ఓ మనసా॥ప్ర॥
2. విభుదయ లేకున్న । విశ్వములోన
విభవము లెవ్వైన । విలసిల్లగలవే ఓ మనసా ॥ప్ర॥
3. నీవు పుట్టకమున్నె । నీకై దయతో
గావలసిన వెల్ల । గల్పించెగదవే ఓ మనసా ॥ప్ర॥
4. శరణని యా ప్రభు । మరుగున జేర
దరిలేని దుఃఖాబ్ధి । దాటించుగదవే ఓ మనసా ॥ప్ర॥
5. తలపులోపలనుండి । ధర్మమె జూపి
పలుతెరగుల నిన్ను । పాలించుగదవే ఓ మనసా ॥ప్ర॥
6. కరుణాది సద్గుణ । ఘనమణి ఖనియై
పరిపరివిధముల । భాసిల్లుగదవే ఓ మనసా ॥ప్ర॥

ముఖారి — ఆదితాళం.

1. నిఖిలజగము లేలు నీశు । నిన్ను నేలకుండునా ।
నిఖిలమెరుగు సర్వసాక్షి । నిన్ను నెరుగకుండునా ?॥ని॥
2. నిఖిల జీవరక్షకుండు । నిన్ను గానకుండునా ।
నిఖిల భువననాయకుండు । నిన్ను నడుపకుండునా?॥ని

3. నిఖిల మతని కప్పగింప । నిన్ను మెచ్చకుండునా
నిఖిల మతని దయయే యనగ। నీకు దుఃఖముండునా?

4. నిండి యంతట నుండువాడు । నీలో నుండకుండునా ?
నిండు మదిని నతని గొల్వ । నీకు లోప ముండునా ?

మధ్యమావతి – ఆదితాళం.

1. మరి రాదుర యీ । మానుష జన్మము
పరమపురుష కృప । వలననె గలిగెను ॥మరి॥

2. పరమేశుని వౌ । పరమాద్భుతముల
దరిశన మొనరింప । దగు యత్రిం బిది ॥మరి॥

3. పరిపరి విధముల । బరులకు హితముల
దరిని జేయ సా । ధన రాజమ్మిది ॥మరి॥

4. ఘన సద్గుణమణి । గణము గడింపగ
మనకు లభించిన । మహిత ధనం బిది ॥మరి॥

5. దేవుని జేర్పగ । జీవుని గొని చను
దేవదత్తమౌ । దివ్యరథం బిది ॥మరి॥

జంఝూటి — ఆదితాళము.

వదలకు మార్గము । పరమార్గమ్మున
వర్తిలుచుండవె । యో మనసా ।

సదమల భక్తిని । స్వామిని గొలుచుచు
సౌఖ్యము లందవె । యో మనసా ॥౧॥

పరుల సుఖమునే । పాటించుచు భువి
పను లొనరింపవె । యో మనసా ।
దురితదవాగ్నిని । దూఱుచు దారుణ
దుఃఖము లందకె । యో మనసా ॥౨॥

సత్యమె సర్వ । శ్రేయస్కరమని
సతత మెఱుంగవె యో మనసా ।
సత్యవ్రతమును । సలిపెదు సపుడే
శౌర్యము జూపవె । యోమనసా ॥౩॥

న్యాయమె స్వర్గ । ప్రాయము జగతిని
నమ్ముము దృఢముగ । నో మనసా ।
న్యాయము దప్పిన । నరకంబుగ భువి
నాడే మారునె । యో మనసా ॥౪॥

సుగుణరత్నముల । సొగసుగ దాల్చి
శోభిలుచుండవె । యో మనసా ।
అగణిత గుణ ర । త్నాకరు డగు పర
మాత్మయె శరణము । విను మనసా ॥౫॥

ఆ ది తా ళ ం.

ప॥ పూరణ ప్రేమలగా । దిలమే
జబనేమక బంధన చూటగయా । ॥పూ॥

1. కోయీ పండితలోక బతావత హై ।
సమజావత హై జగరీత నకో ।
జబ ప్రీతమసే దృఢప్రీత భయీ ।
సబ రీ తనకా బంధన టూట గయా. ॥పూ॥

2. కోయీ తీరథపర్యన జావత హై ।
కోయీ మందిరమే నిత దర్శనకో ।
ఘటభీతర దేవ దేదార హుయా ।
తబ బాహిరసే మనరూట గయా. ॥పూ॥

3. కోయీ జీవ కహే కోయీ ఈశ కహే ।
కోయీ గావత బ్రహ్మ నిరంజనకో ॥
జబ అందర బాహిర ఏక హుయా ।
సబద్వైతక పడదా ఫూటగయా. ॥పూ॥

4 సోయీ ఏక అనేక స్వరూప బనా ।
పరిపూరణహై జలమేథలమే ॥
బ్రిహ్మానందకరీ గురు దేవదయా ।
భవసాగరకా భయ ఫూటగయా. ॥పూ॥

శ్రీ గురు ప్రార్థన

ఆ ది తా ళ ం.

జయ గురుదేవ దయానిధి దీనన హితకారీ,
జయజయ మోహవినాశక భవబంధనహారీ ॥జయ॥
బ్రహ్మ విష్ణు సదాశివ గురుమూరతీధారీ,
వేదపురాణ బఖావత గురుమహిమాభారీ ॥జయ॥
జపతప తీరథసంయమ దాన వివిధదీనే,
గురుబీన జ్ఞాన నహోవే కోటి జతనకీనే ॥జయ॥
మాయా మోహ నదీజల జీవబహేంసారే,
నామ జహాజ భీఠాకర గురుఫలమే తారే ॥జయ॥
కామక్రోధ మదమత్సర చోర బడే భారే,
జ్ఞాన ఖడగదే కరమే గురుసబ సంహారే ॥జయ॥
నానాపంథ జగతమే నిజ నిజగుణ గావే,
సబకా సారబతాకర గురుమారగ లావే ॥జయ॥
గురు చరణామృత నిర్మల సబపాతకహారీ,
బచన సునత తమనాసే సబసంశయటారీ ॥జయ॥
తన మన ధనసబ అర్పణ గురుచరణకీజే,
బ్రహ్మానంద పరమపద మోక్షగతీలీజే ॥జయ॥

రాగం - ఆదితాళం.

హరినారాయణ గోవిందా యను । అచ్యుతనామ మిఠాయి,
హరి హర బ్రహ్మాద్యమరాదులకును । గోచరమయిన
మిఠాయి ॥హ॥ 1

ఎంత భుజించిన రోయదుమనుసకు। పరమాత్మనిమితాయి,
ఇది చాలునని చెప్పుటకు నాలుక । చిరుగదు రుచిగల రామ
మితాయి ॥హ॥ 2

కోటి ధనంబులు ఇచ్చిన దొరుకదు । కోసలదేశ మితాయి,
సాటిలేని సద్భక్తి జ్ఞానులకు। సేవించినదే మితాయి ॥హ॥3
పావనులగు శుక శౌనకాదులకు । ప్రియంబైన మితాయి,
భువిలోగల యాపదలన్నియు। పారదోలు మితాయి ॥హ॥
శ్రవణమనన నిధి ధ్యాసులయందును।జేరిన రామ మితాయి,
యెన్ని యాపదలు యున్నను గాని । హరి నెన్నువారిది
మితాయి ॥హ॥ 5

పరమాద్భుత వర నాదబ్రహ్మ । నందార్చిత మితాయి,
ధరామరులు భువి వినుతిసేయు । సుందరంబైన మితాయి॥
వేదవాక్యమను గోధుమపిండితో। వెలయగసేయు మితాయి,
సాధన చతుష్టయ సంపత్తియుగల।సాధులకిచ్చిన మితాయి॥
కొంటెలకును దుర్మార్గజనులకు । కొనరానిది మితాయి,
అంటి అంటక ఆరింటావల।అనుభవమైన మితాయి॥హ॥ 8
కారణవరగురు కటాక్షమున । తన కన్నులవెల్గు మితాయి,
ధర గుడియాత పురమున । స్థిరముగ నిలచిన నిర్మలమైన
మితాయి ॥హ॥ 9

అభంగ — ఏకతాళం.

1. ఘడి ఘడి ఘడి చరణతులెఘ । హాతలీతో రాము
ఆసనిశయనిభో జనగముని । చందతుజ అంహా ॥ఘ॥
2. దృష్టాతీత పూర్ణబ్రహ్మా । నిత్య నిర్వికారా
అంబుజదళా నయన మునీ । మానసీ విహారత ॥ఘ॥
3. సర్వసాక్షి సర్వోత్తము । సర్వ గురురూపా
ప్రేమయాబె సౌఖ్యసింధు । దశరథ కులదీప ॥ఘ॥
4. తాతమాత భ్రాతబంధు । తుజ ఏక పాహీ
కేశవహ్మణే కరీదయా । శరణ తుజపాయీ ॥ఘ॥

గీతా కీర్తన

రాగం - బంగల - ఆదితాళం.

ప అర్జునకే రణభూమి విషే హారీ ।
బ్రహ్మజ్ఞాన నిర్మల సమఝావే ॥అ॥
తుం కిసికాహై కౌన తుమారా ।
ఏకహీ ఆవత ఏకహీ జావే ॥అ॥
అవినాశీయహా జీవ సనాతన।
దేహాకే సంగ మరణ నహీ పావే ॥అ॥
ఘట ఘట భీతర వ్యాపక హుంమై ।
భేదభావనా కేం మనలావే ॥అ॥
బ్రహ్మానంద స్వరూపహై తేరా ।
శోకకీ బాతన కేం బిసరావే ॥అ॥

బ్రిహ్మానంద భజన కీర్తనలు

రాగం అసావేరి - తాళం, రూపం

ప్రి॥ ప్రిభుతేరీ మహిమా కిసవిధగావూం ।
తేరే అంత కహీ నహీ పావూం ॥

అ॥ అలక్ నిరంజన రూపతుమారే। కిసవిధ ధ్యానలగావూం,
వేదపార అజహూం నహీపాయే మైకై సే బతలావూం॥
గంగా యమునా నీరబహాయే । మజ్జనకిమకరవావూం,
వృక్షబగీచే రచనాతేరే । కైసే పుష్పచడావూం ॥ప్రి॥
పంచభూతకీ దేహాన తుమరీ ।చందనకిమలి పటావూం,
సకలజగతకే పాలనకర్తా। కిసవిధభోగ లగావూం ॥ప్ర॥
హాత జోడకర అరజకరుంమై । బారబారసిరనావూం,
బ్రహ్మానంద మితాదే పడదా।ఘటఘట దర్శనపావూం॥ప్ర॥

భ జ న కీ ర్త న

1. సునో, ఆజ జగదీశ, వినతి హమారీ ।
పడా, హూం శరణ బీచ, అకర తుమారీ ॥దేఖు॥
2. మాతా తుం హై, పితా తుం హమారా ।
విధాత, జగతకే, తుంహై, నిర్వికారీ ॥
3. విషయోంకీ, లాలచమే, తుజకో విశారా ।
క్షమాకరో, ప్రిభుమేరే, అవగుణ హజారీ ॥
4. సంసార సాగరమే, గహార ఫసాయ ।
ముజే అబ దయాకరకే, లీజే ఉబారీ॥
5. తేరేబినా, అవురు పాలక, నమేరీ ।
బ్రిహ్మానంద పూరణ కరో, ఆశామేరీ ॥

భజన కీర్తన.

1. ప్రభు తేరి, మహిమా, కౌన బఖానే ।
   జాకే బ్రహ్మాదీక, నహి జానే॥
2. తుం సర్వజ్ఞ చరాచర పూరణ వ్యాపక సభీ టికానే ।
   ఘర ఘర భీతర జ్యోతి తుమారీ, ఢుండత మూర దివానే॥
3. కైసే దేహ రచీహై తుమనే, కిసవిధ ప్రాణచలానే ।
   జీవకహంసే, ఆవేజావే కోయి సభేనాపిచానే ॥
4 సూరజ, చాంద, శితారే, పర్వత నదియోం, నీరబహానే।
   భువన చతుర దశ, రచనాతేరీ తుజమే, సకలసమానే॥
5. తేరీ శరణ పడే జో, ప్రాణి మోక్షధామ పోహుంచానే।
   బ్రహ్మానంద, బినా, తుజ సుమరణ జన్మజన్మ బటకానే॥

భజన కీర్తన.

1. రే, మనువా, కేం జగమే లిఫటాయో ।
   తేకి కోయీ, నహిహై, సహాయో॥
2. యహ సంసార, స్వపనకి మాయా, విరయా, బరమ భులాయో।
   క్షణభంగర సబ వస్తువినాశి ప్రీతిలగా పచతయో ॥
3. విషయామృగ తృష్ణా పాణీ, దేఖదేఖి రరుఘాయో।
   కబహుం, ప్యాసమిటే నహితేరీ జనమజనమభటకాయో॥
4. జోప్రభునిత్య సహాయకతేరీ తిసకో, కెం బిసనాయే ।
   సకలవ్యాపక అంతరయామి, జనసబుజగఉపజాయో ॥
5. తేరీ మేరీ కరతే నిశదిన సబహీ జన్మబితాయో ।
   బ్రహ్మానంద ధ్యానకరో ప్రభుకా జోచాహే సుఖపాయో॥

రాగం, ధ్రుప - ఆదితాళం.

ప॥ జో జన ధ్యానధరే నిర్గుణకో,
సో ఈశ్వరకా దరశన పావే ॥జో॥

అ॥ జాయ ఏకాంత భవనమే భై రే ।
కోమల ఆసన భూమి బిచావే,
చింతా పికర చోడ సబమనకో ।
త్రికూట మహాలమే సూరతి జమావే ॥

పహాలే పహానే రవి శశి తారే ।
ఫల ఫల మే బిజలీ చమకావే,
దూర దూరకే దివ్య దేవగణ ।
పున పున తేజ బీచ దరశావే ॥జో॥

దినదిన ధ్యానధరే యోగీజన ।
బ్రహ్మ జోత ఘరమే ప్రగటావే,
కోటిభానుసమ జిలమిల జిలమిల ।
రోమ రోమమే సుఖవుపజావే ॥

కర్మనకే బంధన సబ టుటేమాయ ।
మోహజాల కటజావే,
బ్రహ్మానంద మోక్షపదపావే ।
గర్భవాస పిరతే నహి ఆవే ॥జో॥

రాగం, అసావేరి - రూపకము.

ప॥ ప్రభు ఇక నామతేరా సుఖకారీ ।
సబ దునియాం పరము దుఃఖారీ ॥

అ॥ గర్భవాసమే వులటే లసనే ।
నౌ దశ మాస గుజారీ,
బాహిర ఆయా పడ పృథవీపర ।
మాయలీ పటి తుమారీ ॥ప్ర॥

బాలపణేమే, పరాధీన నిత్య ।
మాతాగోధ ఖిలారీ,
సుఖదుఃఖ సబహీ వ్యాపతతనమే ।
బచన సకెన వుచారీ ॥ప్ర॥

జో బనమే నీత కామ సతావే ।
మోహాలీయే మననారీ,
బాల బచ్చోంకే పాలనకే హిత్ర ।
పరఘరదాస భిఖారీ ॥ప్ర॥

వృద్ధపణేమే రోగలగే సబ ।
కాయనిర్బలహారీ,
బ్రహ్మానందా భజనబీనతుమరే ।
జన్మమరణ భయభారీ ॥ప్ర॥

శ్రీ శివహారతి

ఆదితాళం.

జయ శివ శివ శివ శంకరం జయ గిరిజాధీశా
జయ జయ కరుణాసాగర పశుపతి జగదీశా ॥జయ॥
జూటజటా శిర ఊపర సురసరి ధారచలే
చంద్రికళా మస్తకమే ముండనహార గలే ॥జయ॥
ఫాలవిలోచన సుందర కుండల కాననమే
భూషణ నాగవిరాజిత భాగాంబర తనమే ॥జయ॥
అంగవిభూతి మనోహర గౌరశరీర లసే
కరత్రిశూల పరసు వర గిరిజాసంగ భ,సే ॥జయ॥
గిరికైలాస శిఖర శుభసింహాసన రాజే
నందీగణ గణనాయక శోభిత దరవాజే ॥జయ॥
ఋషి ముని సురగణ మిలకర మహిమా గానకరే
యోగీజన హిరదోమే నిశదిన ధ్యానధరే ॥జయ॥
సకల మనోరథనాయక దీనన దుఃఖహర్తా
జన్మమరణ భవబంధన హరణ సుఖకర్తా ॥జయ॥
పూరణ బ్రహ్మ నిరంజన నిర్గుణ గుణరాశీ
సకలజగతి ప్రతిపాలన కారణ అవినాశీ ॥జయ॥
జో జన శివకీహారతి గాయన నిత్యకరే
బ్రహ్మానంద సహజమే సో భవసింధుతరే ॥జయ॥
జయ శివ శివ శివ శంకర జయ గిరిజాధీశా
జయ జయ కరుణాసాగర పశుపతి జగదీశా ॥జయ॥

కీర్తన

ప॥ సాధుసభా సద్గురు స్వామి సభా ।
భజనపరులకు భాసిల్లు సభా॥

అ॥ ఉత్తమభక్తుల మూర్తిసభా ।
సజ్జనులకు సంతోష సభా ॥

1. భక్తులకును పరోక్షసభా ।
జ్ఞానులకును అపరోక్ష సభా ॥

2. కరుణారస మువ్పొంగు సభా ।
సోదరబృందము నిండు సభా ॥

3. ఋషిధర్మములను నిల్పు సభా ।
మళయాళస్వాముల మహిమ సభా ॥

4. జ్ఞానభాస్కరుడు వెల్గు సభా ।
సర్వప్రాణులకు తృప్తి సభా ॥

5. ప్రకృతి తల వంచించె సభా ।
బ్రహ్మానందమయము సభా ॥

6. సత్య శాంతము దయ జూపు సభా ॥
నిత్యసుఖమను మోక్షము నిచ్చు సభా ॥

అభంగ - ఆదితాళం.

1. టాదేవిటపర నికట కటపరకర । పీతాంబరధారీరే,
శంఖచక్రి దోహాతబిరాజే । గోవర్ధనగిరి ధారీరే ॥టా॥

2. మదనమురత ఖుబసురతబసీహై।నటనాగరబ్రజబాసీరే ॥
అతనికుసుమకాంతి బిరాజిత । మోరమగుటగలాం
తులసీరే॥

3. భీమాకేతటి నికట పండరపుర । అజబక్షేత్రి సుఖ
దాయీరే,
తాళవీణ ఔరమృదంగ బజావత । సంతనకీబాదశా
హీరే ॥టా॥

4. భజనపుజన హరికీర్తన నిశిదినీం । గావతహరి లీలారే,
ప్రేమా సుఖకూ, లంపటబైటకర । పుండలీక మత
వాలారే ॥టా॥

5. చోడదియా బైకుంఠ సుఖహరి। భావభకితికె భూకారే,
కహతకబీరా హంసేమీలా । లాగతితుళసీ బుక్కారే॥

నా మా వ ళి

రామకృష్ణహరీ । ముకుంద మురారీ.
రాధాకృష్ణహరీ । గోవింద గోపాళ.

తత్త్వము - ఆదితాళం.

ప॥ ఆడుదీ మళయాళదీ బహు కళలు గలిగిన జాణది॥ఆ॥

1. పరబ్రహ్మనిర్మితమైనది । దేవరంభవలె తా నున్నది,
దాని సందు దెలిసిన సాధులకు।పరముజూపుచున్నది ॥

2. వాదభేదములేనిది । ఒకచోటనే తా నున్నది,
బ్రహ్మాండమంతయు । పెళ్ళగించుచున్నది ॥ఆ॥

3. మూటిలోపలనున్నది । కనుసూటిబెట్టకమన్నది
మూలమెరిగిన జ్ఞానులొద్ద । ఆనందమాడుచున్నది॥

4. ఆరుమేడలుపైనది । ఆటలాడుచున్నది
దట్టమైన వీణయిక । మీటుచు తా నున్నది ॥ఆ॥

5. రూపుచూపు లేనిది । నడివీధిదారిలో యున్నది
మూడుమూల నట్టనడమ । ముక్తికాంతై యున్నది॥ఆ॥

6. శతుర్వివు లార్గురి నింక । నణచిపెట్టిన దాడుది,
చిన్నపెద్దల అద్దులోపల । ముద్దుగుల్కినదాడుది ॥ఆ॥

7. మహా దేవాచార్య మందిరంబున।నాట్యమాడుచున్నది,
జగతిలో చైతన్యదాసుకు । బోధచేయుచున్నది ॥ఆ॥

ఓమ్ శ్రీకృష్ణ పరమాత్మనే నమః

శ్రీగీతా నిష్కామ యోగము



గీతోపదేశము

గ్రంథకర్త:

పండిత, మాకం తిమ్మయ్య శ్రేష్ఠి.

ప్రథమ ముద్రణ 2000
ద్వితీయ ముద్రణ 2500
తృతీయ ముద్రణ 3000

:: ప్రకాశకులు ::
శ్రీ మద్గీతాలయ
7555 కలాసిగూడ
సికింద్రాబాదు ఆం. ప్ర.



శ్రీగీతా నిష్కామ యోగము

[పారాయణ గ్రంథము.]

దినచర్య



పండిత:

శ్రీ మాకం తిమ్మయ్యా శ్రేష్ఠి గారిచే

రచియింపబడి,

శ్రీ బూరెల సత్యనారాయణమూర్తిగారిచే

పరిష్కరింపబడినది.

శ్రీ కొండా శంకరయ్యగారి

ప్రీమియర్ ముద్రాక్షరశాలయందు ముద్రించి,

ప్రకటింపబడియె.

1958

విన్నపము

మహనీయులారా !

శ్రీ భగవద్గీత మోక్షము నొసంగునట్టి సకల వేదాంత శాస్త్రములలోను మహాశ్రేష్ఠ మయినది. మోక్షము సకల వర్ణముల వారికిని, జన్మ స్వాతంత్ర్యమైనది. ఏ మతస్థులైనను, ఏ ఆశ్రమస్థులైనను, భగవంతునిచే నియమింపబడియుండు స్వకర్మములను నిస్సంగ బుద్ధితో, నాచరించుచుండిన, నిరాటంకముగా, సకల దుఃఖములు నశించి, మోక్ష సుఖము గలుగుచున్నదని శ్రీకృష్ణ భగవానుడు గీతయందు స్పష్టముగా చెప్పియున్నాడు.


కావున మోక్షము గలుగుటకు భ్రాంతి జ్ఞానము సమూలముగా నశింపవలయును. (అనగా జనన మరణములను సంసార దుఃఖములను నశింప జేసికొనవలెను.) ప్రతివాడును, ప్రతినిత్యము ఉదయము 5 గంటలకు లేచి సులభముగా పారాయణ చేయుటకును, గీతయందు చెప్పబడిన నిష్కామ కర్మాచరణ చేయుటకును, ఎల్లరికి సులభముగా తెలియునట్లు 18 అధ్యాయములు 701 శ్లోకములతోను ప్రతి అధ్యాయము యొక్క అభిప్రాయము తెలియుటకు 18 అధ్యాయములు 18 శ్లోకముల కర్థము; నిదర్శనముగా 18 ఛాయా పటములతో "శ్రీ గీతా నిష్కామ యోగము" 701 శ్లోకములతో పారాయణ గ్రంథముగా ప్రకాశింపజేయ గలిగితిని.

ఇట్టి మహాపవిత్రమైన సద్గ్రంథమును, చదువరులు, పండితులు, శాస్త్రజ్ఞులు, విద్వాంసులు పఠించునప్పు డచ్చటచ్చట పొరపాటున తటస్థించిన స్వల్ప ప్రమాదములను పాటించక అర్థమును వ్యక్తముగా గ్రహించ ప్రార్థన.

ఇట్లు
గీతా ప్రచారకులు
పండిత మాకం తిమ్మయ్య శ్రేష్ఠి.

ఓమ్ః

శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః.



గ్రంథకర్త:

గీతా ప్రచారకులు

పండిత మాకం తిమ్మయ్య శ్రేష్ఠి.

శ్రీ గీతా ఆరతి.

1. ఆరతి ప్రథమకరుం । భగవంతా ।
కృష్ణ చరణనిజ । తేపునిమాతా॥
2. జయజయగీతే । జయ భగవత గీతే ।
హరిహియ కమలవిహారిణి । సుందర సుపునీతే
3. సృతి స్మృతిసార । శిఖవి జగిం గీతా ।
సంసారి కరీందే । పరమార్థా॥
4. కర్మసుకర్మ ప్రకాశిని । కామాశక్తి హరా ।
తత్వజ్ఞాన వికాసిని । విద్యాబ్రహ్మపరా ॥
5. నిశ్చలభక్తి ప్రదాయిని । నిర్మలమలహారీ ।
తత్వరహస్య ప్రదాయిని । సభవిధి సుఖకారీ ॥
6. రాగద్వేషవిదారిణి । కారిణి మోదసదా ।
భవభయహారిణి । తారిణి పరమానందప్రదా॥
7. అసురభావ వినాశిని । నాశిని తమరజనీ ।
దైవీ సద్గుణదాయిని । హరిరసికాసజనీ ॥
8. సమతత్యాగ శిఖావని । హరిముఖకీబానీ ।
సకలశాస్త్రకీ స్వామిని । శృతియోంకి రాణి॥
9. దయాసుధాబరసావని । మాతు ! కృపాకీ జై ।
హరిపద ప్రేమదానకర।అపనో కరలీ జై॥
10. కృష్ణరూపహి భగవతగీతే । పార్థాసమహరి యదునాథా
జయజయగీతే, జయభగవతగీతే ఆరతిస్వీకరు జగన్మాతా॥

శ్రీ మద్గీతాలయ
మథరాసు

గీతా ప్రారంభము



శ్రీ భగవానుడు అర్జునునకు గీత తత్త్వోపదేశము జేయుట.

శ్రీ

ఓం శ్రీ కృష్ణాయనమః

శ్రీగీతా నిష్కామ యోగము

గీతా మాహాత్మ్యమ్

—:o:—

ధరోవాచ :—

భగవ న్పరమేశాన భక్తి రవ్యభిచారిణీ
ప్రారబ్ధం భుజ్య మానస్య కథం భవతి హే ప్రభో. 1

శ్రీ విష్ణు రువాచ :—

ప్రారబ్ధం భుజ్యమానోఽపి గీతాభ్యాసరతః సదా,
స ముక్తః స సుఖీ లోకే కర్మణా నోపలిప్యతే. 2

మహాపాపాది పాపాని గీతాధ్యానం కరోతిచేత్,
క్వచిత్స్పర్శం న కుర్వంతి నలినీదల మంబువత్. 3

గీతాయాః పుస్తకం యత్ర యత్ర పాఠః ప్రవర్తతే,
తత్ర సర్వాణి తీర్థాని ప్రయాగాదీని తత్రవై. 4

సర్వే దేవాశ్చ ఋషయో యోగినః పన్నగాశ్చ యే,
గోపాలా గోపికావాపి నారదోద్ధవపార్షదైః.
సహాయో జాయతే శీఘ్రం యత్ర గీతా ప్రవర్తతే. 5

యత్ర గీతా విచారశ్చ పఠనం పాఠనం శ్రుతమ్,
తత్రాహం నిశ్చితం పృథ్వి నివసామి సదైవ హి. 6
గీతాశ్రయోఽహం తిష్ఠామి గీతా మే చోత్తమం గృహమ్,
గీతాజ్ఞానముపాశ్రిత్య త్రీన్లోకా న్పాలయామ్యహమ్. 7
గీతా మే పరమా విద్యా బ్రహ్మరూపా న సంశయః,
అర్ధమాత్రాక్షరా నిత్యా స్వాఽనిర్వాచ్యపదాత్మికా. 8
చిదానందేన కృష్ణేన ప్రోక్తా స్వముఖతోఽర్జునమ్,
వేదత్రయీ పరానందా తత్త్వార్థజ్ఞానసంయుతా. 9
యోఽష్టాదశ జపేన్నిత్యం నరో నిశ్చలమానసః,
జ్ఞానసిద్ధిం స లభతే తతో యాతి పరంపదమ్. 10
పాఠేఽసమర్థః సంపూర్ణే తదర్ధం పాఠమాచరేత్,
తదా గోదానజం పుణ్యం లభతే నాత్ర సంశయః. 11
త్రిభాగం పఠమానస్తు గంగాస్నానఫలం లభేత్,
షడంశం జపమానస్తు సోమయాగఫలం లభేత్. 12
ఏకాధ్యాయంతు యో నిత్యం పఠతే భక్తిసంయుతః,
రుద్రలోక మవాప్నోతి గణోభూత్వా వసేచ్చిరమ్. 13
అధ్యాయం శ్లోకపాదం వా నిత్యం యః పఠతే నరః,
స యాతి నరతాం యావన్మనుకాలం వసుంధరే! 14
గీతాయాః శ్లోకదశకం సప్త పంచ చతుష్టయమ్,
ద్వౌ త్రీనేకం తదర్ధం వా శ్లోకానాం యః పఠేన్నరః. 15

చంచ్త్రిలోకమవాప్నోతి వర్షాణామయుతం ధ్రువమ్,
గీతాపాఠసమాయుక్తో మృతోఽమానుషతాం వ్రజేత్. 16

గీతాభ్యాసం పునః కృత్వా లభతే ముక్తి ముత్తమామ్,
గీతేత్యుచ్చారసంయుక్తో మ్రియమాణో గతిం లభేత్. 17

గీతార్థ శ్రవణాసక్తో మహాపాపయుతోఽపి వా,
వైకుంఠం సమవాప్నోతి విష్ణునా సహ మోదతే. 18

గీతార్థం ధ్యాయతే నిత్యం కృత్వా కర్మాణి భూరిశః,
జీవన్ముక్తః స విజ్ఞేయో దేహాంతే పరమం పదమ్. 19

గీతామాశ్రిత్య బహవో భూభుజో జనకాదయః,
నిర్ధూత కల్మషా లోకే గీతాయాతాః పరం పదమ్. 20

గీతాయాః పఠనం కృత్వా మాహాత్మ్యం నైవ యః పఠేత్,
వృథా పాఠో భవేత్తస్య శ్రమ ఏవ హ్యుదాహృతః. 21

ఏతన్మాహాత్మ్యసంయుక్తం గీతాభ్యాసం కరోతి యః,
స తత్ఫలమవాప్నోతి దుర్లభాం గతిమాప్నుయాత్. 22

సూత ఉవాచ :—

మాహాత్మ్యమేతద్గీతాయాః మయాప్రోక్తం సనాతనమ్,
గీతాంతే చ పఠేద్యస్తు యదుక్తం తత్ఫలం లభేత్. 23

ఇతి శ్రీ వరాహపురాణే శ్రీ గీతామాహాత్మ్యమ్.

అథ అంగన్యాస, కరన్యాసః

ఓం అస్య శ్రీ భగవద్గీతా శాస్త్ర మహామంత్రస్య । భగవాన్ వేదవ్యాస ఋషిః॥ అనుష్టుప్ ఛందః । శ్రీకృష్ణ పరమాత్మా దేవతా॥

"అశోచ్యా నన్వ శోచ స్త్వం ప్రజ్ఞా వాదాం చ భాషసే ఇతిబీజం । సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజేతి శక్తిః అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశు చ ఇతి కీలకమ్"॥

ఓం నైనం ఛిన్దంతి శస్త్రాణి నైనం దహతి పావకః—
ఇత్యంగుష్ఠాభ్యాం నమః॥

ఓం న చైనం క్లేదయం త్యాపో న శోష యతి మారుత—
ఇతి తర్జనీభ్యాం నమః॥

ఓం అచ్ఛేద్యోఽ యమదాహ్యోఽ యమక్లేద్యోఽ శోష్య
ఏవచేతి—మధ్యమాభ్యాంనమః॥

ఓం నిత్యస్సర్వ గతస్థాణు రచలోఽయం సనాతనః—
ఇత్యనామికాభ్యాం నమః॥

ఓం పశ్యమే పార్థరూపాణి శతశోఽథ సహస్రశ—
ఇతి కనిష్ఠికాభ్యాం నమః॥

ఓం నానావిధాని దివ్యాని నానా వర్ణాకృతీ న చ—
కరతల కరపృష్ఠాభ్యాం నమః॥

అథ హృదయాది న్యాసః

ఓం నైనం ఛిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావకః—
ఇతి హృదయాయ నమః॥

ఓం న చైనం క్లేదయన్త్యాపో న శోషయతి మారుత—
ఇతి శిరసే స్వాహా॥

ఓం అచ్ఛేద్యోఽయ మదాహ్యోఽయ మక్లేద్యోఽశోష్య
ఏవచేతి—శిఖాయైవ షట్॥

ఓం నిత్యస్సర్వ గతః స్థాణు రచలోఽయం సనాతనః—
ఇతి కవచాయ హుమ్॥

ఓం పశ్యమే పార్థరూపాణి శతశోఽథ సహస్రశః—
ఇతి నేత్రత్రయాయవౌషట్॥

ఓం నానావిధాని దివ్యాని నానావర్ణాకృతీని చ—
అస్త్రాయ ఫట్॥

ఓం భూర్భువస్సువరోమితి — దిగ్బంధః॥

శ్రీకృష్ణ ప్రీత్యర్థే గీతాపారాయణే జపే వినియోగః॥

ఓమ్.

గీతా ధ్యానము

శ్లో॥ గీతాకల్పతరుంభజే, భగవతా కృష్ణేన సంరోపితం।
వేదవ్యాస వివర్ధితం శృతిశిరో బీజం ప్రబోధాంకురం॥
నానాశాస్త్రరహస్య శాఖ మరతిక్షాంతి ప్రవాళాంకితం।
కృష్ణాంఘ్రిద్వయ భక్తి పుష్పసురభిం మోక్షప్రదం జ్ఞానినాం॥

ఓం పార్థాయ ప్రతిబోధితాం భగవతా నారాయణేనస్వయం
వ్యాసేన గ్రథితాం పురాణమునినా మధ్యే మహాభారతమ్,
అద్వైతామృతవర్షిణీం భగవతీ మష్టాదశాధ్యాయినీ
మంబ త్వా మనుసందధామి భగవద్గీతే భవద్వేషిణీమ్. 1
నమోఽస్తుతే వ్యాసవిశాలబుద్ధే ఫుల్లారవిందాయతపత్రనేత్ర
మేనత్వయా భారతతైలపూర్ణః ప్రజ్వాలితో జ్ఞానమయః
ప్రపన్న పారిజాతాయ తోత్రవేత్రైకపాణయే [ప్రదీపః.
జ్ఞానముద్రాయ కృష్ణాయ గీతామృతమహే నమః. 3
సర్వోప నిషదో గావో దోగ్ధా గోపాలనందనః,
పార్థో వత్సః సుధీర్భోక్తా దుగ్ధం గీతామృతం మహత్. 4
వసుదేవసుతం దేవం కంసం చాణూరమర్దనమ్,
దేవకీపరమానందం కృష్ణం వందే జగద్గురుమ్. 5
భీష్మద్రోణతటా జయద్రథజలా గాంధారనీలోత్పలా
శల్యగ్రాహవతీ కృపేణ వహనీ కర్ణేన వేలాకులా,

అశ్వత్థామవికర్ణఘోరమకరా దుర్యోధనావర్తినీ
సోత్తీర్ణాఖలు పాండవైః రణనదీ కైవర్తకే కేశవే. 6
పారాశర్యవచస్సరోజమమలం గీతార్థ గంధోత్కటం
నానాఖ్యానకకేసరం హరికథాసంబోధనా బోధితం,
లోకే సజ్జనషట్పదై రహరహః పేపీయమానం ముదా
భూయాద్భారతపంకజం కలిమలప్రధ్వంసి నః శ్రేయసే. 7
మూకం కరోతి వాచాలం పంగుం లంఘయతే గిరిమ్,
యత్కృపాతమహం వందేపరమానంద మాధవమ్, [స్తవై
యం బ్రహ్మా వరుణేంద్ర రుద్రమరుతః స్తున్వంతి దివ్యైః
ర్వేదై స్సాంగపదక్రమోపనిషదై ర్గాయంతి యం సామగాః
ధ్యానావస్థిత తద్గతేన మనసా పశ్యంతి యం యోగినో
యస్యాంతం న విదుః సురాసురగణా దేవాయ తస్మైనమః.

హరిః ఓమ్.

శ్రీ కృష్ణార్పణ మస్తు.



ఓమ్

శ్రీకృష్ణ పరబ్రహ్మణేనమః.

శ్రీ గీతా నిష్కామ యోగము

ప్రథమోఽధ్యాయః.

అర్జున విషాదయోగః.



ధృతరాష్ట్రునకు సంజయుడు గీతామాహాత్మ్యమును దెల్పుట.

ధృతరాష్ట్ర ఉవాచ (మూలజ్ఞానము) :—

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః,
మామకాః పాండవాశ్చైవ కిమకుర్వత సంజయ ॥ 1

భావార్థము :—

సంజయా ! (ఓ నిర్మలబుద్ధీ !) ఈ శరీరము ధర్మార్థ కామ మోక్షములకు ఉత్పత్తిస్థానము; జీవునకు వాసస్థానము; నవద్వార ములుగల పురము. ఈ పురమునందు అహంకారాదులైన నావారు దుర్యోధనాదులున్ను - సమస్తము గోల్పోయి స్వారాజ్య (మోక్ష) ప్రాప్తికొరకై అహంకారాదులైన, మావారితో యుద్ధము జేయుటకు సన్నద్ధులైన వివేకాదులు పాండు పుత్రులున్ను ఏమిచేయుచుం డిరి ? అని ధృతరాష్ట్రుడు (మూలజ్ఞానము) అడుగగా, సంజ యుడు (నిర్మల బుద్ధి) ఇట్లు చెప్పు చున్నది.

ఆత్మ స్వరూపులారా !

గీతా నిశ్చయ భావము గమనించుడు.

యీ శరీరమును రాజ్యమే హస్తినాపురము, ఇది హస్తులతో నిర్మింపబడినది. ధృతరాష్ట్ర మహారాజనగా గ్రుడ్డివాడు. (రజ స్తమోగుణములకు సంబంధించిన అజ్ఞాని) పాండు మహారాజ నగా శుద్ధ సాత్వీక గుణమునకు సంబంధించిన, జ్ఞానము. వీరి ద్దరు పరబ్రహ్మమను తండ్రి కుమారులు. సంజయు డనగా, సర్వేంద్రియములను జయించిన నిశ్చలబుద్ధి. అర్జునుడనగా వివే కముతో గూడిన జీవుడు. శ్రీకృష్ణు డనగా నిశ్చలమైన జ్ఞాన స్వరూ పుడు. లేక పరబ్రహ్మ స్వరూపుడు.

ఈ నవద్వారములతో గూడిన దేహమను హస్తినాపురమందు ఒక ప్రక్కన ధర్మక్షేత్రము, ఒకప్రక్కన కురుక్షేత్రమును గలవు. ధర్మక్షేత్రమునన్న కధికారి, పాండు మహారాజు, (మమప్రాణాహి పంచ పాండవః). అనగా శుద్ధ సాత్వీక గుణమునతోగూడిన జా

